RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 07.04.2024 | సంపుటి : 10 సంచిక : 268 | పేజీలు : 12 వెల: రూ.4/-

Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

జనహృదయాల్లోంచి మేనిఫెస్టో

- మేడిన్ చైనా' కంటే మిన్నగా 'మేడిన్ తెలంగాణ' కావాలి
- తెలంగాణ ప్రజల సిపాయిలాగా ఢిల్లీలో ఉంటా
- 5 గ్యారంటీలే కాదు యువత కోసం మరో 5 గ్యారంటీలు
- రాజ్యాంగాన్ని రద్దు చేసే ఆలోచనలో బీజేపీ
- గత సీఎం వేలాది మంది ఫోన్లు ట్యాప్ చేశారు
- అధికారంలోకి వచ్చాక దేశంలో జనగణన చేపడతాం
- ఉపాధి హామీ కూలీలకు వేతనం పెంపు
- స్వామినాథన్ సిఫార్సులను అనుసరించి పంటలకు మద్దతు ధర అందిస్తాం
- యువతకు ఏడాదికి రూ.లక్ష ఆదాయం వచ్చేలా ఉపాధి
- అమలు చేయదగ్గ గ్యారంటీలనే ఇస్తున్నాం

ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కటకటాల్లోకే...

లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ వల్లే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం : భట్టి

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేసినట్లుగానే, జాతీయ స్థాయిలోనూ కచ్చితంగా అమలు చేసి తీరుతామని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తుక్కుగూడ జనజాతర సభ వేదికపై నుంచి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం 'న్యాయ పత్రం' పేరిట కాంగ్రెస్ జాతీయస్థాయి మేనిఫెస్టోను విడుదల చేశారు. గ్యారంటీ కార్డులను ఆవిష్కరించారు.తెలంగాణలో అతి తక్కువ కాలంలోనే యువతకు 25 వేలకుపైగా ఉద్యోగాలు ఇచ్చామని, తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కూడా ఆ హామీని నిలబెట్టు కుంటామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. 'మహిళ న్యాయం' ద్వారా పేద మహిళలకు ఏటా రూ.లక్ష మొత్తాన్ని నేరుగా బ్యాంకులో జమచేస్తామని తెలిపారు. జాతీయ స్థాయి లో కనీస వేతనం రూ.400కి పెంచు తామన్న ఆయన, రైతు లకు రుణమాఫీ చేయడం తోపాటు, గిట్టుబాటు ధర అంది స్తామని చెప్పారు. ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏటా రూ. లక్ష ఆదాయం కంటే తక్కువ ఉండబోదని రాహుల్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" ప్రజల స్వప్నం సాకారం చేసేందుకు రాష్ట్రాన్ని ఇచ్చాం. 'మేడిన్ చైనా' కంటే మిన్నగా 'మేడిన్ తెలంగాణ' కావాలి. దేశంలో మతసామరస్యానికి ప్రతీక తెలంగాణ, మిగతా 2లో..

తెలంగాణతో నాకు రక్తసంబంధం

గ్యారెంటీలు అమలు చేస్తాం

తుక్కుగూడ జనజాతర సభలో కాంగ్రెస్ జాతీయస్థాయి మేనిఫెస్టోను విడుదల చేసిన అగ్రనేత రాహుల్ గాంధీ

తెలంగాణలో వ్యవసాయం సంక్షోభం

రైతుల హక్కుల కోసం కొట్లాడుతాం

రైతుదీక్షలో భారాసనేత కేటీఆర్ విమర్శలు

రాజన్నసిరిసిల్ల బూరో(జనంసాక్షి): తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో ఉందని.. కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని తెలం గాణ భవన్ లో రైతు దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కరువు మిగతా 9లో..

ఇండియా కూటమి ప్రచారంలో వామపక్ష ముస్లింలిగ్ ముద్ర

కమీషన్లే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

కూటమిపై మోదీ ఆగ్రహం

షహరాన్‌పూర్ (జనంసాక్షి):ఇండియా కూటమి ప్రచారంలో వామపక్ష ముస్లిం లిగ్‌ముద్ర కనబడుతోందని ప్రధాని మోదీ అన్నారు. కమీషన్లే కూటమి అసలు లక్ష్యమని, అందుకోసమే వారు అధికారం కోరుకుంటున్నారని దుయ్యబట్టారు.భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మాత్రం ఓ మిషన్ కోసం పని చేస్తోందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని షహరాన్‌పూర్‌లో మిగతా 2లో..

కంటోన్మెంట్ అభ్యర్థిగా శ్రీగణేశ్

ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం

న్యూఢిల్లీ(జనంసాక్షి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నారాయణ శ్రీ గణేశ్ పేరును కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా ప్రకటన చేసింది. ఈ మేరకు శనివారం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కే.సీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. గణేశ్ ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. కంటోన్మెంట్ అభ్యర్థిపై అనేక చర్చల అనంతరం చివరకు గణిలిష్ పేరునే కాంగ్రెస్ మిగతా 2లో..

రాజ్యాంగాన్ని మార్చే కుట్ర

ప్రమాదంలో ప్రజాస్వామ్యం • 370 సీట్ల లక్ష్యం కోసం విపక్షాలకు బెదిరింపులు : సోనియా

జైపూర్(జనంసాక్షి):దేశ గౌరవం, ప్రజాస్వామ్యానికి మోదీ తూట్లు పొడుస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ నిప్పులు చెరిగారు. లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా 370 సీట్లు గెలుచుకునేందుకు బీజేపీలో చేరాల్సిందిగా విపక్ష నేతలను బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశం గట్టి గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్‌లోని జైపూర్‌లో శనివారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో సోనియామాట్లాడుతూ, తనను తాను ఒక గొప్పవ్యక్తిగా మోదీ మిగతా 2లో..

26 మంది భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారు

బీఆర్ఎల్పీ విలీనమవుతుంది • బాంబు పేల్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సంక్షోభం సృష్టించిందే బీఆర్ఎస్ • మా ఫోన్లూ ట్యాప్‌అయ్యాయి:మంత్రి జూపల్లి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణకు భారాస అధ్యక్షుడు కేసీఆర్ చేసిన ద్రోహా నికి వెయ్యి గజాల లోతులో పాతి పెట్టాలని తెలంగాణ మంత్రులు ఘాటుగా విమర్శించారు. కరీంనగర్ పర్య టన సందర్భంగా ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు మండిపడ్డారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్లే రాష్ట్రంలో కరవు వచ్చిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ పేరుతో రూ. వేల కోట్ల మిగతా 2లో..

సార్వత్రికఎన్నికల్లో చైనా జోక్యం చేసుకోవచ్చు

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సంచలన ఆరోపణలు 2లో

ముగ్గురిని మింగిన రోడ్డు ప్రమాదం

ఘటనలో అన్నాచెల్లితో సహా ముగ్గురు మృతి

అదుపుతప్పి బైక్‌పై వెళ్తున్న వారిపై బోల్తాపడ్డ టిప్పర్

మట్టిలో కూరుకుపోయి మృత్యువాత

హుజురాబాద్ మండలంలో చోటు చేసుకున్న దుర్ఘటన

హుజూరాబాద్(జనంసాక్షి):ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యార్థులు టిప్పర్ మట్టి లోడ్ తో బోల్తా పడగా మట్టిలో కూరుకుపోయి అక్కడికక్కడే మృతి చెందిన విషాద సంఘటన శుక్రవారం అర్ధరాత్రి బోర్నపల్లిలో చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన అన్నా చెల్లెలు, మరో విద్యార్థిని మృతితో బోర్నపల్లిలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామ స్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.బోర్నపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లి బోనాలు జరుగుతున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి గంట విజయ్ (17), గంట వర్ష (15) అన్నా చెల్లెలు, గంట సింధుజ (18) లు జాతర నుంచి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా ఎలబోతారం మిగతా 2లో..

ముగ్గురిని మింగిన రోడ్డు ప్రమాదం

నుంచి హుజూరాబాద్ వైపు మట్టి లోడుతో టిప్పర్ అతి వేగంగా వస్తుండటాన్ని గమనించి మూలమలుపు వద్ద ఆగారు. టిప్పర్ వారు ఆగిన చోటే అదుపుతప్పి బోల్తా పడటంతో ముగ్గురు విద్యార్థులు మట్టిలో కూరుకుపోయారు. గమనించిన గ్రామస్తులు అక్కడికి చేరుకొని మట్టిని తొలగించి వర్షను బయటకు తీసి 108లో హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నట్లు తెలిపారు. మట్టిలో కూరుకుపోయిన విజయ్, సింధూజలను జేసిబి సాయంతో బయటకు తీయగా అప్పటికే మృతి చెందారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ప్రమాదస్థలానికి చేరుకొని తమ పిల్లల మృతదేహాలను చూసి గుండెలు బాదుకుంటూ రోధించారు. టిప్పర్ డ్రైవర్ పరారీలో ఉండగా మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం ఉదయం ప్రభుత్వాస్పత్రిలో మృతదేహాలను సందర్శించారు. ప్రమాదం వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సార్వత్రిక ఎన్నికల్లో చైనా జోక్యం చేసుకోవచ్చు

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత్‌లో సార్వత్రిక ఎన్నికల వేళ మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించింది. భారత్ సహా అమెరికా, దక్షిణ కొ రియా ఎన్నికల పక్రియలో కూడా జోక్యం చేసుకునేందుకు ప్లాన్ చే స్తోందని పేర్కొంది. ఇందుకోసం కృత్రిమ మేధను అస్త్రంగా చేసు కోనుందంటూ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ తెలిపింది. ప్రజాస్వామ్యానికి జీవనాడులుగా భావించే ఎన్నికలకు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు సిద్ధమవుతున్నాయి. దాదాపు 64 దేశాల్లో ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వాలు కొలువుదీరనున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఈ హెచ్చరిక చేసింది. మైక్రోసాఫ్ట్ థ్రెట్ ఇంటెలిజెన్స్ టీమ్ ప్రకారం.. చైనా ప్రభుత్వ మద్దతు ఉన్న సైబర్ గ్రూప్‌లు ఈ ఏడాది జరగనున్న పలు దేశాల ఎన్నికలను ప్రభావితం చేయనున్నాయి. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు డ్రాగన్ సోషల్ మీడియా వేదికగా ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను వాడనుందని మైక్రోసాఫ్ట్ టీమ్ పేర్కొంది. తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల నిమిత్తం ఉత్తర కొరియాతో కలిసి ఈ చర్యలకు పాల్పడనుందని ఆ సంస్థ థ్రెట్ అనాలసిస్ సెంటర్ జనరల్ మేనేజర్ క్లింట్ వాట్స్ బ్లాగ్ పోస్టు పెట్టారు. అలాగే ఓటర్ల మధ్య పలు అంశాల్లో విభజన తీసుకొచ్చి, యూఎస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు తనకు అనుకూలంగా వచ్చేలా నకిలీ ఖాతాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా తన లక్ష్యాల సాధనకు ఏఐ వినియోగాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని మోదీ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమావేశమైన సంగతి తెలిసిందే.

జనహృదయాల్లోంచి మేనిఫెస్టో

తెలంగాణ సందేశాన్ని దేశం మెత్తం చెబుతా. రాహుల్‌నాకు, ప్రజలకు ఉన్న సంబంధం రాజకీయాలకు అతీతం. నాకు, ప్రజలకు ఉన్న సంబంధం కుటుంబసంబంధం. తెలంగాణ ప్రజల సిపాయిలాగా దిల్లీలో ఉంటా. నా జీవితాంతం చిన్నపిల్లలు పిలిచినా తెలంగాణ వస్తాం.కాంగ్రెస్ వద్ద ప్రేమ, స్వచ్ఛత ఉన్నాయి. కాంగ్రెస్ అన్ని వర్గాలకు న్యాయం చేస్తుంది. ఈ 5 గ్యారంటీలే కాదు యువత కోసం మరో 5 గ్యారంటీలు ఉన్నాయి. మహిళల కోసం మరో 5 గ్యారంటీలు ఉన్నాయి. రైతులు, బీసీలకు కూడా మరో 5 గ్యారంటీలు ఉన్నాయి. భారత్ ముఖచిత్రాన్ని మార్చే మేనిఫెస్టో. ఇది కాంగ్రెస్ మేనిఫెస్టో మాత్రమే కాదు-ప్రజల ఆత్మ. మా మేనిఫెస్టోను జాగ్రత్తగా రాజ్యాంగాన్ని రాహుల్ గాంధీ'ఎలక్ట్రానిక్ బాండ్ల రూపంలో ప్రపంచంలోనే అతిపెద్ద స్కామ్ జరిగిందని రాహుల్ గాంధీ అన్నారు. ఎలక్ట్రానిక్ బాండ్ల జాబితా చూస్తే ఏం జరిగిందో మీకే అర్థమవుతుందని తెలిపారు. ముందు సీబీఐ బెదిరిస్తుంది వెంటనే ఆ కంపెనీ బాండ్లు కొంటుంది. కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలనూ స్థంభింపజేశారు. కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలనూ స్థంభింపజేసినా భయపడం. తెలంగాణలో బీజేపీ బీ టీమ్‌ను ఓడించాం. ఇప్పుడు కేంద్రంలో భాజపానే ఓడిస్తాం. బీసీ, ఎస్సీ, ఎస్టీల రక్షణ రాజ్యాంగం ద్వారానే సాధ్యం. రాజ్యాంగాన్ని రద్దు చేసే ఆలోచన బీజేపీ చేస్తుంది. మోదీ కేవలం 3 శాతం మంది కోసం పనిచేస్తున్నారు. మోదీ వద్ద ధనం, సీబీఐ, ఈడీ ఉన్నాయి.'"గత సీఎం ఎలా పనిచేశారో మీకందరికీ తెలుసునని రాహుల్ గాంధీ అన్నారు. గత సీఎం వేలాది మంది ఫోన్లు ట్యాప్ చేయించారన్నారు. గతం సీఎం రెవెన్యూ, ఇంటిలిజెన్స్ వ్యవస్థలను దుర్వినియోగం చేశారు. ట్యాపింగ్ ఆధారాలు దొరక్కుండా నదుల్లో పడేశారన్నారు. బెదిరించి, భయపెట్టి బలవంతపు వసూళ్లుకు పాల్పడ్డారన్నారు.దేశ సామాజిక పరిస్థితిని అంచనా వేసేందుకు జనగణన చేపడతాం. జనగణనతో ఎవరి భాగస్వామ్యం ఎంతో తేలిపోతుంది. ఆర్థిక, సంస్థాగత సర్వేలు కూడా చేపడతాం. ఈ సర్వేల ద్వారా దేశంలో సంపద ఎవరి చేతుల్లో ఉందో తేలుతుంది. అన్ని రంగాల్లో మీకు దక్కాల్సిన హక్కు మీకు దక్కుతుంది.రాహుల్ గాంధీ'జనాభాలో ఓబీసీలు 50 శాతం ఐఏఎస్‌ల్లో ఓబీసీల వాటా 3 శాతం. బడ్జెట్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీల కోసం ఖర్చు పెట్టేది 6 శాతమే. దేశంలో 90 శాతం జనాభాకు సరైన అవకాశాలు లేవు. దేశ సామాజిక పరిస్థితిని అంచనా వేసేందుకు జనగణన చేపడతాం. జనగణనతో ఎవరి భాగస్వామ్యం ఎంతో తేలిపోతుంది. ఆర్థిక, సంస్థాగత సర్వేలు కూడా చేపడతాం. ఈ సర్వేల ద్వారా దేశంలో సంపద ఎవరి చేతుల్లో ఉందో తేలుతుంది.' ఉపాధి హామీ కూలీలకూ వేతనం పెంపు

ఉంటుందని రాహుల్ గాంధీ చెప్పారు. దేశంలో 50 శాతం జనాభా బీసీలు, 15 శాతం ఎస్సీలు ఉన్నారన్నారు. దేశంలో 8 శాతం ఎస్టీలు, 15 శాతం మైనార్టీలు ఉన్నారని తెలిపారు. దేశంలో 90 శాతం పేదలే, దేశంలో ఏ సంస్థలో చూసినా ఈ 90 శాతం మంది కనిపించరని ఆవేదన చెందారు. దేశంలోని ఏ పెద్ద కంపెనీ యజమానుల్లోనూ ఈ 90 శాతం కనిపించరన్నారు. జనాభాలో 50 శాతం ఐఏఎస్‌ల్లో 3 శాతం మాత్రమే బీసీలు ఉన్నారు. జాతీయ స్థాయిలో కనీస వేతనం రూ.400కు పెంచుతామని రాహుల్ గాంధీ అన్నారు.రాహుల్ గాంధీ'ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏటా రూ.లక్ష ఆదాయ కంటే తక్కువ ఉండదు. మోదీ ప్రభుత్వం ధనవంతులకే రూ.16 లక్షల కోట్లు రుణమాఫీ చేసింది. రైతులకు ఒక్క రూపాయి కూడా మోదీ ప్రభుత్వం మాఫీ చేయలేదు. స్వామినాథన్ సిఫార్సులను అనుసరించి పంటలకు మద్దతు ధర. మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం.'మహిళ న్యాయం ద్వారా మహిళలకు ఏటా రూ.లక్ష ఇస్తామని రాహుల్ గాంధీ వెల్లడించారు. మహిళలకు ఏటా రూ.లక్ష విప్లవాత్మక పథకం అని అన్నారు. మహిళలకు ఏటా రూ.లక్ష నేరుగా బ్యాంకులో వేస్తామన్నారు. ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏటా రూ. లక్ష ఆదాయం కంటే తక్కువ ఉండదని వివరించారు. రాహుల్ గాంధీమరో 50 వేల ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని రాహుల్ గాంధీ అన్నారు. ప్రజల హృదయాల నుంచి పుట్టిందే మా గ్యారంటీల పత్రం అని తెలిపారు. జాతీయ మేనిఫెస్టోలో ఐదు గ్యారంటీలు ఉన్నాయని పేర్కొన్నారు. యువతకు ఏడాదికి రూ.లక్ష వచ్చేలా ఉపాధి కల్పిస్తామన్నారు. విద్యావంతులైన యువకులకు సంవత్సరం పాటు నెలకు రూ.8500 ఇస్తాం. యువకులకు నెలకు రూ.8500తో సంవత్సరం పాటు శిక్షణ. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఏటా రూ.లక్ష ఇస్తాం.'కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసేందుకు వచ్చాను. కొన్ని నెలల క్రితం తుక్కుగూడలోనే గ్యారంటీ కార్డు విడుదల చేశాను. జాతీయ స్థాయి మేనిఫెస్టోను విడుదల చేసేందుకు వచ్చాను. అమలు చేయదగిన గ్యారంటీలనే ఇచ్చాం. రూ.500 సిలిండర్, గృహజ్యోతి గ్యారంటీలు ఇచ్చాం. మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మి గ్యారంటీలు ఇచ్చాం. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నాం. గ్యారంటీలను అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఇప్పటికే 25 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేశాం న్యాయ పత్రం పేరిట కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదలజనజాతర వేదికపై రాహుల్ గాంధీ కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోను విడుదల చేశారు. న్యాయ పత్రం పేరిట కాంగ్రెస్ జాతీయ స్థాయి మేనిఫెస్టో విడుదల చేశారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డులు రాహుల్ విడుదల చేశారు.

ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలి : రేవంత్

లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలి. జూన్ 9న దిల్లీలో మువ్వెన్నల జెండా ఎగరాలి. బీఆర్ఎస్‌ను తుక్కుతుక్కుగా ఎలా ఓడించామో బీజేపీను అలాగే ఓడించాలి. కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలి.కార్యకర్తల కష్టం వల్లే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది. గుజరాత్ మోడల్‌పై వైబ్రెంట్ తెలంగాణ ఆధిపత్యం చూపిస్తోంది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదేళ్లలో మోదీ 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం 7 లక్షల ఉద్యోగాలు ఇచ్చారు. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దిల్లీలో రైతులు 17 నెలలు పోరాడారు. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుతూ 750 మంది రైతులు చనిపోయారు. 750 మంది రైతులు చనిపోతే వాళ్ల కుటుంబాలను మోదీ పరామర్శించలేదు.

బీఆర్ఎస్ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభాన్ని తెచ్చిపోయింది : డిప్యూటీ సీఎం భట్టి

బీఆర్ఎస్ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభాన్ని తెచ్చిపోయిందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటో తేదీన ఉద్యోగస్థులకు జీతాలు ఇచ్చిందని చెప్పారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. రాహుల్ నిరంతర పర్యవేక్షణ వల్లే ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించామన్నారు. ప్రజలందరికీ న్యాయం జరగాలనే న్యాయపత్రం విడుదల చేశామని చెప్పారు.08.03 ఖఓ

కాంగ్రెస్‌పై కేసీఆర్ బురద జల్లేందుకు యత్నించారు : ఉత్తమ్

కాంగ్రెస్‌పై కేసీఆర్ బురదజల్లేందుకు యత్నిస్తున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడూ వర్షాలు పడలేదు. కృష్ణా, గోదావరి జలాల్లో కేసీఆర్ లూటీ చేశారు. 4 నెలలు ఫామ్‌హౌజ్‌లో ఉండి కేసీఆర్ ఇప్పుడు బయటకొచ్చారు. పదేళ్లపాటు బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలను మోసం చేశాయి.'

సీబీఐకి అనుమతిపై కోర్టులో కవిత సవాల్

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారాస ఎమ్మెల్సీ కవిత దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దిల్లీ మద్యం కేసులో సీబీఐ విచారణకు అనుమతివ్వడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. ఈ మేరకు కవిత తరపు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఆమెను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరింది. దీంతో ఈ నెల 10 వరకు సమయం ఇచ్చినట్లు కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 10న చేపట్టనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి శుక్రవారం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

మండుటెండల్లో చల్లటి వార్త

రెండ్రోజుల్లో అక్కడక్కడా వర్షాలు :వాతావరణశాఖ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్6(జనంసాక్షి): ఎండలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో రాగల రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు కురుస్తాయని పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో రాత్రిళ్లు వేడిగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ములుగు జిల్లాలో ఎన్‌కౌంటర్

ముగ్గురు మావోయిస్టులు మృతి

ములుగు(జనంసాక్షి): వెంకటాపురం కర్రెగు ట్ట వద్ద భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌం టర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. అనంతరం ఘటనా స్థలం నుంచి తుపాకులు, ఇతర పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ మావో యిస్టు ప్రబావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అందుకే అనుమానిత ప్రాంతల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో భద్రతా సి బ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయి వరంగల్‌కు సమీపంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి చెందారు. వరంగల్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలో కరిగుట్టలు వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు.

సీబీఐకి అప్పగిస్తేనే దోషులు బయటపడతారు

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై గవర్నర్‌ను కోరిన బీజేపీ బృందం

రేవంత్ సర్కార్ ఉదాసీనంగా ఉందన్న లక్ష్మణ్

హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్‌ను కోరింది. ట్యాపింగ్ కేసు పూర్తి వివరాలతో ముఖ్య నాయకులంతా ఓ లేఖ రాశారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు పోలీస్ ఉన్నతాధికారులు అరెస్ట్ అయ్యారని లేఖలో నేతలు తెలిపారు. మరికొందరు పోలీసుల పై దర్యాప్తు కొనసాగుతున్నదని ..ఈ ట్యాపింగ్‌లో గత పాలకుల ప్రమేయం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని గుర్తు చేశారు.ఈ కేసులో నిజనిజాలు వెలుగులోకి రావాలంటే సిబిఐ విచారణ జరపాలని గవర్నర్ ను అభ్యర్థించింది. లేఖపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపి లక్ష్మణ్ తో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతకాలు చేశారు.ఫోన్ ట్యాపింగ్ కు ఎవరు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. అందుకు సీబీఐకి ఈ కేసును అప్పగిస్తేనే అసలు దోషులు బయటపడతారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేయడం అత్యంత దారుణమని అన్నారు. ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని ఈ వ్యవహారం నడిచిందన్న వార్తలు కలవరపెడుతున్నాయన్నారు. సీబీఐకి ఈ కేసును అప్పగించినప్పుడే న్యాయం జరుగుతుందని కె. లక్షణ్ అన్నారు. ప్రభుత్వం కూడా సీబీఐకి అప్పగించి చిత్తశుద్ధిని నిరూపించు కోవాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై టామ్ అండ్ జెర్రీ మాదిరి కాంగ్రెస్, బీఆర్ఎస్ కొట్టుకుంటు న్నాయని సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు.దేశ భద్రతకు భంగం కలిగించేలా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సాగిందని, ఇందులో అసలు సూత్రధారులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ప్రధాని మోదీ పదేండ్ల పాలన, అభివృద్ధిపై చర్చ జరగకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం, ధరణి, ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలతో ప్రతిరోజు పతాక శీర్షికల్లో వార్తలు వచ్చేలా రేవంత్ కుట్రలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ అనేక ఆరోపణలు చేసిందని, కానీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదని లక్ష్మణ్ మండిపడ్డారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ దానిపై ఇప్పటి వరకు విచారణ జరిపించలేదు. ధరణి పోర్టల్ పై కమిటీ వేసి మసిపూసి మారేడుకాయ చేశారు.

26 మంది భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారు

కుంభకోణం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.చేనేత కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిందే కేసీఆర్ అని, మంత్రి పొన్నం ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షోభ పరిస్థితులను సృష్టించిందే భారాస ప్రభుత్వమని అన్నారు. సిరిసిల్ల జిల్లా చేనేత కార్మికులను ఇంటికి భోజనానికి పిలిపించి చెప్పిన ఒక్క మాటైనా అమలు చేయలేదని విమర్శించారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ డిజైన్ మార్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. వరద కాల్వలు ఎండిపోవడానికి అప్పటి భారాస ప్రభుత్వమే కారణమని, నిపుణుల అభిప్రాయం మేరకే ప్రాజెక్టులపై ముందుకెళ్తామని అన్నారు.కృష్ణా జలాలను ఏపీ సీఎం జగన్ తీసుకుపోతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. ఆయన పాలనలోనే కృష్ణా జలాలను అక్రమంగా ఏపీకి తరలించారని ఆరోపించారు. "రూ.90 వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టు కట్టలేకపోయావు. కేసీఆర్ చేసిన దోపిడీకి వేరే దేశాల్లో ఉరిశిక్ష వేస్తారు. ఉన్న నీటిని రైతులకు ఏవిధంగా ఉపయోగించాలో వారం వారం సమీక్షిస్తున్నాం. వారి ఇబ్బందులను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాం" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. 26 మంది భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కేసీఆర్ పొగరు వల్లే భారాసకు అతి తక్కువ సీట్లు వచ్చాయని విమర్శించారు. ఆయన మాటలను ప్రజలు ఇంకా నమ్మే పరిస్థితి లేదన్నారు.

తెలంగాణలో బిఆర్ఎస్ ఖేల్ ఖతం: ఉత్తమ్

తెలంగాణలో బిఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి షాకింగ్ న్యూస్ చెప్పారు. త్వరలో 25 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వెల్లడించారు. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. కరీంనగర్ పర్యటనలో కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడారన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ మీద లక్షల కోట్ల దోపిడీ చేశారన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెడితే 104 మంది ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. ఎక్కువ తక్కువ మాట్లాడితే ఎవ్వరూ పడరని ఉత్తమ్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో నువ్వొక్కడివే మేధావివా?' అని కేసీఆర్‌ను నిలదీశారు. మేడిగడ్డ కుంగింది అన్నప్పుడు ఎడా పన్నావ్ అని ప్రశ్నించారు. 'మాకు అభివృద్ధి చేయడం తెలుసు.. నీకు కమిషన్లు తీసుకోవడం తెలుసు' అని ఉత్తమ్ విమర్శించారు. అయితే బీఆర్ఎస్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకుంది. ఇక ఈ 39 మందిలో ఒకరు మరణించగా.. మరికొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక ఇప్పుడు ఉత్తమ్ చెప్పినట్టుగా 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితే ఇక కేసీఆర్ కుటుంబం మినహా దాదాపు కీలక నేతలెవరూ ఆ పార్టీలో లేనట్టేనని ఉత్తమ్ మాటలను బట్టి అర్థం అవుతోంది.

మా ఫోన్లూ ట్యాప్ అయ్యాయి: మంత్రి జూపల్లి

తెలంగాణలోఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతున్న సంగతి తెలిసిందే. తమ ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయంటూ ఇప్పటికే పలువురు రాజకీయ నాయకులు మొర పెట్టుకున్నారు. ఇప్పుడు తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తన ఫోన్‌తో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు వెల్లడించారు. గతంలో నా ఫోన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు ట్యాప్ అయ్యాయి. నా ఫోన్ నుండి పొంగులేటికి ఫోన్ వెళ్లినట్లు, మాట్లాడినట్లు జరిగింది. దీనిపై గతంలో మేము ఫిర్యాదు చేశాము. మా దగ్గర ఉన్న ఆధారాలు దర్యాప్తు అధికారులకు ఇచ్చాము. ఫోన్‌లు ట్యాప్ చేశారు అనే దానికి ఇది ఉదాహరణ. ఈ అంశంలో ఎవరిని వదిలేది లేదని మంత్రి స్పష్టం చేశారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా జూపల్లి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం నాలుగు నెలలు అయిందని.. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నారన్నారు. కేసీఆర్ చవట, దద్దమ్మ కాకపోతే ధనిక రాష్ట్రాన్ని ఎలా లక్షల కోట్ల అప్పులు చేశారని ప్రశ్నించారు. 2014 నుంచి మొన్నటి వరకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. నాలుగు వేల పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఇవ్వబోతున్నామని వెల్లడించారు. తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి గజాల లోపల పాతి పెట్టాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టంపై మాట్లాడుతున్న కేసీఆర్ ఆనాడు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. గతంలో కాంగ్రెస్ పంట నష్టం ఇచ్చిందని..కరువు వచ్చిన రైతులను ఆదుకుందని గుర్తుచేశారు. 'గద్దలాగా వాలుతాం అన్న నీవూ నీ కుటుంభం ఇప్పటికే గద్దల్లాగా తినేశారు. గతంలో కుర్చీ వేసుకొని చేయిస్తా అని చాల హామీలు ఇచ్చావ్. మళ్లీ కొత్తగా అదే పాట పడుతున్నావ్. పదేళ్లు సీఎంగా పని చేసిన నువ్వు పాలమూరుకు ఎమి చేసావో చెప్పు . మిషన్ భగీరథలో వేల కోట్ల కుంభకోణం జరిగిందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు.

కేసీఆర్ జనంలోకి వెళ్తే కాంగ్రెస్‌కు భయం

రైతుల సమస్యలపై అడిగితే ఎదురుదాడులా!:హరీశ్ రావు

సంగారెడ్డి,ఏప్రిల్6(జనంసాక్షి): కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తే మంత్రులకు నిద్ర పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. జహీరాబాద్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై మంత్రులు చేసిన వ్యాఖ్యలపై ఆయన తిప్పికొట్టారు. మంత్రులు తమకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. రైతుల సమస్యల గురించి కేసీఆర్ మాట్లాడితే అమాత్యులు ఆయన్ను తిడుతున్నారని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అంటున్నారని.. ఆయనకు సిగ్గు ఉందా.? అంటూ నిలదీశారు. రాహుల్ గాంధీ తన మేనిఫెస్టోలో ఇతర పార్టీ వాళ్లను పార్టీలోకి తీసుకోవద్దని పెడతారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ మంత్రులు మాత్రం ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి తీసుకుంటామని అంటున్నారంటూ సెటైర్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల తర్వాత అటు సూర్యుడు ఇటు పొడిచినా మళ

బండెడు ఎల్కలు తిన్న పిల్లి తీర్థయాత్రలా..

కేసీఆర్ పంటల పరిశీలన

- ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం.. తరిమికొడతాం
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 06 (జనం సాక్షి) : బండెడు ఎల్కలు తిన్న పిల్లి తీర్థయాత్ర చేసినట్లుగా కేసీఆర్ పంటల పరిశీలన ఉందని సుడా చైర్మెన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఫైరయ్యారు. వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి రైతుల కోసం మొసలి కన్నీరు కార్చుతున్నారని ధ్వజమెత్తారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పద్ధతి మార్చుకోకపోతే కరీంనగర్ నుండే తరిమికొడతామని హెచ్చరించారు. రైతుల కోసం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఇంట్లో దీక్ష చేయడం వల్ల ప్రయో జనం లేదని వేల కోట్ల అవినీతికి పాల్పడి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడడానికి కారణమైన కేసిఆర్ ఇంటి ముందు దీక్ష చేస్తే బాగుంటదని సూచిం చారు. అనంతరం తుక్కుగూడలో జరిగిన జన జాతర బహిరంసభకు నగరం నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు నగర కాంగ్రెస్ కార్యాలయం నుండి కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ విలేఖరుల సమావేశంలో చర్ల పద్మ, నాయకులు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సలీముద్దీన్, దన్ను సింగ్, దండి రవీందర్, అబ్దుల్ బారి, జనగామ శరత్ రావు, ఎండి చాంద్, కుర్రపోచయ్య, వంగల విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఓట్లేసి మోసపోయి గోసపడ్తుండ్రు

- నాడు రైతు రాజ్యం.. నేడు రాక్షస రాజ్యం
- రైతు దీక్షలో బోయినపల్లి వినోద్ కుమార్, రసమయి బాలకిషన్, జీవీ రామకృష్ణారావు

మానకొండూరు, ఏప్రిల్ 6 (జనం సాక్షి) : అబద్దాల వాగ్దానాలు, అలవికాని హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ప్రజలు నమ్మి ఓట్లేసి గెలిపించి, ప్రస్తుతం ఈ అరాచక పాలనతో మోసపోయి గోస పడుతున్నారని భారాస మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు మండిపడ్డారు. నాడు అన్నదాతలకు ఆలంబనగా రైతు రాజ్యం ఉండగా నేడు రాక్షస రాజ్యాంగ మారిందని ఆవేదన వ్యక్తపరిచారు. ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం మానకొండూరు లోని భారాస పార్టీ కార్యాలయ ఆవరణలో కష్టాల్లో ఉన్న రైతన్నలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ, పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు ఏర్పాటుచేసిన మానకొండూరు నియోజకవర్గస్థాయి రైతు దీక్షలో వారు మాట్లాడారు. రైతులతో చెలగాటమా ఖబర్దార్, ఖబర్దార్ అంటూ నినాదాలు చేశారు. ఎండిన పంటకు ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండిన వరి గొలుసులతో దీక్ష నిర్వహించారు. మానకొండూరు నియోజకవర్గం లోని ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మానకొండూరు జడ్పిటిసి శేఖర్ గౌడ్, నాయకులు గంప వెంకన్న, సిద్ధం వేణు, గంట మహిపాల్, గడ్డం నాగరాజు, రోడ్డ పృథ్వీరాజ్ ,శాతరాజు యాదగిరి, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, లింగాల లక్ష్మణ్, దేవేందర్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, సంజీవరెడ్డి, తదితరులు పార్టీ అభిమానులు , నాయకులు, తదితరులు హాజరయ్యారు. రైతుబంధు నిధుల విడుదల లో జాప్యం పై సమావేశం సాక్షిగా వారు నిలదీశారు. వృద్ధాప్య పింఛన్లు నాలుగువేల రూపాయలకు పెంపు, ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం హామీ ఏమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత బంధు గొర్రెల పంపిణీ తదితర పథకాలకు నిధులు నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బక్క జడ్సన్ హౌజ్ అరెస్ట్

హైదరాబాద్, ఏప్రిల్6 (జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత బక్క జడ్సన్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీని కలవడానికి వెళ్తున్న బక్క జడ్సన్‌ను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బక్క జడ్సన్ మాట్లాడుతూ.. తాను పార్టీ నుంచి కేవలం సస్పెండ్ మాత్రమే అయ్యాను. తాను ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకుడినేనని అన్నారు. తనను అడ్డుకోవడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తనను అరెస్టు చేయడం ఏంటో అర్థం కావడం లేదు. టీడీపీ నుంచి వచ్చిన వ్యక్తి సీఎం అయి ఇంకా మమ్మల్ని శత్రువులను చూసినట్టు చూస్తున్నాడని జడ్సన్ మండిపడ్డారు. రైతుబంధు డబ్బులు రూ. 7 వేల కోట్లు ఎవరి అకౌంట్‌లోకి డైవర్ట్ అయ్యాయో రాహుల్ గాంధీని కలిసి అడుగుతానని తెలిపారు. తనను ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేశారో కూడా అడుగుతానని బక్క జడ్సన్ పేర్కొన్నారు.

కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను ప్రజలు నమ్మరు

- ఆదిలాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ పాయిలం శంకర్
- లక్ష 30 వేల ఓట్లే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

భైంసా, మార్చ్ 06 (జనం సాక్షి) : నిర్మల్ జిల్లా, భైంసా,మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని, 10 సంవత్సరాల పాటు ప్రజలను మోసం చేసిన బి ఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మేస్థితిలో లేరని అదిలాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ ఎమ్మెల్యే పాయిలం శంకర్, ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. భైంసా లోని ఎస్ ఎస్ కాటన్ ఇండస్ట్రీలో ఏర్పాటుచేసిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మూడోసారి బిజెపి ప్రభుత్వంఅధికారంలోకి రావడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో త్వరలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనన్నారు. 8 స్థానాలకు 80 స్థానాలు వచ్చి తీరుతాయి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు మరింత కష్టపడాలని, భారీ మెజార్టీతో గెలుపే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పతనమైందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అదే ఉంటుందన్నారు. ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో 1,30,000 ఓట్ల ఎలక్షన్ గా కార్యకర్తలు పని చేయాలన్నారు. ఎంపీ టికెట్ ఆశించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబుకు ఏదైనా కేంద్రంలో నామినేటెడ్ పోస్ట్ ఇప్పించాల్సిందిగా ఆయన విన్నవించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు..

పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటా : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు

తనకు పార్టీ నిర్ణయమే శిరోధార్యమని తనకు టికెట్ రాకపోయినప్పటికీ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు అన్నారు. కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అదిలాబాద్ కైవసం చేసుకునేలా కార్యకర్తలంతా కష్టపడాలన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అంజి కుమార్ రెడ్డి తో పాటు జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

యాసంగి సీజన్ నుంచే ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి

- రైతు నిరసన దీక్షలో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్

మంథని, ఏప్రిల్ 6 (జనంసాక్షి) : అనేక హమీలు..ఉచిత పథకాల పేరు చెప్పిన కాంగ్రెస్ అబద్దపు పునాదులపై అధికారంలోకి వచ్చిందని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పిలుపులో బాగంగా శనివారం మంథని ప్రధాన చౌరస్తాలో ఈ యాసంగి సీజన్ నుండే ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ రైతు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్య వాదులు ఈనాడు ప్రభుత్వ విధానాలను చూసి బిత్తెర పోతున్నారని, వారి పరిస్థితి కుడిదిలో పడ్డ ఎలుకలా తయారైందన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి తెలంగాణా సాధించిన మాజీ సీఎం కేసీఆర్‌ను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నానా దుర్భాషలాడాడని, కనీసం వయస్సు, హోదాకు కూడా గౌరవం ఇవ్వడంలేదన్నారు. ఆనాడు రెండు పంటలకు రైతుబంధు ఇస్తున్నారు మూడో పంటకు ఇవ్వరా అని ఎగతాలి చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనాడు ఒక్క పంటకు కూడా సరిగ్గా రైతుబంధు ఇవ్వలేదని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కర్ణాటక వాసులు తాము మోసపోయి గోసపడుతున్నాయని కాంగ్రెస్ పార్టీవి అబద్దాల హమీలను మొత్తుకున్నా మనం పట్టించుకోలేదని అన్నారు. కర్ణాటక, తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఎలా మోసం చేసిందో అదే రీతిలో పార్లమెంట్ ఎన్నికల్లో దేశాన్ని మోసం చేయాలని చూస్తుందని అన్నారు. ఈనాడు రైతులు పంటలు ఎండిపోయి ఏడుస్తుంటే ముఖ్యమంత్రి ఐపీఎల్ మ్యాచ్‌లు చూస్తున్నాడని ఆయన విమర్శించారు. కనీసం కాలువల ద్వారా సాగునీరు అందించాలని ఆలోచన చేయడం లేదని, మంథని ప్రాంతంలోని నాయకులు మాత్రం వంతుల వారిగా కమీషన్‌ల కోసం తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు రైతులు ఆలోచన చేయాలని, కాంగ్రెస్ మోసం, అబద్దాలను అర్థం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

నీళ్లపై అవగాహన లేకుండా ఉత్తమ్ మాటలు

- మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య విమర్శలు

హైదరాబాద్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) : ఉత్తమ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య స్పందించారు. ప్రజలను భ్రమల్లో పెట్టాలని 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరతారని అంటున్నారని మండిపడ్డారు. నీళ్లకు, ఎమ్మెల్యేల చేరికకు ఏం సంబంధమని మాజీ మంత్రి ప్రశ్నించారు. శనివారం పొన్నాల మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్‌కు గోదావరి జలాలపై అవగాహన లేదని ఉత్తమ్ అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై కేసీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే బాధ్యత లేకుండా పారిపోయింది ఎవరో తెలియదా? అని ప్రశ్నించారు. మంత్రుల మాటల్లో ఆవేశం, అవగాహన లోపం, అనుభవ రాహిత్యం ఉన్నాయన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత జిల్లాకు, సొంత ఊరికి వచ్చే ప్రాజెక్టు గురించి ఏనాడైనా మాట్లాడారా? అని నిలదీశారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద సమస్య ఉంటే... అన్నారం, సుందిళ్ల ద్వారా ఎల్లంపల్లికి ఎందుకు ఎత్తిపోయలేదని అడిగారు. అన్నారం, సుందిళ్ల లోని నాలుగు టీఎంసీలు ఎత్తిపోయకుండా కిందకు ఎందుకు కిందకు వదిలారని మాజీ మంత్రి నిలదీశారు. తప్పుడు సమాచారంతో నీచ రాజకీయాలకు పాల్పడిన వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తుపాకుల గూడెం ద్వారా 48 టీఎంసీలు దిగువకు వదిలారన్నారు. దేవాదుల మోటార్లు నడిపి నీటిని ఎందుకు ఎత్తిపోయలేదని పొన్నా లక్ష్మయ్య ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రశ్నించారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి): పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ విధులు కేటాయించబడిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా చెప్పారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న ఒక రోజు శిక్షణా తరగతులను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిఓ, ఎపిఓలతో ముఖాముఖి నిర్వహించి, శిక్షణ తరగతుల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహణపై మాస్టర్ ట్రైనర్స్ ఇచ్చే సూచనలపై పిఓలు, ఎపివోలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోలింగ్ విధులు కేటాయించిన ప్రిసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులను రెండు బ్యాచ్ లుగా చేసి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి బ్యాచ్ కి ఈ నెల 4వ తేదీన శిక్షణ ఇచ్చామని, రెండవ బ్యాచ్ కు శనివారం శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పిఓ, ఎపిఓలు ఎన్నికల ప్రక్రియలో కీలక భూమిక ఉంటుందని అందుకోసం పక్కాగా సమాయత్తం అయ్యేందుకు ఈ శిక్షణ తరగతులు దోహద పడతాయన్నారు. ఎన్నికల నియమాల ప్రకారం పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించుటకు పూర్తిస్థాయిలో సన్నదం కావాలని అన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాలు, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ల కనెక్షన్లు లో ఏదేని సమస్య వస్తే తక్షణం తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చాలా ముఖ్యమని ఓటు హక్కు వినియోగం అత్యంత రహస్యమని ఏర్పాట్లుపై అవగాహన ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మేనేజ్మెంట్ నోడల్ అధికారులు శామ్యూల్, అవినాష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

పారమిత హెరిటేజ్ పాఠశాలలో

ఆకట్టుకున్న ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ఎగ్జిబిషన్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 06 (జనం సాక్షి) : స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో శనివారం రోజున విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించి పలువురి ప్రశంసలను అందుకున్నారు. పారమిత విద్యా సంస్థలు నిర్మాణాత్మక, వ్యవస్థీకృత, వినూత్న కార్యక్రమాల అమలుకు ప్రసిద్ధి చెందింది. పి.బి.యల్ లో ఒక సంవత్సరం పొడవునా విద్యార్థులు ప్రాజెక్ట్‌ను ఎంచుకొని సేకరణ, విచారణ , సర్వే పద్ధతులలో విషయాన్ని అన్వేషిస్తారు. ప్రాజెక్టు బేస్డ్ లర్నింగ్ అనేది ఎల్లప్పుడూ విద్యార్థులలో సృజనాత్మక అంశాలను పెంపొందించి ప్రతిభను వెలికి తీసి ఆత్మవిశ్వాసాన్ని పెంపోందించే ప్రయత్నం చేస్తుందన్నారు. గత 6 సంవత్సరాలుగా పారమితలో పి.బి.యల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసంలో భాగంగా, అభ్యాసకులు తమ ఆసక్తికి సంబంధించిన తమలో ఉన్న ప్రతిభను జ్ఞానాన్ని బయటకు తీసుకురావడానికి, అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ఎగ్జిబిషన్ 6 ఏప్రిల్ 2024 న పారమిత హెరిటేజ్ స్కూల్‌లో నిర్వహించబడింది. ఈ ఎగ్జిబిషన్‌లో 250 మంది విద్యార్థులతో అన్ని పారమిత శాఖల నుండి మొత్తం 40 గ్రూపులు పాల్గొన్నాయి. జ్ఞానప్రభోధిని పూణే నుండి ప్రశాంత్ దివేకర్, నచికేత్, శ్రద్ధ ప్రత్యేక న్యాయనిర్ణేతల బృందం, డా.ప్రవీణ్ , డా.శ్రీనివాస్ , డా.శ్వేత, డా.లావణ్య ఉమెన్స్ కళాశాల అధ్యాపక బృందం ప్రాజెక్టులను మూల్యాంకనం చేయడానికి విచ్చేశారు. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, సందర్శకులు పాల్గొన్నారు. ఈ నేపద్యంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు ముఖ్య అతిథులు మాట్లాడుతూ... పారమిత పాఠశాల విద్యార్థిని విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతలను పెంపొందించడం, విద్యార్థులలో ఉన్న పరిజ్ఞాన్ని వెలికి తీయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసన పిల్లలను సక్రమ మార్గంలో తీర్చిదిద్దే అత్యంత ముఖ్యమైన రంగాలలో ఒకటని, గత రెండు దశాబ్దాలుగా ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసన విద్యార్థులలో సమగ్ర అభివృద్ధిని చూపుతుందని అనడంలో సందేహం లేదని తెలిపారు. ఇట్టి పి.బి.ఎల్ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు రశ్మిత, అనూకర్ రావు, ప్రసూన, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహత, బాలాజి, శ్రీకర్, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, పి.బి.ఎల్. హెడ్ లలిత్ మోహన్ సాహు, పి.బి.ఎల్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అటు వ్యాపార టేలలు.. ఇటు వాహనాల పార్కింగ్!

- ఇరుకు రోడ్డుతో నిత్యం ప్రయాణికుల ఇక్కట్లు
- ఇది కమాన్‌పూర్ ఎస్‌బీఐ బ్యాంకు ఏరియాలో పరిస్థితి

మంథని, ఏప్రిల్ 6 (జనంసాక్షి) : అటు వ్యాపార టేలలు.. ఇటు వాహనాల పార్కింగ్..! వెరసి ఇరుకు రోడ్డుతో నిత్యం ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్న పరిస్థితి పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు ఏరియాలో నెలకొంది. ఈ రహదారి కమాన్పూర్ గోదావరిఖని ప్రధాన రహదారి కావడంతో వాహనాల రద్దీ విపరీతంగా ఉండడం, గతంలో రోడ్డు వెడల్పు చేస్తామని చెప్పిన రోడ్డు వెడల్పు చేయకపోవడం.. ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న టేలలను కమాన్పూర్ పిహెచ్ సి ప్రహరీ గోడ తొలగించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి అందులోకి షిఫ్ట్ చేసి ప్రయాణికులకు రాకపోకలకు అవాంతరాలు లేకుండా చేస్తామని చేయకపోవడంతో ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరగకముందే ఈ సమస్య పరిష్కారానికి అధికార యంత్రాంగం తీసుకోవాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్య రంగంలో భారత్‌కు ఎన్నో సవాళ్లు

సమయానికి తినడం , మాంసాహారాన్ని తగ్గించడం , మద్యం తీసుకోకపోవడం , క్రమం తప్పకుండా వ్యాయామం చెయ్యడం, జాగింగ్ చేయడం , కనీసం అరగంట పాటు నడవడం , యోగా, శ్వాస వ్యాయామాలు చేయడం మొదలగునవి పాటించాలి. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రజలు ఆరోగ్యబీమాలని తీసుకుంటున్నారు. మన దేశంలో కూడా ఆరోగ్య బీమాలను తీసుకుంటే అత్యవసర సమయంలో వారిని ఆదుకుంటుంది.

భారత్‌లో దాదాపుగా 10 కోట్ల మంది అంటే దేశ జనాభాలో 11.4 శాతం మంది మధుమేహంతో జీవిస్తున్నారని 'లాన్సెట్'లో పబ్లిష్ చేసిన ఒక అధ్యయనం తెలిపింది.కేంద్ర ఆరోగ్య శాఖ నిర్వహించిన అధ్యయనం ప్రకారం దాదాపు 13.6 (15.3 శాతం) కోట్ల మందికి ప్రీడయాబెటిస్ ఉంది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో మధుమేహం ఎక్కువగా ఉంది. మారుతున్న జీవనశైలి, మెరుగైన జీవన ప్రమాణాలు, నగరాలకు వలసలు, అస్తవ్యస్తమైన పని గంటలు, కూర్చునే అలవాట్లు, ఒత్తిడి, కాలుష్యం, ఆహారపు అలవాట్లలో మార్పు, ఫాస్ట్ ఫుడ్ సులభంగా అందుబాటులో ఉండటం వంటివి భారతదేశంలో మధుమేహం పెరగడానికి కొన్ని కారణాలు. క్షయవ్యాధి రోగుల సంఖ్య 2022లో 2.42 మిలియన్ల నుండి 2023లో 2.23 మిలియన్లకు స్వల్పంగా తగ్గింది. దేశంలో క్యాన్సర్ కేసులు 2023లో 1,496,972గా అంచనా వేయగా, 2022లో 1,461,427 కేసులు నమోదయ్యాయి. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ లేకపోవడం పొగాకు మద్యం వినియోగం భారతదేశంలో క్యాన్సర్ రోగులు పెరగడానికి కారణం. పౌష్టికాహార లోపం మరో సవాలు. ఈ సమస్య దేశంలోని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక వ్యత్యాసాల జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం 5 సంవత్సరాలు లోపు వయస్సు ఉన్న పిల్లలలో 35.5 శాతం మంది వయసుకు తగ్గ ఎత్తు లేరు. 19.3 శాతం మంది ఎత్తుకు తగిన బరువు లేరు. 32.1 శాతం మంది వారి వయస్సుకు తగ్గ బరువు లేరు. 3 శాతం మంది అధిక బరువుతో బాధ పడుతున్నారు. 15 నుండి 49 మధ్య వయస్సు గల వారిలో 18.7 శాతం మందిలో పోషకాహారలోపం ఉంది. రక్తహీనత కూడా ఎక్కువ మందిలో ఉంది.

ఇది 2025 నాటికి క్యాన్సర్, హృదయ సంబంధ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు మరియు మధుమేహం యొక్క అకాల మరణాలను 25 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023' ప్రకారం భారతదేశ వృద్ధాప్య జనాభా 2050 నాటికి మొత్తం జనాభాలో 20.8%కి రెట్టింపు అవుతుందని అంచనా. ఈ పెరుగుతున్న వృద్ధాప్య జనాభా వయస్సు-సంబంధిత ఆరోగ్య సవాళ్లలో పెరుగుదలతో కూడి ఉంటుంది. 2022 ఆర్థిక సర్వేలో, ఆరోగ్య సంరక్షణపై భారతదేశం యొక్క ప్రభుత్వ వ్యయం 2020-21లో 1.8%, 2019-20లో 1.3% నుండి 2021-22లో జి.డి.పి లో 2.1%గా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రకారం ప్రతీ వేయి మంది జనాభాకు ఒక డాక్టర్ అవసరమని తెలుపగా , మనదేశంలో 834 మంది జనాభాకు ఒక డాక్టర్ ఉన్నారు. వీళ్లలో 5.65 లక్షల ఆయుష్ వైద్యులు, 13.809 లక్షల అల్లోపతి వైద్యులు ఉన్నారని జాతీయ వైద్య కమీషన్ నివేదించారు. అంతేకాక 34 లక్షల నర్సింగ్ సిబ్బంది, 13 లక్షల అనుబంధ, ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఉన్నారని తెలిపింది.

ప్రస్తుతం ఆరోగ్య రంగం లో భారత్ ఎదుర్కుంటున్న సవాళ్లు:

ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో అనారోగ్యాలతో బాధపడుతున్న వారిలో అత్యధిక సంఖ్యలో మన దేశంలోనే ఉన్నారు.ఇందులో 2019 మరియు 2021 మధ్య నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే యొక్క ఐదవ రౌండ్ ప్రకారం , 15-49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో 6.4 శాతం, పురుషులు 4.0 శాతం ఊబకాయంతో ఉన్నారు.దేశంలో క్యాన్సర్ కేసుల సంఖ్య 2022లో 14.6 లక్షల నుంచి 2025 నాటికి 15.7 లక్షలకు పెరుగుతుందని అంచనా. భారతదేశంలో ప్రస్తుతం దాదాపు 80 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారు. 2045 నాటికి ఈ సంఖ్య 135 మిలియన్లకు పెరుగుతుందని అంచనా. హృదయ సంబంధ వ్యాధులు మన దేశంలో ప్రధాన ఆరోగ్య సమస్య. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు కారణంగా సంభవించే 17.9 మిలియన్ల మరణాలలో ఐదవ వంతు భారతదేశం! ఇంకా అదనంగా రక్తపోటు , అవయవాల జబ్బులు , మొదలైనవి అదనం. వీటికి కారణం క్రమరహిత ఆహారపు అలవాట్లు, మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వ్యాయామం లేకపోవడం, రాత్రులు ఆలస్యంగా నిద్రపోవడం, ఎక్కువసేపు ఒకే దగ్గర కూర్చొని పనిచేసే ఉద్యోగాలు చేయడం వంటివి ఉన్నాయి. ముఖ్యంగా యువతలో నిత్యం పొగాకు, మద్యం సేవించే వారి సంఖ్య పెరుగుతూ ఉంది. వీటి వినియోగం వలన ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు పాడైపోతాయి. అంతే కాక వివిధ కేన్సర్లు రావడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఇంకా,నిర్మాణ కార్యకలాపాలు పెరుగుదల, ఎక్కువవుతున్న కర్మాగారాలు, వాహనాల సంఖ్య కారణంగా గాలి కాలుష్యం వలన ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయి. నీటి కాలుష్యము వలన , శుద్ధి చేయని నీరు త్రాగడం వలన పొట్టకు సంబందించిన వ్యాధులు కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు వాటి పరిధిలో ఆరోగ్య సమస్యలు తగ్గించడానికి బాగానే కృషి చేస్తున్నాయి. మారుమూల ప్రాంతాలకు ప్రత్యేక సేవలను అందించడానికి భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) టెలిమెడిసిన్ ప్రాజెక్టును ప్రారంభించింది.

జనక మోహన రావు దుంగ
శ్రీకాకుళం
ఆంధ్రప్రదేశ్
8247045230

సింగరేణి మే చమ్కా పసీనా!

చమ్ కా పసినా!.. బన్ కే నగినా!కాలి రాత్ బీతిరే.. కాలి రాత్ బీతి.. మెహనత్ జీతి! (చెమట చుక్కలు మెరిసాయి, మంచి ఫలితాలు వచ్చాయి. చీకటి రాత్రులు, రోజులు పోయాయి. మన కష్టం విజయం సాధించింది) నల్ల నేల, మన సింగరేణి బొగ్గు బావుల కార్మికుల కష్టం ఫలించింది.2023-24 ఆర్థిక సంవత్సరం లో ఏడాది ఉత్పత్తి లక్ష్యం అయిన 70 మిలయన్ టన్నులు సింగరేణి సాధించింది. అంతే లెక్కన వినియోగదారులకు బొగ్గు సరఫరా కూడ చేయడం గొప్ప విషయం గా పేర్కొనవచ్చు! మూడు వేల కోట్ల రూపాయలు నికర లాభాలు సాధించడం ఆల్ టైం సింగరేణి రికార్డు కాగా, సంస్థ టర్న్ ఓవర్ 37 వేల కోట్ల రూపాయలకు చేరే పరిస్థితి వచ్చింది! 135 సంవత్సరాల సింగరేణి చరిత్ర లో 2023-24 ఆర్థిక సంవత్సరం ఒక చారిత్రకమైన రికార్డును నమోదు చేసిన సంవత్సరంగా లిఖించ బడుతుంది అంటే అతిషయోక్తి కాదు. సింగరేణి దేశంలోనే మొట్ట మొదటి ప్రభుత్వ రంగ సంస్థ గా ఉన్నది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం లకు ప్రతీ ఏడాది ఏడు వేల కోట్లకు పైగా పన్నులు, రాయల్టీ, డివిడెంట్లు, ఇతర సెస్ లు చెల్లించడమే కాదు, బొగ్గు గనులు ఉన్న జిల్లా లకు డిఎంఎఫ్టి నిధులు వేల కోట్లలో చెల్లించడం, ఆ నిధులతోనే అభివృద్ధి పనులు జరుగడం చూస్తున్నాం!

1990 దశకం లో సింగరేణి రెండు సార్లు బిఐఎఫ్ఆర్ లోనికి వెళ్లి, ఖాయిలా మార్క్ నుంచి తప్పించుకుని బయట పడిన మొట్ట మొదటి సంస్థగా పేర్కొనవచ్చు!అప్పుడున్న కేంద్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుగా సింగరేణి కి వెయ్యి కోట్లకు పైగా సహాయం అందచేసింది.అప్పటి కేంద్ర మంత్రి కాకా గడ్డం వెంకటస్వామి ఇందుకోసం, కార్మిక సంఘాల నాయకుల విజ్ఞప్తి మేరకు కృషి చేశారు. సంస్థ అప్పు మీద పది ఏండ్ల మారిటోరియం అనంతరం 663 కోట్ల వడ్డీని కూడ దఫాల వారిగా సింగరేణి చెల్లించింది.1998 అనంతరం 2000-2001 లో మొదటి సారి భారీ నష్టాల నుంచి సింగరేణి లాభాల్లోకి వచ్చింది.

కార్మికులకు వాటా బోనస్!

కార్మికులకు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సింగరేణి లో సమ్మె జరుగుతున్న నేపథ్యంలో నిర్మల్ కు వచ్చారు. ఆ సభలు సీఎం సింగరేణి కార్మికులు సమ్మె విరమణ చేయాలని కోరుతూ, ఏదో యాదలాపంగా సంస్థకు నష్టం వస్తే కార్మికుల వేతనాల నుంచి కోత విధిస్తామని, లాభాలు వస్తే వాటా పంచి ఇస్తామని ప్రకటన చేశారు. ఇదే నేపథ్యంలో సింగరేణి కి లాభాలు వచ్చాయి.మొట్టమొదటి సారి సింగరేణి లోని అప్పటి గుర్తింపు యూనియన్ అధ్యక్షులు కేఎల్. మహేంద్ర సీఎం ఇచ్చిన మాట నిలుపుకోవాలని ఒత్తిడి చేశారు. దీనితో సంస్థ మొదటి సారి లాభాల నుంచి 10 శాతం వాటా బోనస్ కార్మికులకు, అధికారులకు ఇచ్చారు. అదే ఇప్పటి దాకా లాభాలను బట్టి వాటా పెంచుకుంటూ,ప్రతీ ఏడు ఇస్తూ వస్తున్నారు.నిజానికి దేశంలో ఎక్కడ కూడ ప్రభుత్వ రంగ సంస్థలో, చివరికి కోల్ ఇండియా లోనూ లాభాల్లో వాటా ఇచ్చే విధానం లేదు! ఒక సింగరేణి లోనే ఉన్నది.ఎవరు అవునన్నా కాదన్నా ఈ క్రెడిట్ చంద్రబాబు నాయుడు దే అని పేర్కొనక తప్పదు! సింగరేణి కి రాష్ట్రం లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎండీ గా ఐఆర్ఎస్ అధికారి ఎన్. బలరాం ను నియమించారు. సంస్థ మీద సీఎం సహా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. బొగ్గు సరఫరా బకాయిల్లో 1200 కోట్ల దాకా సింగరేణికి ఇచ్చారు. కొత్త బొగ్గు బ్లాక్ ల కోసం సీఎండీ, డిప్యూటీ సీఎం లు ఢిల్లీ దాకా వెళ్లి వచ్చారు. ఉపాధి, సంక్షేమ కార్యక్రమాల మీద, నిరుద్యోగుల్లో స్కిల్ డెవలప్మెంట్ కోసం కృషి చేస్తున్నారు. సింగరేణి లో సూపర్ స్పెషాలిటి ఆసుపత్రులు ఏర్పాటు చేసి మంచి కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యం కోసం సీఎండీ కృషి చేస్తున్నారు

మరో 150 ఏండ్లకు సరిపడా నిక్షేపాలు!

తవ్వి తీసిన దానికన్నా, తీయాల్సిన బొగ్గు 10 వేల మిలయన్ టన్నుల దాకా ఉన్నది. ఇంకో 150 ఏండ్లు తవ్వి తీసినా తరగని రాక్షసి బొగ్గు నిక్షేపాలు గోదావరి తీరంలో ఉన్నాయి.కొత్త బొగ్గు బ్లాక్ ల కేటాయింపు, తద్వారా బొగ్గు అవసరాలు, ఉపాధి అవకాశాలను మెరుగు పరిచడం కోసం సీఎండీ ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇప్పుడు మంచిర్యాల జిల్లాలోని జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఆవరణలోనే మరో 800 మేఘవాట్ల విద్యుత్ ప్లాంట్ పనులు ప్రారంభించానున్నారు. సోలార్ ప్లాంట్ లను కూడ విస్తరించే పని, ఐరన్ ఓర్ తదితర రంగం లోనూ సింగరేణి ప్రవేశం కోసం యోచిస్తున్నది. తెలంగాణ కు కొంగు బంగారం లాంటి సింగరేణి, ఈ ప్రాంతం ప్రజల, గుండె కాయ, నిరుద్యోగుల ఊపిరి లాంటిది. సంస్థను నాలుగు కాలాల పాటు కాపాడుకోవాలి. ఉపాధికి అవకాశాలు పెంచాలి.

సీఎండీ మీద అపార నమ్మకం!

ప్రస్తుత సీఎండీ బలరాం పైన సింగరేణియులకు విశ్వాసం, నమ్మకం ఉన్నది. అందరికీ న్యాయం జరుగుతుందనే ఆశ ఉన్నది. డౌన్ టూ ఎర్త్ లాంటి, పూర్తి గా చెమట విలువ తెలిసిన మనిషిగా సీఎండీ బలరాం చేతిలో సింగరేణి పగ్గాలు ఉన్నంత వరకు, సింగరేణియులకు డోకా లేదు!అడ్మినిస్ట్రేషన్ లో ఎక్కువ రాజకీయ జోక్యం లేకుండా సంస్థను నడిపించే పరిస్థితి ఉండాలి! అందుకు చిత్త శుద్ధి ఉండాలి!

సీఎండీ బలరాం మీదే ఆశలు!

సింగరేణి సాధించిన 2023- 2024 ఆర్థిక సంవత్సరవం విజయాలు ఎలాంటి ఆటంకం లేకుండా సీఎండీ బలరాం లీడర్ షిప్ లో కొనసాగాలని, అందుకు బలరాం తోటి డైరెక్టర్ లు, ఏరియాల జిఎం లో, హెడ్ లు, అన్నింటికీ మించి కార్మికులు, కార్మిక సంఘాల నేతలు కలిసి ఈ ప్రాంతం ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతారని ఆశిద్దాం!నూతన బొగ్గు బ్లాక్ లు వస్తే తప్ప 2030 తర్వాత సింగరేణి భవిష్యత్తు ఇబ్బంది కరంగానే ఉంటుంది. అందుకే ఇప్పటి నుంచే కొత్త బొగ్గు బ్లాక్ ల మీద శ్రద్ధ వహించాలి!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

అందరికీ ఆరోగ్యం అందేది ఎప్పుడు?

75 సంవత్సరాల స్వతంత్ర భారత్లో రాజ్యాంగ లక్ష్యమైన "అందరికీ విద్య"' "అందరికీ ఆరోగ్యం" ఒక నినాదంగానే మిగిలింది. వైద్య ' ఆరోగ్య రంగంలో సాధించిన శాస్త్ర సాంకేతిక ప్రగతి ఫలాలు పేదవర్గాలకు చేరువ కాకపోవడం వల్ల ఆధునిక వైద్యసేవలు అందని ద్రాక్ష అయ్యాయి. ఉచిత వైద్య ఆరోగ్య సేవలు పేద వర్గాలకు ఆశించిన మేరకు అందుబాటులో లేవు.

అందరికీ ఆరోగ్యం దిశగా అడుగులు వేయడానికి ప్రపంచ దేశాలన్నీ ప్రాథమిక ఆరోగ్యం పై దృష్టి సారించాలి .ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అంటే ప్రజలందరికీ (కుల' మత' ప్రాంత వర్గ బేధాలు లేకుండా) సమానమైన నాణ్యమైన కనీస ఆరోగ్య సేవలు ఇంటికి దగ్గరగా అది తక్కువ ధరలో అందుబాటు లోకి రావాలి. ప్రాథమికంగా అందించే వైద్య సేవలు సాంస్కృతికంగా ప్రజలకు ఆమోదయోగ్యమై ఉండాలి. ప్రజలు అనారోగ్యానికి కారణం అవుతున్న వివిధ రంగాలను సమన్వయపరిచి ఒకే వేదికపైకి తీసుకురావాలని ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలన్నీ అందరికీ ఆరోగ్యన్ని అందించాలనే లక్ష్యంతో ప్రజారోగ్య సేవలు ప్రజలకు చేరుకోవడానికి ప్రపంచ దేశాల ప్రభుత్వాల సమన్వయంతో ఏప్రిల్ 7 వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సభ్య దేశాల ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు సమన్వయముతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తుంది. 2024 ఆరోగ్య దినోత్సవ థీమ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ 2024 సం" రానికి 76 వార్షికోత్సవం సందర్భంగా 2024 ప్రపంచ ఆరోగ్య దినోత్సవానికి థీమ్ లినా ఆరోగ్యం నా హక్కులిను ఎంపిక చేసుకుంది. ఆరోగ్యం ప్రాథమిక హక్కుగా గుర్తించడం ప్రతివారికీ ఆరోగ్య సంరక్షణ కల్పించడం. ఆరోగ్యాన్ని హక్కుగా గుర్తించడం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ విధ్య సమాచార వ్యప్తిపై దృష్టిని కేంద్రీకరిస్తారు.

ప్రపంచీకరణ ప్రజారోగ్యం ప్రపంచీకరణ నేపథ్యంలో కార్పొరేట్ ' ప్రపంచానికి దగ్గరగా జీవిస్తున్న ఆధునిక మానవుడు పోటీ ప్రపంచంలో ఆరోగ్యకరమైన అలవాట్లు మానుకొని మానవీయ విలువలు లేని మాయా ప్రపంచం లో కొట్టుకుపోయి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల దీర్ఘకాలిక ప్రాణాంతక రోగాలకు బలై మృత్యువాత పడుతున్నారని పలు ఆరోగ్య వైధ్యసర్వేలు వెల్లడిస్తున్నాయి. ఆరోగ్యం నిర్వచనం ఆరోగ్యం అంటే ఏరోగం లేకుండా ఉండటం మాత్రమే కాదు. ఆరోగ్యం అంటే ఒక సంపూర్ణమైన 'ఆరోగ్యకరమైన శారీరక 'మానసిక'సామాజిక' సాంస్కృతికంగా ఉత్తమ మనుషులుగా ఎదిగి సాటి వారికి మనిషులకు ప్రాణులకు ఉపయోగపడటం. శారీరక వ్యాయామం' యోగ జీవనశైలిలో భాగం కావాలి. ఆరోగ్యకరమైన జీవన శైలి పాటించక పోవటం వల్ల రోగాలు మన జీవితాలను శాసిస్తున్నాయి.

ప్రకృతికి దగ్గరగా జీవించే వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948లో ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ప్రపంచ ప్రజలను వ్యాధుల బారి నుండి సురక్షితంగా ఉంచడానికి బలహీనవర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ఐక్యరాజ్యసమితి స్థాపించిన సంస్థ. ప్రపంచంలో ఎవరు ఏ మూల ఉన్నా కూడా వారికి అత్యున్నత ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుంది. కరోనా వంటి అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో అన్ని దేశాలకు దిశ నిర్దేశనం చేసి ఆరోగ్య సేవలను సమన్వయ పరిచింది. ప్రస్తుతం ప్రపంచంలోని 194 దేశాలలో ఈ సంస్థ పనిచేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 76 వ వార్షకోత్సవం జరుపు కుంటుంది. డబ్లు. టీ .వో నినాదం బి అందరికీ ఆరోగ్యం.అనే నినాదాన్ని ఎంచుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లోఆరోగ్యం పై అవగాహన ఆరోగ్య సంరక్షణ కు పాటించవలసిన జాగ్రత్తలగురించి ఆరోగ్య విధానాల మీద చైతన్యం పెంచడానికి కృషి చేస్తుంది.

భారతదేశంలో దక్షిణ రాష్ట్రాలు కేరళ 'తమిళనాడు' కర్ణాటక' ఆంధ్ర ప్రదేశ్' తెలంగాణ 'మహారాష్ట్రలో ఆరోగ్య సూచీలు ఉత్తర భారతదేశం రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉన్నాయి. ఇక్కడ ప్రజల్లో వున్న చైతన్యం విద్యా విధానం అందుబాటులో ఉన్న వనరులు కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వం విడుదల చేసిన ఎన్. ఎఫ్. హెచ్ ఎస్ .వి లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 69 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఆరోగ్యానికి ముఖ్యమైన పైపు నీటి సరఫరా సదుపాయం కేవలం 22%మందికి మాత్రమే అందుబాటులో ఉంది .ఇంకా సురక్షితంగా కానీ పోయి మీద (కట్టెలు' బొగ్గ 'పిడుకలు) ఉపయోగించి వంట చేసుకునే ఇండ్లు16శాతంఉన్నాయి .గ్రామీణ ప్రాంతాల్లో 22%ఇళ్లలోని ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్రవిసర్జనచేస్తున్నారు.

మహిళల ఆరోగ్య విషయంలో 30% మంది మహిళలకు 18 సంవత్సరాలు నిండకుండానే పెళ్లి అవుతుంది. బాల్య వివాహాలు జరుగుతున్నాయి .ఈ వయసులో ప్రత్యుత్పత్తి అవయవాలు పూర్తిగా అభివృద్ధి చెందకుండా గర్భం దాల్చుతున్నారు .దీని వలన నవజాత శిశువుల మరణాల సంఖ్య పెరుగుతుంది. మహిళల్లో 15% మంది పోషకాహార లోపం తో బాధపడుతుంటే 36% మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. రెండు సంవత్సరాల లోపు వయసు ఉన్న పిల్లలకు 25% టీకాలు సరిగా ఉండడం లేదు. ఐదు సంవత్సరాల లోపు వయసు ఉన్న పిల్లల్లో 30 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. పురుషుల్లో ప్రతి ఐదుగురిలో ఒకరికి మహిళల్లో ప్రతి పదిమందిలో ఒకరికి అధిక రక్తపోటు ఉంది. ప్రతి పది మందిలో ఒకరికి మధుమేహం ఉంది .ప్రతి ఐదుగురు పురుషుల్లో పొగ తాగడం పొగాకు తినే అలవాటు ఉంది. ప్రతి ముగ్గురిలో ఒకరికి మందు తాగే అలవాటు వుందని సర్వేలు చెబుతున్నాయి. గిరిజనులకు ఆధునిక వైద్య ఆరోగ్య సేవలు నేటికి అందుబాటులోకి రాలేదు. రవాణా సౌకర్యాలు లేక సకాలములో వైద్యం అందక మృత్యువాత పడుతున్నారని పలు ఆరోగ్య వైద్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి..ఆరోగ్య ఉప కేంద్రాలు ' సామాజిక 'ఆరోగ్య కేంద్రాలు (కమ్యూనిటీ హేల్త్ సెంటర్స్ ఏరియా ఆసుపత్రులు) ఆరోగ్య సిబ్బందిని నియమించాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. 24 గంటలు వైద్య ఆరోగ్య సేవలు అందించే కేంద్రాలుగా మార్చాలి. ఆరోగ్య కేంద్రాలలో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలి. ఆరోగ్య కేంద్రాలలో రోగులకు 'శుచి' రుచి కరమైన 'పౌష్టికాహారం అందించాలి. పెట్టుబడిదారీ విధానం లో ప్రజారోగ్యం కార్పోరేట్ సంస్థలకు లాభం చేకూర్చే మార్కెట్ సరుకుగా మారింది .కరోనా కాలంలో జనాల ప్రాణాలను కాపాడటానికి ఆక్సిజన్ కోసం పడ్డ ఇబ్బందులు చూసి రాజస్థాన్ ప్రభుత్వం తెచ్చిన ఆరోగ్య హక్కు హర్షణీయం.

ప్రజా ప్రతినిదులు ప్రతి 3 నెలకు ఒక సారి తమ నియోజక వర్గ పరిధిలో ప్రజారోగ్య సదస్సులు నిర్వహించాలి. ప్రజారోగ్య వ్యవస్థ నిర్వహణ పనితీరును సమీక్షించాలి. ఆరోగ్య రంగములో మౌలిక వసతుల కల్పనకు కృషి చెయ్యాలి. అప్పుడు.మాత్రమే ఆరోగ్యమనేది నినాదంగా మిగిలి పోకుండా విధానంగా కొనసాగుతుంది. అందరికీ ఆరోగ్యం లక్ష్యం నెరవేరాలంటే ప్రభుత్వం సామ్యవాద సమాజం వైపు అడుగులు వేయాలి.

మనిషికి వుండే ప్రాథమిక హక్కు.ప్రతి ఒక్కరూ ఏ రకమైన ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సేవలు ఎక్కడ కావాలంటే అక్కడ ఎప్పుడు కావాలంటే అప్పుడు పొందె అవకాశం ఉండాలి. ప్రపంచంలో 30 శాతం ప్రజలకి అత్యవసర సేవలు అందుబాటులో లేవు . ప్రతి సంవత్సరం ఆరోగ్యంపై చేసే ఖర్చులతో 20 లక్షల మంది దారిద్రరేఖ దిగువకు జారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజస్థాన్ ప్రభుత్వం దేశంలో మొట్టమొదటిసారిగా ఆరోగ్య హక్కు చట్టం తేవడం హర్షణీయం . మనిషికి ఈచట్టం కింద వ్యక్తి ఉండే రకరకాల ఆరోగ్య హక్కులను పేర్కొన్నారు. వ్యాధి నిర్ధారణ ఆసుపత్రి వర్గాల నుండి తెలుసుకునే హక్కు అత్యవసర సేవలు పొందటా నికి అందుబాటులో ఉన్నప్రైవేటు ఆసుపత్రిలో ముందస్తు డబ్బులు చెల్లించకుండానే వైద్య సేవలు వినియోగించుకునే హక్కు అధిక ప్రమాణాలతో ట్రీట్మెంట్ ఉచిత రవాణా హక్కు పేషెంట్ మరణించినప్పుడు ఆస్పత్రి ఖర్చులు చెల్లించారా? లేదా? అనే దానితో సంబంధం లేకుండా మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తీసుకువెళ్లే హక్కు మొదలైనవి ఇందులో కల్పించారు. ఈ హక్కులను సంబంధించి న వ్యయాన్ని మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది .కార్పొరేట్ ఆసుపత్రి నిర్వాహకులు ఈ చట్టం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టం అమలు అవుతే అందరికీ ఆరోగ్యం అనే ది నినాదం కాకుండా ఒకవిధానంగాకొనసాగుతుంది. ప్రజారోగ్యం బడ్జెట్ కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రజారోగ్యం మీద బడ్జెట్ ఎక్కువ కేటాయించి మానవ వనరుల సంరక్షణకు సమగ్రమైన ప్రజారోగ్య అభివృధి వ్యూహాలను రూపొందించింది అమలు.చెయ్యాలి. డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా నాణ్యమైన మందుల తయారీకి బాధ్యత వహించాలి. నకిలీ మందుల తయారిని అడ్డుకోవాలి.నకిలీ డాక్టర్లను అరికట్టాలి.క్వాలిఫైడ్ డాక్టర్ల ద్వారా నాణ్యమైన వైద్యాన్ని అందించాలి. ఫార్మా కంపెనీలు 'కార్పొరేట్ ఆసుపత్రులు 'డాక్టర్లు ఏర్పాటు చేసుకున్న షాప్స్.నుండి మందులు కొనకుండా చర్యలు తీసుకోవాలి. మందుల విక్రయాల మీద ప్రభుత్వ అధికారుల నుంచి నిఘావుండాలి. జనరిక్ పేరుతో మాత్రమే మందులు విక్రయించే విధానం అమలు చెయ్యాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలి. అనవసరమైన మందులు అధిక ఖరీదు వున్న మందులు రాయకుండా మెడికల్ కౌన్సిల్ జాతీయ విధానాన్ని అమలు చేయాలి. జీవన శైలియే ఆరోగ్యానికి కీలకం ప్రభుత్వం పాఠశాల' కళాశాల స్థాయిలో జీవనశైలిని

ప్రజలకు ఆరోగ్య 'అనారోగ్య ఆహారమేదో తెలియచెప్పాలి. పిల్లల నుండి వృద్ధుల వరకు ఆరోగ్యం పై 'జీవనశైలిపై అవగాహన శిబిరాలు నిర్వహించాలి. ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వం ఒక ఆదర్శమైన నిర్ణయం తీసుకున్నది. క్యాన్సర్కు కారణమయ్యే ముడి పదార్థాలు వాడిన పీచు మిఠాయి మంచూరియలపై నిషేధం విధించడం హర్షణీయం. ప్రభుత్వం చక్కటి జీవన శైలిని అవలంభించే వారిని ప్రోత్సహిస్తూ అవార్డులు ఇవ్వాలి. గ్రామ పంచాయితీలలో పనిచేసే వైద్య' ఆరోగ్య సిబ్బంది ' అంగన్వాడీ మహిళా సంఘాలు 'ఆరోగ్య కార్యకర్తలు ప్రతి వారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన జీవనశైలి 'ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కల్పించాలి.ఆరోగ్య అక్షరాస్యత పరివ్యాప్తిలో ప్రజలు'పౌర సమాజం క్రియాశీల భాగస్వామ్యంతో ఆరోగ్య సంరక్షణతో ఆరోగ్య సమాజ నిర్మాణానికి ప్రత్యేక ఆరోగ్య అభివృద్ధి వ్యూహాలను ప్రభుత్వం అమలు చేయాలి. ఆరోగ్య కర జీవన శైలిని ప్రజా ఉద్యమంగానిర్మించాలి .ప్రభుత్వం ఉచిత వైద్యం 'ఉచిత విద్య ను ప్రాధాన్య రంగంగా ఎంపిక చేసుకొని బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి అభివృధిపరచాలి.ఆహారభద్రత హక్కు' అందరికీ పౌష్టికాహారం అంధించే మెరుగైన ప్రజారోగ్య వ్యవస్థతో మానవ వనరుల మనుగడకు ప్రభుత్వం ఉపక్రమించాలి.

(ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా)
నేదునూరి కనకయ్య
తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు
కరీంనగర్, 9440245771

మానవ హితం... రమజాన్ ఆశయం

మ

కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం

వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ రూరల్ ఏప్రిల్ 6 (జనం సాక్షి)

కాంగ్రెస్ రైతు వ్యతిరేక ప్రభుత్వం అని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆరోపించారు శనివారం వికారాబాద్‌లోని ఆర్డీవో కార్యాలయం వద్దా రైతు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతు దీక్షలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అవాలంభిస్తోందని ఆరోపించారు. సాగు నీరు ఇవ్వకుండా, రైతు బంధు, రుణ మాఫీ వంటి పథకాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. వరి పంటకు బోనస్ ఇవ్వకుండా, ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ప్రకటించకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. గత ప్రభుత్వాన్ని బదులం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, రైతుల పంటలు ఎండిన రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్

పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 24 గంటల కరెంట్ ఇస్తామని సగం కరెంట్ కూడా రైతులకు ఇవ్వడం లేదని మండి పడ్డారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 15 వేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. మండుటెండల్లో రైతులకు నీళ్లు తాపే సోయి కాంగ్రెస్ వారికి లేదని మిషన్ భగీరథ నీటిని గత ప్రభుత్వం అందించిందని దాన్ని కొనసాగించలేని స్థితిలో కాంగ్రెస్ దద్దమ్మలు ఉన్నారన్నారు. ఎంపీ ఎన్నికలకు ముందు అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు కోడ్ ను సాకుగా చూపిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తప్పని సరిగా బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పై బురద జల్లడం మాని ఎన్నికల హామీలను నెరవేర్చే విధంగా పని చేయాలని సూచించారు. ఈ దీక్షలు ఆరంభం మాత్రమేనని మా పార్టీ ఉద్యమ పార్టీని అని మళ్లీ ఉద్యమ బాట పడుతామని వేటాడి వెంటాడుతమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి నాగేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, మేక చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్, అనంతరెడ్డి, నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మహిళా మృతి

విచారణ చేపట్టిన పోలీసులు

తాండూరు ఏప్రిల్ 6(జనం సాక్షి)

మహిళా మృతి చెందిన సంఘటన శనివారం పట్టణంలో కలకలం రేపింది. డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి తెపిన వివరాల ప్రకారం పర్వేద సుజాత భర్త వెంకటయ్య, 44 సం, కులం ముదిరాజ్, సాయిపుర్ తాండూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తన సొంత చెల్లెలు తిరుపతమ్మ (40) 25 సంవత్సరాల క్రితం కోస్గి మండలం ముశ్రిప్పల్ గ్రామానికి చెందిన హనుమంతుతో పెండ్లి జరగగా పిల్లలు పుట్టకపోవడంతో పది సంవత్సరాల క్రితం తన భర్త వదిలేశారు. అప్పటినుండి గుండుమల్ల గ్రామం కోస్గి మండలంలోని తన తల్లి ఇంట్లో ఉంటుంది. రెండు నెలల క్రితం నుండి తిరుపతమ్మ పట్టణంలోని సాయిపూర్‌లో తన అక్క సుజాత ఇంట్లో ఉంటూ ఇండ్లలో పనులు చేస్తూ జీవిస్తుంది. ప్రతిరోజు లాగే నిన్న కూడా ఇంట్లో నుంచి పనికి వెళ్లిన తిరుపతమ్మ తిరిగి ఇంటికి రాలేదు. శనివారం ఉదయం తాండూర్ బీసీ స్మశాన వాటికలో ఒక గుర్తితెలియని మహిళ చనిపోయి పడి ఉన్నదన్న సమాచారం మీద ఫిర్యాదురాలు సుజాత అక్కడికి వెళ్లి చూడగా, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన చెల్లెలు తిరుపతమ్మ గొంతును చీరతో ఉరిబిగించి చంపి వేశారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.నేర స్థలంను డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి, సందర్శించి జిల్లా క్లూస్ టీమ్ మరియు పోలీసు జాగిలం ను వికారాబాద్ నుండి హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.

అమర్ రాజా బ్యాటరీ గిగా ప్రాజెక్ట్ పనులను ఆపాలి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ మున్సిపాలిటీలోని 4వ వార్డ్ దివిటిపల్లి, ఎదిర సమీప ప్రాంతంలో అమర్ రాజా బ్యాట రీ గిగా ప్రాజెక్ట్ పనులను వెంటనే ఆపాలని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ రవి నాయ క్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా మహబూబ్ న గర్ మున్సిపాలిటీలోని 4వ వార్డ్ దివిటిపల్లి, ఎదిర సమీప ప్రాంతంలో అమర్ రాజా బ్యాటరీ గిగా ప్రాజెక్ట్ ఏర్పాటు కు గత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, కానీ ఈ అమర్ రాజా బ్యాటరీ ఈగ ప్రాజెక్ట్‌ను స్థానిక వార్డు ప్రజ లు వ్యతిరేకిస్తున్నారని అందుకు బీసి సమాజ్ వారికి మద్ద తు తెలియజేస్తుందన్నారు. ప్రాజెక్టు 'అనేది సైన్టిఫిక్ పరి శోధనల ప్రకారం విపరీతమైన కాలుష్యాన్ని విడుదల చేస్తు ందని, కలుషితమైన నీటిని వాడటం వల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని అందుకే పనులు నిలిపి వేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, బీసీ సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం పాల్గొన్నారు.

అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులు

- **సర్వేల పేరుతో పంటలు పండించే రైతులను సర్వనాశనం చేస్తున్నారు**
- **మా పొలాల్లో రోడ్లు ఇదెక్కడి న్యాయమంటు ఎమ్మార్వోకు మొరపెట్టుకున్న పట్టాదారులు**

శంషాబాద్, ఏప్రిల్ 6 (జనం సాక్షి)

సర్వేల పేరుతో పంటలు పండించే రైతులను సర్వనాశనం చేస్తున్నారని చౌదరిగూడా గ్రామానికి సంబంధించిన 213 సర్వే నంబర్లు గల పట్టాదారులు మన్నే జాన్ వెస్లీ, మన్నే మనోహర్, మన్నె సంజీవరావు ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వోకు మొరపెట్టుకున్నారు. అధికారులు కక్ష సాధింపు చర్యలో భాగంగా ఇతరులకోన్యాయం తమకో న్యాయం చేస్తున్నారని, శంషాబాద్ మండలం ఎమ్మార్వో నాగమణికి తెలిపారు. శంషాబాద్ మండల పరిధిలోని చౌదరిగుడా రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 213 లో 5 ఎకరాల 23 గుంటల భూమి మా పూర్వీకుల నుంచి మాకు సంక్రమించింది. మాకు పట్టా పాస్ బుక్కులు ఉన్నాయి. ఈ భూమి 2001వ సంవత్సరంలో మండల సర్వే అధికారి సర్వే చేశారు. మా పక్క పొలం వారు మేము సర్వేను ఆమోదించాం. మరోసారి 2002లో పక్క పొలం వారు సర్వే చేశారు. ఈ సర్వే ని ఇద్దరం కలిసి ఆమోదించాము. ఇద్దరి మధ్యలో 33 ఫీట్ల రోడ్డును వదిలేశారు. పక్కవారికి మాకు హద్దురాళ్ళు పాతుకుమన్నారు. మూడోసారి మండల సర్వే అధికరి తప్పుడు సర్వే చేసి, ముందు వదిలిన 33 ఫీట్ల పాత రోడ్డును పక్కవారికి వదిలి కొత్త రోడ్డును మా పొలంలోంచి వెళ్లేలా సర్వే చేశారు. మూడోసారి చేసిన సర్వేను మేము వ్యతిరేకించాం. మేము కలెక్టర్ సర్వే ని పెట్టుకున్నాం ఆర్డీవో మరియు ఎమ్మార్వో ఇద్దరు అధికారులు వచ్చి కొలిచి రాళ్లు పాతి కాంట్రాక్టర్, సూపర్వైజర్ ని పిలిచి పాతిన, రాళ్లను చూపించి రోడ్డు వేసుకోమన్నారు. 4.2 మా భూమి నుండి అవతలికి కల్వర్టు వేసుకుని తెలిపారు. మళ్లీ ఇప్పుడు మండల సర్వే అధికారి వచ్చి మా పంట పొలంలో పండించిన పంటను నష్టపరుస్తూ రోడ్డు వేస్తున్నారు. మా పంట పొలాలను వాటికి నిరంధించే బోరుపై మట్టి దొబ్బుతూ మా హద్దురాళ్ళను విరగొట్టి పంట పొలాలపై వేస్తూ మమ్మల్ని నష్టపరుస్తున్నారు. భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. తమకు తగు న్యాయం చేయాలని బాధితులు శంషాద్ మండల ఎమ్మార్వో నాగమణికి తెలిపారు.

కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలు అవాలంభిస్తోంది

- **చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
- **రైతుల నిరసన దీక్షలో పాల్గొన్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి**

చేవెళ్ల, ఏప్రిల్ 06 (జనం సాక్షి)

శనివారం నాడు చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఇంద్రారెడ్డి చౌరస్తాలో ఎమ్మెల్యే కాలే యాదయ్య రైతులకు మద్దతుగా నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు దీక్షలో భాగంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా రైతు వ్యతిరేక విధానాలు అవాలంభిస్తోందని ఆరోపించారు. సాగు నీరు ఇవ్వకుండా, రైతు బంధు, రుణ మాఫీ వంటి పథకాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. వరి పంటకు బోనస్ ఇవ్వకుండా, ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ప్రకటించకుండా రైతులను మోసం చేస్తోందన్నారు. గత ప్రభుత్వాన్ని బదులం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చూస్తుందని, రైతుల పంటలు ఎండిన రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పట్టించుకోవడం లేదన్నారు. అంతరం మాజి మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని 24 గంటల కరెంట్ ఇస్తామని సగం కరెంట్ కూడా రైతులకు ఇవ్వడం లేదని మండి పడ్డారు. రైతులకు పెట్టుబడి సాయం రూ. 15 వేలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. మండుటెండల్లో రైతులకు నీళ్లు తాపే సోయి కాంగ్రెస్ వారికి లేదని మిషన్ భగీరథ నీటిని గత ప్రభుత్వం అందించిందని దాన్ని కొనసాగించలేని స్థితిలో కాంగ్రెస్ దద్దమ్మలు ఉన్నారన్నారు. ఎంపీ ఎన్నికలకు ముందు అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు కోడ్ ను సాకుగా చూపిస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తప్పని సరిగా బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పై బురద జల్లడం మాని ఎన్నికల హామీలను నెరవేర్చే విధంగా పని చేయాలని సూచించారు. ఈ దీక్షలు ఆరంభం మాత్రమేనని మా పార్టీ ఉద్యమ పార్టీని అని మళ్లీ ఉద్యమ బాట పడుతామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి, మాజి ఎంపీపీ మంగలి బాల్ రాజ్, బ్యాగరి నర్సింహులు, దండు సత్యనారాయణ, మరియు నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకూడదు

- **క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలి**
- **నీటి ఎద్దడి ప్రాంతాలలో తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి**
- **జిల్లా ప్రత్యేక అధికారి రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ డైరెక్టర్, కార్యదర్శి శృతి ఓజా**

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 6(జనం సాక్షి):

వేసవిలో తాగునీటి సరఫరాలో జిల్లాలోని ఏ ఒక్క గ్రామం, పట్టణంలో సమస్య రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి (రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డ్ డైరెక్టర్ మరియు కార్యదర్శి) శృతి ఓజా అధికారులను ఆదేశించారు. వేసవి కాలంలో తాగు నీటి సమస్య రాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించగా నాగర్ కర్నూల్ జిల్లాకు శృతి ఓజా ఐఎఎస్ అధికారిని నియమించారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం ప్రత్యేక అధికారి శృతి ఓజా జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్‌తో కలిసి ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లతో వేసవి తాగు నీటి సరఫరా, సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో తాగునీటి డిమాండ్ ఎంత ఉంది, సప్లై ఎంత ఇస్తున్నాము అనే వివరాలను మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజనీరును ఆమె అడిగి తెలుసుకున్నారు. పైప్ లైన్ లీకేజీలు ఎక్కడ ఉండోద్దని, ఎస్‌డిఎఫ్. ద్వారా మిషన్ భగీరథ కొరకు మంజూరు అయిన పనులు యుద్ధప్రాతిపదికన రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ బోరు బావులు, చేతి పంపులు అన్ని మరమ్మతులు చేయించారా లేదా అని ఎంపీడీవో లను ప్రశ్నించారు. ఎక్కడైనా హ్యాబిటేశన్ లో మిషన్ భగీరథ నుంచి నీటి కొరత ఏర్పడితే వెంటనే స్థానికంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. తాగునీటి సరఫరా పర్యవేక్షణకై జిల్లా అధికారులను మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. మున్సిపల్ పట్టణాలలో కమిషనర్లు, గ్రామాలలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా పూర్తి స్థాయిలో నిర్ణీత పరిమాణంలో నీటి సరఫరా జరుగుతోందా లేదా అన్నది మండల అధికారులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులతో సరిచూసుకొని చర్యలు చేపడుతున్నామని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, మిషన్ భగీరథ ఈఈలు శ్రీధర్ రావు, సుధాకర్ సింగ్, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, 4 మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

గైర్హాజరైన పిఓ, ఏపిఓపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 06(జనం సాక్షి):

ఎన్నికల శిక్షణ తరగతులకు గైర్హాజరైన పిఓ, ఏపిఓలు 1773, ఇతర పోలింగ్ సిబ్బంది 2037 మంది మీద క్రిమినల్ కేసులు నమోదు చేయుటకు అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ ఆదేశాలు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల కోసం నియమింపబడిన పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు పోలింగ్ రోజున వారు చేయవలసిన విధులు, బాధ్యతల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఉండేందుకు నియోజకవర్గ స్థాయిలో శిక్షణ తరగతులకు హాజరు కావాలని జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 1, 2వ తేదీల్లో రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఈ రెండ్రోజుల పాటు శిక్షణకు గైర్హాజరు అయిన వారందరికీ శనివారం ఏప్రిల్ 6వ తేదీన తిరిగి శిక్షణ కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత నోడల్, సహాయ రిటర్నింగ్ అధికారులను అదేశించారు. అందుకు ఇంతకు ముందు శిక్షణ తరగతులకు గైర్హాజరైన వారికి 6వ తేదీన శిక్షణ తరగతులకు హాజరు కావాలని ఆదేశించినప్పటికీ కొందరు గైర్హాజరు కావడంతో జిల్లా ఎన్నికల అధికారి తీవ్రంగా పరిగణించి గైర్హాజరు అయిన పోలింగ్ ఏపిఓ ,పిఓ లు, ఇతర పోలింగ్ సిబ్బంది మీద క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు.

ఎయిర్ పోర్టు ప్రాంతాలలో పక్షుల సంచారంపై చర్యలు తీసుకోవాలి

- **ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ కమిటీ బృందం జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి**
- **గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి**

శంషాబాద్, ఏప్రిల్ 6 (జనం సాక్షి)

పక్షులు ఎగరడం వల్ల విమానాలకు తగిలి ప్రమాదం ఏర్పడుతుందని ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్‌కు ఎయిర్ ఫీల్డ్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ కమిటీ విజ్ఞప్తి చేసింది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం అడిషనల్ కలెక్టర్‌కు కమిటీ బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయం పరిసర గ్రామపంచాయతీలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కోళ్లు, మేకలు, గొర్రెలు, పశు సంబంధించిన మాంసం ఇతర వ్యర్థాలను పారబోయకొండ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పక్షుల జంతువుల వ్యర్థాల కారణంగా గ్రద్దలు ఇతర పక్షులు వాటిని ఆశించి పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ పక్షులు విమానాలకు తగిలితే ప్రమాదాల సంభవిస్తాయి. విమానాల సురక్షిత ప్రయాణం రక్షణ భద్రత విషయంలో సంబంధిత శంషాబాద్ మండల పంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయ పరిసర ప్రాంతాల్లో విమానాల భద్రత కారణాల వల్ల గద్దలు ఇతర పక్షుల సంచార నిషేధం ఉందన్నారు.

రైల్వే స్టేషన్లు ఆధునిక విమానాశ్రయాలు

మల్కాజ్గిరి బిజెపి అభ్యర్థి ఈటల

కాప్రా, ఏప్రిల్ 6 (జనం సాక్షి)

చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పారిశ్రామికవేత్తలతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అనంతరం మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌తో కలిసి చర్లపల్లి రైల్వే టర్మినల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో నరేంద్ర మోడీ హయామంలో రైల్వే స్టేషన్లు ఆధునిక విమానాశ్రయాల్లో తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు ఎం. లక్ష్మణ్ గౌడ్, డి నాదం, కొమ్ము నర్సింగరావు, చల్లా ప్రభాకర్, నాగమణి, పోతగాని గోపాల్ గౌడ్, రాంప్రదీప్, తాళ్ల ఆనంద్ గౌడ్, రేగొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతు కంట కన్నీరు..!

- **పార్లమెంట్ ఎన్నికలలో స్థానిక అభ్యర్థిని గెలిపించండి**
- **రైతు దీక్షలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఏ రైతును కదిలించిన కన్నీరు పెట్టుకుంటున్నారని, సాగునీరు లేక పంటలు ఎందుకు ఉన్నాయని, తాగునీరు లేక గొంతులు తడి ఆరిపోతున్నాయని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కొందరు బోర్లు వేసుకుంటుండగా, మరి కదరు ఇప్పటికే ట్యాంకర్ల ద్వారా నీటిని కొంటున్నారని తొమ్మిదేండ్లలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడు లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతుభరోసా పేరిట కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్కహామీని కూడా అధికారంలోకి వచ్చాక నిలబెట్టుకోలేకపోయిందని రైతుబంధు ఎక్కడ పోయిందని, 4000 పెన్షన్ ఏమైంది. ఆడబిడ్డ పెళ్లిళ్లకు లక్ష రూపాయలు తులం బంగారం ఏమైంది. దళిత బంధు ఏమైంది, కురుమ యాదవులకు గొర్రెల పంపిణీ ఏమైందని, అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తా బ్యాంకుకి వెళ్ళండి 2 లక్షలు తెచ్చుకోండని అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పారని, రైతులను మోసగించారని ఆయన విమర్శించారు. రైతుల కంట కన్నీరు కార్పించిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోతాయని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఏనాడు ఇబ్బంది పడలేదని , రైతులను అన్ని రకాలుగా ఆదుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, మహబూబ్ నగర్ ఎంపీపీ సుధా శ్రీ, హన్వాడ ఎంపీపీ బాలరాజు, మహబూబ్ నగర్ పట్టణ పార్టీ అధ్యక్షులు శివరాజ్, హన్వాడ మండల పార్టీ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, సీనియర్ నాయకులు ఆంజనేయులు, గోపాల్ యాదవ్, తాటి గణేష్, రవికిషన్, కృష్ణయ్య గౌడ్, వడ్ల శేఖర్, రమణ రెడ్డి, గిరిధర్ రెడ్డి, నవకాంత్, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, చిట్యాల సుధాకర్, జంబులయ్య, పాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
07 ఏప్రిల్ 2024

కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు దళిత ద్రోహుల పార్టీలు

- బిజెపితోనే వర్గీకరణ, అభివృద్ధి, దేశ భద్రత సాధ్యం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ
- అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేలా పార్లమెంటులో నా గొంతు వినిపిస్తా
- బిజెపి ఎంపి అభ్యర్థి భరత్ ప్రసాద్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 6(జనం సాక్షి):

దేశ భద్రత అభివృద్ధి అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపునకు జాతి బిడ్డలతో పాటు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని డికె ఆర్ ఫంక్షన్ హాల్‌లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు, బిజెపి పార్లమెంటు అభ్యర్థి భరత్ ప్రసాద్ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్ రావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రధానిగా నరేంద్ర మోడీ భిన్న వర్గాల ప్రజల ఆకాంక్షలను కాపాడుతూ ఎన్నో నిర్ణయాలను తీసుకొని దేశ ప్రతిష్టను పెంచడంతోపాటు కష్ట కాలంలో ప్రజలను ఆదుకున్నారని అన్నారు. ఒక ఉద్యమకారుడిగా తాను ఈ ప్రాంత ప్రజలను కోరేది ఏమిటంటే కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు దళిత ద్రోహుల పార్టీలని దళితుల ఓటు బ్యాంకుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ మాదిగలను మోసం చేసే విధంగా పార్లమెంటు ఎన్నికలలో ఒక్క స్థానాన్ని కూడా కేటాయించలేదని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ ప్రయోజనాలు వర్గీకరణ అభివృద్ధి కృషి చేస్తున్న బిజెపికి మాదిగ బిడ్డలు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంటు ఎంపిగా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో చేరిన అతనికి టికెట్టు కేటాయించకుండా ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కడియం శ్రీహరి కూతురికి టికెట్ కేటాయించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈ సమావేశంలో ఎంపీ రాములు బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ పార్టీ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ చారితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భారత్ ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల ఓట్లతో గద్దెనెక్కి రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మాదిగలను అనిచివేసేందుకు పార్లమెంటులో వర్గీకరణ బిల్లు అంశం ప్రస్తావ-నకు రాకుండా ఉండేందుకు కుట్రపూరితంగా ఒక్క స్థానాన్ని కూడా మాదిగలకు కేటాయించలేదని తీవ్రస్థాయిలో విరు చుకుపడ్డారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అఖం డ స్థాయిలో విజయం సాధించి వర్గీకరణకు చట్టబద్దత తీసుకువస్తామని అ న్నారు. జాతి కోసం పార్లమెంటులో పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రంలో అధికంగా ఉన్న మాదిగలకు ప్రాధాన్యతతో పాటు కులగణన చేసి అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించేలా పార్లమెంటులో తన గొంతు వినిపిస్తానని అన్నారు. ఈ సమావేశంలో ఎంపి పోతుగంటి రాములు, బిజెపి జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి, రాష్ట్ర కార్యదర్శి బుసిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంఆర్పీఎస్ జిల్లా కన్వీనర్ గూటం విజయ్, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలలను అన్ని మౌళిక వసతులతో తీర్చిదిద్దుకోవాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 06 (జనం సాక్షి)

పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగ పాఠశాలలను అన్ని మౌళిక వసతులతో చక్కగా తీర్చి దిద్దుకోవాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంపై కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ కమిటీ నిర్వర్తించాల్సిన బాధ్యతలను వివరించి చెప్పారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలలో ఉన్న పాఠశాలల్లో ఉన్న సమస్యలు గుర్తించి మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఏమైనా రిపేర్లు ఉంటే చేయించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెంచే విధంగా, బడి ఈడు పిల్లలు అందరూ బడిలో చదువుకొనే విధంగా, పిల్లలకు నాణ్యమైన వైద్య అందే విధంగా చూడాల్సిన బాధ్యత కమిటీ పైన ఉంటుందన్నారు. ఈ అవగాహన సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, రోడ్లు భవనాలు కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యా నాయక్, ఉప గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగేంద్ర, టిఎస్ ఐడిసి కార్యనిర్వహక ఇంజనీరు పూర్ణ చందర్, మండల అభివృద్ధి అధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఎపియం లు, విఒ అధ్యక్షులు, మెప్మా సభ్యులు, సిసిలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోండి

2 లక్షల రైతు రుణమాఫీ చేయాలి
కరెంటు లేదు, నీళ్లు లేవు. కన్నీళ్లే మిగిలాయి.
రైతు దీక్షలో మాజీ మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 06 (జనం సాక్షి)

రైతులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలను పూర్తిగా మర్చిపోయారని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని ప్రభుత్వమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చెయ్యాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు పరిహారం చెల్లించాలి అని ముద్దు ప్రభుత్వంకు నిద్ర లేపటానికి రైతు దీక్ష చేస్తున్నామన్నారు. రైతు సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా దీక్షలు నిర్వహించాలని బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధ్యక్షతన రైతు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నెరవేర్చని హామీలన్నీ ఇచ్చి అధికారంలోకి వచ్చి వంద రోజులు గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజు ల పాలనలో 200 పైగా రైతులు చనిపోయారని వారి కుటుంబాలను ఇప్పటివరకు ఏ ఒక్క మంత్రి పరామర్శించలేదని అన్నారు చనిపోయిన రైతుల కుటుంబాలకు 20 లక్షలు పరిహారం చెల్లించాలనీ, రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారు. మాట తప్పిన మీకు మళ్లీ మేనిఫెస్టో పెట్టే నైతిక అర్హత లేదు.రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుంది. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ పార్లమెంటు బి ఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, బుచ్చిరెడ్డి, జడ్పిటిసి కొండల్ రెడ్డి, నరహరి రెడ్డి రైతులు ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పుట్టపాక కే పట్టం..!

- చైర్మన్ బలపరీక్షలో నెగ్గిన కాంగ్రెస్
- చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కాంగ్రెస్ కైవసం
- బలపరీక్షలో 11 మంది కౌన్సిలర్లు గార్హాజర్

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 06(జనంసాక్షి)

వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. శనివారం వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఆర్డిఓ పద్మావతి వ్యవహరించారు. సమావేశానికి కాంగ్రెస్, బిఆర్ఎస్, తెలుగుదేశం పార్టీకి చెందిన మొత్తం 22 మంది కౌన్సిలర్ ల తో పాటు ఎక్స్ అఫీషియో ఓటు కలిగిన ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్ పుట్టపాక మహేష్ ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ కౌన్సిలర్ పాకనాటి కృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. రెండు పదవుల కోసం వీరు ఇద్దరే నామినేషన్లు దాఖలు చేయడం తో వారి ఎన్నిక ఏకగ్రీవం అయింది. మొత్తం 33 మంది కౌన్సిలర్లు ఉన్న మున్సిపల్ కౌన్సిల్లో బల నిరూపణ పరీక్షకు 11 మంది కౌన్సిలర్లు దుమ కొట్టారు. చైర్మన్ ఎన్నికకు 13వ వార్డ్ కౌన్సిలర్ పుట్టపాక మహేష్ నామినేషన్ ఏయగా కౌన్సిలర్ వెంకటేష్, సత్యం సాగర్ బలపరచగా మిగతా కౌన్సిలర్లు,సభ్యులు ఆమోదం తెలిపారు. వైస్ చైర్మన్ పదవికి 20వ కౌన్సిలర్ పాకనాటి కృష్ణ నామినేషన్ వేయగా కౌన్సిలర్ భువనేశ్వరి ప్రతిపాదించడం జరిగింది. మిగతా కౌన్సిలర్లు ఆమోదించడం జరిగింది. దీనితో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కొత్తగా ఎన్నికైన పుట్టపాక మహేష్, పాకనాటి కృష్ణ లచే రిటర్నింగ్ అధికారి పద్మావతి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నియామక పత్రాలు అందజేశారు. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో టిఆర్ఎస్ పార్టీ చెందిన కౌన్సిలర్లు, కాగితల లక్ష్మీనారాయణ, మహమ్మద్ సమ్మద్, ఉంగులం అలేఖ్య, భారతి, కంచరవి, పెండెం నాగన్న యాదవ్, గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, కామరున్ ఈసా బేగం తోపాటు, కాంగ్రెస్ పార్టీకి చెందిన, బి. రమాదేవి. బొడ్డుపల్లి పద్మ గైర్హాజరయ్యారు, కొత్తగా ఎన్నుకోబడిన చైర్మన్, వై చైర్మన్‌తో పాటు కౌన్సిలింగ్ సభ్యులను ఎమ్మెల్యే మెగా రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచ పేల్చి కొత్తగా ఎన్నుకోబడిన పూలమాలలతో నూతన సభ్యులను ఘనంగా సన్మానించి సంబరాలు జరుపుకున్నారు.

కనీస వేతనం అందేలా పని కల్పించాలి

కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

ఉపాధి హామీ కూలీలకు రోజువారి కనీస వేతనం వచ్చేలా పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఊట్కూరు మండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ7 ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా పని కల్పించి కూలీలను ఆదుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధి హామీ పనులను ప్రణాళిక ప్రకారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.పనులకు వచ్చే కూలీల పేర్లను మస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలని సూచించారు.రోజుకు ఎంత కూలీ పడుతుందని అక్కడ పనిచేస్తున్న కూలీలను అడిగి తెలుసుకున్నారు.గత వారం కిందట ఎంత పని చేశారని, ఎంత కూలీ పడిందని కూలీలను అడిగారు.ఉపాధి కూలీలకు పని చేసే చోటా త్రాగునీరు ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. వరి ధాన్యం నాణ్యతగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు అవగాహన కల్పించా లన్నారు. ఊట్కూర్ కు వెళ్లే దారిలో ఇరువైపుల గల రెండు రైస్ మిల్లులను కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కార్ రైతులను మోసం చేస్తోంది

- అన్నదాతల సంక్షేమం, ఇచ్చిన హామీలను మరిచారు
- ఎండిన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి
- రైతు దీక్ష కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

హుస్నాబాద్, ఏప్రిల్ 06(జనం సాక్షి)

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో రైతు దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. పంటలు ఎండుతున్నా, రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని, ఆరుగాలం శ్రమించిన కర్షకులను ఆదుకోవాలని అన్నారు.అబద్దాల పునాదుల మీద అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ రైతులను మోసం చేస్తోందని మండిపడ్డారు.అన్నదాతల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని ధ్వజమెత్తారు.రాజకీయం చేయడం తప్ప, రైతులకు అండగా నిలబడటంలో రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.పంట నష్టపోయిన రైతులను పొలాల్లోకి అధికారులు గానీ, మంత్రులు గానీ చూసిన పాపాన పోలేదని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ విమర్శించారు.ఈ సందర్భంగా రైతులు పండించిన ప్రతి క్వింటాలుకు రూ.500 బొనస్ ఇవ్వాలనీ, అదేవిధంగా ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. రైతులకు సంబంధించిన 2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలని,చనిపోయిన ప్రతీ రైతు కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రెషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

గద్వాల నడిగడ్డ, మార్చి 6 (జనం సాక్షి)

నీరు లేక ఎండిపోయిన పంట పొలాలకు ఎకరానికి నష్టపరిహారంగా 25 వేల రూపాయలు ఇవ్వాలనీ, ధాన్యము కొనుగోలుపై క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని, వీటితోపాటుగా వారంటీ గ్యారెంటీ లేని ఆరు గ్యారెంటీ పథకాలను కూడా అమలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చాలని, గద్వాల ఎమ్మెల్యే బండ్ల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో ఈ ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతులు సరైన వ్యవసాయం లేక పొలాలు పంటలు పండక పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేక రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనేవారు. పాలమూరు ప్రాంతం నుండి కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి ప్రాంతాలకు వెళ్లి జీవనోపాధి కోసం వెళ్లేవారు. అలాంటి పరిస్థితి మరొకసారి రాష్ట్రంలో మన ఉమ్మడి పాలమూరు జిల్లాలలో కనిపిస్తుంది ఈ 100 రోజుల కాంగ్రెస్ ప్రభుత్వంలోని పాలనలో మరొకసారి రైతులు ముంబై కర్ణాటక తమిళనాడు వంటి ప్రాంతాలకు మళ్ళీ వెళ్లే పరిస్థితి మరొకసారి వచ్చింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరైన సాగునీరు అందించి కరెంటు అందించి రైతుల లను ఇబ్బంది కాకుండా చేశామన్నారు. గద్వాల నియోజకవర్గంలో ఈ నెల 15వ తేదీ నాడు జల దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ గద్వాల నియోజకవర్గ రైతాంగం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై జలదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలి. బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ గారు బలపరిచిన అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి మీ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీలు విజయ్ రాజారెడ్డి, జెడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీలు సుదర్శన్ రెడ్డి రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్ నాగిరెడ్డి మురళి నరహరి శ్రీనివాసులు దౌలు, ఎంపీటీసీ దౌలన్న, మాజీ సర్పంచులు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, కెటి దొడ్డి పార్టీ అధ్యక్షులు ఉరుకుందు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, సత్య రెడ్డి విక్రమ్ సింహరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, చక్రధర్ రావు, హనుమంతు, రాధాకృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి, తూం కృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్, షుకర్, మాజీద్, అజయ్, వెంకటేశ్వర రెడ్డి, సాయి శ్యామ్ రెడ్డి, రామకృష్ణ శెట్టి, కృష్ణయ్య సార్, ధర్మా నాయుడు, రిజ్వాన్, భగీరథ వంశీ, మహబూబ్, నవీన్ రెడ్డి కురుమన్న, హరి ప్రసాద్ గౌడ్, ప్రభాకర్ గౌడ్ మోబీన్, నరేందర్ రెడ్డి, యుగంధర్ గడ్, బీచుపల్లి, నీలేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, రమేష్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి శ్యామ్, సీతా రాములు, జానకీ రాములు, మధు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల నడిగడ్డ మార్చి 6 జనం సాక్షి

జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా మందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తో కలిసి ప్రస్తుత పరిస్థితిలో త్రాగునీటి సరఫరా అంశంపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గత వారం జరిగిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాల పట్ల చేపట్టిన పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వచ్చే రెండు నెలల్లో ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు అందరూ ప్రతిరోజు నాలుగు గ్రామాలను సందర్శించి ఎల్లో జోన్, ఆరెంజ్ జోన్ వివరాలను అందజేయలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా గ్రామాలలో ప్రత్యమ్నయ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట చేతి పంపులు బోరు మోటార్లు, పైప్ లైన్ ల మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను సక్రమంగా నిర్వహించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని నీటి వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని వచ్చే రెండు నెలలు ప్రజలకు ఎలాంటి నీటి సమస్యలు తరతకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, జెడ్పి సీఈవో కాంతమ్మ, డిఆర్డిఓ నర్సింగరావు, డిపిఓ వెంకట్ రెడ్డి, ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, మిషన్ భగీరథ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 06 (జనంసాక్షి)

అబద్ధపు ఆరు గ్యారంటీల కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణంలోని శ్రీ లక్ష్మి కృష్ణ గార్డెన్స్‌లో భారతీయ జనతా మహిళా మోర్చా వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సదస్సును జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి మాట్లాడుతూ నవంబర్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 6 గ్యారంటీల పేరుతో మహిళలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాలుగు నెలలు అవుతున్న ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయలేదని ఎన్నికల కోడ్ చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలను గాలికి వదిలేసి ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిదులను చేర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టిందని, కాళేశ్వరం పైన త్రిసభ్య కమిటీ అతీగతీలేదని, ఫోన్ టాపింగ్ వ్యవహారంలో తూతూ మంత్రంగా అధికారులను బలిజేసే కుట్ర సాగుతుందని, నాణానికి బొమ్మ బొరుసు లాగా బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ఒకటేనని దమ్ముంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం, ఫోన్ టాపింగ్‌పై సిబిఐ విచారణ కోరాలని సవాల్ విసిరారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించేలా ప్రతి కార్యకర్త నాయకుడు రాబోయే 38 రోజులు కార్య క్షేత్రంలో అహర్నిశలు శ్రమించాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల సుధా, రాష్ట్ర సహకోశాధికారి ఎన్ జ్యోతి రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ, మాజీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వారణాసి కల్పన, మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ, జిల్లా నాయకురాలు రాధమ్మ, సూగురు లక్ష్మి, సరోజ కవిత, అరుణ స్వాతి, ఉపాధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, అధికార ప్రతినిధి పెద్దిరాజు, యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రామలింగం

మక్తల్ ఏప్రిల్ 06 (జనం సాక్షి)

పాలమూరు పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో అత్యధికంగా యువతని ఉందని పాలమూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి రుద్ర సముద్రం రామలింగం అన్నారు. 7 నియోజకవర్గాలలో యువతను పూర్తిగా మర్చిపోయిన రెండు జాతీయ పార్టీలు ఈరోజు లోక్‌సభ ఎలక్షన్లు ఉన్నాయని చెప్పి అటు బీజేపీ ఇటు కాంగ్రెస్ రెండు కూడా మాయమాటలు చెప్పి యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని ఆగ్రహ వ్యక్తం చేశారు. నిజంగా యువతపై కేంద్రానికి రాష్ట్రానికి చిత్తశుద్ధి ఉంటే పాలమూరు జిల్లాకు సంబంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు కాబట్టి జీవోలు తీయడం జీవోలు ఇవ్వడం చాలా సులువు దానికి ఇక్కడ పాలమూరు పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న వంశీచందర్ రెడ్డి అనుకుంటే 7 నియోజకవర్గాల్లో యువత కోసం ఒకొక్క నియోజకవర్గానికి 50 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా ఉందని అన్నారు. నిజంగా యువతపై చిత్తశుద్ధి ఉంటే ఈ పని చల్లా వంశీధర్ రెడ్డి చేస్తారా ??అని అన్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేస్తున్న శ్రీమతి అరుణమ్మ ప్రభుత్వం కేంద్రంలో ఉంది మరి ప్రతి నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. కాబట్టి ఏడు నియోజకవర్గాల్లో ఉన్నటువంటి యువత మొత్తం కూడా ఒక్కసారి ఆలోచించండి మీరు వేసే ఓటు ఎంత విలువైందో వాళ్ళిద్దరిలో ఎవరు గెలిచినా ఈ ప్రాంతం

మహిళా స్వరాజ్య

తెలంగాణ

ఆదివారం
7 ఏప్రిల్ 2024

జనంసాక్షి
www.janamsakshi.org

గడపీలకవతల

"స్వీటీ ఆకలేస్తోందా అమ్మా... జస్ట్ ఫీజు కట్టేసి వచ్చి క్యాంటిన్‌కి తీసికెళ్తాను" అంటూ బాగ్‌లోంచి ఒక స్నిక్కర్ చాకోలెట్ తీసి కూతురు చేతికిచ్చి హడావిడిగా ఆఫీస్ రూం కొచ్చాను.

నా వొంతు రాగానే కాయితాలు అందించి, "మేడమ్ ఫీజంతా ఒక్కసారే కట్టాలా, ఇప్పుడు అడ్మిషన్ ఫీ కట్టేసి, జీతాలు పడ్డాక మిగతాది..." మొహమాటంగా ఆగాను.ల

తెలిసిన గొంతులా అనిపించి తలెత్తిన యుడిసి శేషారత్నం "ఎవరూ?? మీరు? విజయలక్ష్మి..??"

"నేనే శేషు, విజయనే" అన్నాను ఉద్విగ్నంగా "ఓ మైగాడ్! ఓ మైగాడ్! కలా వైష్ణవ మాయా! నువ్వేనా? ఎంత మారిపోయావే ఎన్నేళ్ళయిందే చూసి" అంటూ సీట్లోంచి లేచి ముందుకు వొంగి నా చేతులు అందుకుంది. "ముందు అడ్మిషన్ ఫీజు వరకూ కట్టు, తర్వాత ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతాను." "సరే ఫీజు కట్టించుకో, నా కూతురు 'చినుకు'ని 8వ తరగతిలో జేర్చడానికి వచ్చాను" అన్నాను. రిసీట్ రాస్తూ నవ్వుతూ "భలే పేరే పెట్టావు అందుకే నిన్ను కృష్ణశాస్త్రి చెల్లివనే వాళ్ళం" రిసీట్ అందించింది. "తూచ్. ఇప్పుడు మారిపోయాను. ఇప్పుడు... చెరబండరాజు చెల్లెల్ని శ్రీశ్రీకి వారసురాల్ని" అన్నాను నవ్వుకుంటూ. ఇద్దరం బైటకి నడిచాం. దూరం నుంచి సంతోషంగా నవ్వుకుంటూ వొస్తున్న నన్నూ పక్కనే ఇంకో ఆంటీనీ చూస్తూ స్వీటీ లేచి మా వైపు నాలుగడుగులేసింది.

"ఇది నా కూతురు చినుకు" నేను మాత్రం స్వీట్ అని పిలుచుకుంటాను" అన్నాను మురిపంగా. మా స్వీట్ వైపు తిరిగి "ఇదినా క్లాస్‌మేట్, బెంచ్‌మేట్స్ బాచ్‌మేట్, లంచ్‌మేటు శేషు... ది గ్రేట్ శేషారత్నం" అని పరిచయం చేశాను. మాట్లాడుకుంటూ ముగ్గురం క్యాంటిన్‌లోకి దారి తీశాం.

"పరమేశ్వరీ నా క్లాస్‌మేట్‌ని తీసుకొచ్చా, నీ దోశలు రుచి చూపిద్దామని" అంటూ క్యాంటిన్ ఆవిడకి ఒకకేక వేసి "ఒక కారం దోశ, రెండు ఆనియన్, ఆ లోగా రెండు చాయ్‌లు, ఒక హార్లిక్స్" హడావిడి చేసింది శేషు. నా కళ్ళముందు ఎన్నో సంఘటనల జ్ఞాపకాలు వెల్లువెత్తి ఉక్కిరి బిక్కిరి చేశాయి... ఎంత గతం, ఎన్ని కష్టాలు, ఎన్ని కన్నీళ్ళు, ఎంత మానసిక ఘర్షణ. ఎన్ని అనుభవాలు! వసంత్‌ని ఎంత ప్రేమించాను! ఎంత సాహసంగా పెళ్ళాడాం. ఎన్ని అవమానాలు, అయినా అదంతా చరిత్ర. తలవిదిలించుకున్నాను. ఆనాటి తన ఊపిరాడనివ్వని స్థితి గురించి చెప్పాలా? ఇవాల్టి స్వేచ్ఛాయత జీవితంలో తనతో పాటు తన కూతురికి ఎగరడం నేర్పుతున్న తీరు చెప్పాలా? ఒక్క నిముషం గతంలో కూరుకుపోతున్న ఆలోచనలని చీల్చుకుని తలెత్తాను. ఆకలి మీదుందేమో స్వీటీ హార్లిక్స్ తాగుతోంది. శేషు మెల్లగా టీ ఊదుకుని తాగుతూ నన్నే చూస్తోంది.

"మనం కలిసి పదిహేనేళ్ళయింది శేషు" అన్నాను కన్నీటి తడి కనిపించకుండా టీ కప్పు చేతిలోకి తీసుకుని.

మెల్లగా నా చేతిని తన రెండు చేతులతో పట్టుకుని, "ఊ చెప్పు. అసలేం జరిగింది. వసంత్‌తో ఎలా ఇలా... నమ్మలేక పోతున్నాను. అయినా నీ బాధని తిరగ తోడడమే అయితే ఒద్దు విజ్జి కష్ట పెట్టుకోకు" ఆర్ద్రంగా అంది శేషు.

"ఇన్ని బాధల్లో నేనెప్పుడూ గుర్తు రాలేదా" మళ్ళీ తనే నిష్ఠురంగా. "మా ప్రేమకి సాక్షివి మా పెళ్ళికి పెద్దవి నీకు కాక ఎవరికి చెప్తాను శేషు! ఇక బాధంటావా అది జీవితాంతం తప్పదని తెలిసినా అంతకు మించిన హ్యూమిలి యేషన్ ఎదురైతేనే కదా ఇలాంటి నిర్ణయాని కొచ్చాను...

"న్నీకు తెలీనిది కాదు. నేనొక దళితనై వుండి బ్రాహ్మడైనా వసంత్‌ని "కోరి పెళ్లి చేసుకోడం వెనుక అతని సంసిద్ధత, సహేతుకత, విప్లవాత్మకమైన అలోచనలు చూసి గొప్ప నమ్మకం కలిగింది. సమాజంలో ఎదురైన అవమానాలు నా జీవితంలో ఎదురవవనే నమ్మకం కలిగి పెళ్ళి చేసుకున్నాను. అడుగు ముందుకేసినప్పుడు మన మిత్రులు, సార్లు అంతా నిలబడి పెళ్ళి చేశారు. వాళ్ళ తల్లిదండ్రులసలు ససేమిరా అన్నారు. మా అమ్మానాన్న "పెద్దోళ్ళతో యవారం. ఈడుంటే మీకు ప్రమాదం ఆడే జాగ్రత్తగా ఉండండి" అనేశారు. అలా ఇద్దరం బైటికి రావడం నీకు తెలుసు. తర్వాత వాళ్ళిళ్ళల్లో వీళ్ళిళ్ళల్లో తలదాచు కున్నాం. సునందా మేడం మోరల్ సపోర్ట్ ఇస్తూ తనింట్లో రెండు గదులు బాడుగ కని ఇచ్చి ఆదుకున్నారు. అత్యవసర వస్తువులన్నీ అవిడే సమకూర్చారు. పెళ్ళినాటికి పరీక్షలయిపోబట్టి ఎలాగో గ్రాడ్యుయేట్లుగా బైటపడ్డాం. నేను చదివిన కాన్వెంటుకెళ్ళి బతిమాలుకుని చిన్న ఉద్యోగం సంపాదించుకున్నాను. వసంత్ కూడా మేడమ్‌కి తెలిసిన ఒక గార్మెంట్స్ షాప్‌లో సేల్స్ బోయ్‌గా జేరాడు. మేడమ్ ప్రోత్సాహంతో నేను దూర విద్యలో వి.ఎడ్‌లో జేరాను. వసంత్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యేవాడు. ఒక గాడిలో పడిసాగుతున్న క్రమంలో ఆరునెలల తర్వాత వాళ్ళమ్మగారు వచ్చారు. వసంత్‌ని పట్టుకుని దుఃఖంతో ముద్ద అయిపోయి ఏడుస్తున్న తీరుకి కదిలిపోయాను.

"చుట్టాలలో పక్కాలలో తలవాంపులు. బంధువులంతా మమ్మల్ని వెలివేస్తే వేశారు గాని నన్నేం చెయ్యాలనుకున్నావురా బిడ్డా నిన్ను కళ్ళతో చూసుకోకుండా ఎలా బతికేదిరా" అని బావురుమంది. వసంత్‌ని తల్లిదండ్రులకి దూరం చేశానే అన్న గిల్టి ఫీలింగ్ లోంచి కాస్త తేరుకుని లోపలకొచ్చి ముగ్గురికీ వంటొండి "అన్నం వొడ్డించేస్తానురండి" అని పిలిచాను.

"శనివారం కదా! అన్నం తినను పళ్ళు చాల్లేమ్మా" అంటూ తనతో తెచ్చిన అరటి పళ్ళు రెండుంచుకుని మిగిలినవి వసంత్ వైపు జరిపారు. "రేపుదయం దీపారాధన చేసుకుని వెళ్తాను. ఆరుగంటల బస్సెక్కించెయ్ రా" అంటున్నారు శాంతమ్మ.

ఉదయం లేచే సరికి ఆమె వెళ్ళిపోయారు. వసంత్ తీసికెళ్ళాడు. మరో ఆర్నెల్లు మరే సమస్యా లేకుండా గడిచిపోయాయి. వసంత్ ప్రేమ ముందు మరేది సమస్య అనిపించలేదు. సంక్రాంతి పండక్కి వాళ్ళ ఊరికి వెళ్ళాం. అంతా ఆదరంగా మాట్లాడుతు న్నట్లే ఉన్నా ఏదో తేడా. అతిమర్యాదలు లాగ అనిపించేది.

ఏ పని చెయ్యనివ్వటం లేదు. పోనీ కూరలైనా తరుగుదామని వంట గదిలోకొస్తోంటే "వొద్దొద్దు నే చేస్తాను. హాల్లో కూర్చో కాఫీ పంపిస్తాను" అన్నారు. పది నిముషాల్లో వసంత్‌ని పిలిచి రెండు కాఫీ గ్లాసులతని చేతికి ఇస్తూ "నాన్న పూజ అయ్యే దాకా ఆ మహాతల్లిని గడపలకవతల ఉండమనరా, ఇల్లంతా తిరక్క" అని పెద్ద గొంతుతో చెప్తున్నారు.

"సరే సరేలేమ్మా కాస్త మెల్లగా మాట్లాడు వింటే విజ్జి బాధ పడుతుంది" అన్నాడు వసంత్. తనకది మొదట్ చెంపపెట్టు. తాను అదిరి పడ్డది. 'ఆ రోజు అవిడ నేను వండాననే అన్నం తినలేదా! అవమానంతో ముఖం ఎర్రబడిపోయింది.

అసలిలాంటి పరిస్థితి అస్సలూహించలేదు. తను వింటుందనే తప్ప వసంత్ కేమీ బాధ లేదా. వాళ్ళని పట్టించుకోకు వాళ్ళంతే అంటాడా. ఇక తాను అక్కడ ఉండలేక ఒంటరిగా తిరిగి వచ్చేసింది. తిన్నగా సునందా మేడమ్ వాళ్ళింటికి వెళ్లి గుండె బరువు తగ్గేదాకా ఏడ్చి మేడమ్‌తో పంచుకునేదాక తేలిక పడలేదు. మేడమ్ చాలా నచ్చ చెప్పి

రేపటి సంచికలో

శనివారం తరువాయి

అంబేడ్కర్ ఉద్యమంలో మహిళలు

బాలికల పాఠశాల విద్య, శారీరక విద్య గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ, అంటరానివారి విద్యా సంస్థలకు ప్రభుత్వ సహాయం అందించాలని విలువునిచ్చారు. 1934 మార్చి 28న మలాపూర్‌లో జరిగిన మహిళా సదస్సులో ఇలాంటి తీర్మానాలు ఆమోదించారు. మహిళ ల పరిస్థితిని మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో అంబేడ్కర్ జయంతి సందర్భంగా నాగపూర్‌లో మహిళా సంఘాన్ని ఏర్పాటు చేశారు. సభలు, సదస్సులలో ప్రసంగాలు చేయడం, తీర్మానాలు చేయడం మొదలైన వాటి ద్వారా ప్రజలకు అవగాహన పెంచడానికి మహిళలు కృషి చేశారు. 1936 ఏప్రిల్ 15న జల్గావ్ జిల్లా మన్మాడ్‌లో శ్రీమతి గంగూబాయి బందుజీ గంగుర్దే అధ్యక్షతన ఇదే విధమైన మరొక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీమతి గంగుర్దే హిందూ మతంలో అంతర్లీనంగా ఉన్న అసమానతలను వివరంగా విశ్లేషించారు. 1938 జనవరి 1న నాగపూర్లోని ధరంపేటలో అంటరాని మహిళల సమావేశం జరిగింది. అంతకుముందు డిసెంబరులో జరిగిన అఖిల భారత మహిళా సదస్సులో జైబాయి చౌదరి వంటి హిందూ మహిళలు దళిత మహిళలకు భోజన సమయంలో ప్రత్యేక సీట్లు ఏర్పాటు చేసి అవమానించారు.

హిందూ మహిళల "అవమానకరమైన, హేయమైన ప్రవర్తనను" అంజనీబాయి దేశ్‌భ్రాతార్, సఖూబాయి మేషష్షామ్ ఖండించారు. మహిళలు ఆత్మగౌరవంతో, స్వావలంబనతో ఉండాలని సూచించారు. అలాగే ఈ సమావేశంలో 'రమాబాయి అంబేడ్కర్ మహిళా సంఘాన్ని స్థాపించారు. ఈ సంఘం మహిళల కోసం రాత్రి పాఠశాలను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.

దీని తర్వాత సులోచనాబాయి దొంగారే అధ్యక్షతన 1940 ఏప్రిల్ 20నాడు ఉమేడ్ తాలూకా మహిళా సదస్సు జరిగింది. ప్రావిన్షియల్ అసెంబ్లీలలో అంటరాని మహిళలకు రిజర్వేషన్ సీట్లు ఉండాలని, అంటరాని మహిళలు తాలూకా అంతటా సమతా సైనిక్ దళ్ శాఖలను ప్రారంభించాలని ఈ సదస్సులో తీర్మానించారు.

మహాద్ సత్యాగ్రహం సమయంలో సమతా సైనిక్ దళ్‌ను స్థాపించారు. మొదట దీనిని "డాక్టర్ అంబేడ్క్ర్ సేవాదళ్" అని పిలిచేవారు. 1931 ఏప్రిల్ 2వ తేదీన డా. అంబేడ్కర్ అధ్యక్షతన దామోదర్ హాలులో జరిగిన సమావేశంలో పేరు 'సమాజ్ సమతా దళ్‌గా' మార్చారు. తరువాతి కాలంలో అది 'సమతా సైనిక్ దళ్‌గా ప్రాచుర్యం పొందింది. పైన పేర్కొన్నవి కాకుండా, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ద్వారా మహారాష్ట్ర అంతటా ప్రత్యేక మహిళా సమావేశాలు నిర్వహించారు.

సాంస్కృతిక జీవనం :

అంటరాని వారు అని ఎవరి మొహం మీదా రాసి ఉండదనీ "అంటరాని వారు" అని తెలియజేసే అన్ని చిహ్నాలను తొలగించు కోవాలని అంబేడ్కర్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు చీర కట్టుకొనే పద్ధతి మార్చుకొని సవర్ణ హిందువులు ధరించే పద్ధతిలోనే వాటిని ధరించాలని, చవకరకం లోహంతో తయారు చేసే 'కత్తిల్ గాజులు' తీసెయ్యాలని పిలుపునిచ్చారు. "వీటిని ధరించడం వల్ల మీ భర్తల జీవితాలు పొడిగించబడేదేమీ ఉండదు లేదా మీరు అందంగా కనిపించేదేమీ ఉండదు. దాని బదులు పరిశుభ్రమైన బట్టలు ధరించండి. "వ్యక్తిగత శుభ్రత పాటించండి" అని పిలుపునిచ్చారు. అంతే కాదు నిజంగా తన మాటలు వాళ్ళు ఆచరించడానికి తయారుగా ఉంటే ఆ సమావేశం ముగిసే లోపు అంటే మరుసటి రోజున అందరూ ఇతర సవర్ణ స్త్రీల లాగానే చీరలు ధరించి సదస్సుకు హాజరు కావాలని చెప్పారు. మరుసటి రోజు ఆ మహిళ లంతా తమ పాత పద్ధతిని మార్చుకొని ఇతర అగ్రకుల స్త్రీల లాగానే చీరలు ధరించి హాజరయ్యారు. చచ్చిన గొడ్డు మాంసం తినడం మానెయ్యలని పిలుపునిచ్చినపుడు కూడా స్త్రీల పైననే తన భరోసా అంతా ప్రకటించారు. "మీ భర్తలు చచ్చిన గొడ్డు మాంసం ఇంటికి తీసుకురాడానికి వీలు లేదని పట్టుపట్టంది. నా ఇంట్లో ఇది నేను జరగనివ్వను అని గట్టిగా చెప్పండి" అని స్త్రీలను కోరారు. కొన్ని విషయాల గురించి ఆయన నొక్కి చెప్పారు. "ఆడపిల్లలకి, మగపిల్లలకీ చిన్నప్పుడే పెళ్ళిళ్ళు కుదర్చకండి. ముందు వాళ్ళని ఆర్థికంగా స్వతంత్రులు కానివ్వండి. ఎక్కువ మంది పిల్లలు ఉండడం వల్లే వచ్చే అనర్థాల గురించి వివరించండి. పెళ్ళి అనేది ఒక ఆడపిల్ల ఎదుగుదలకి అడ్డంకి. ఆమెపై పెళ్ళిని రుద్దకండి. పెళ్లి తరవాత ఆమె తన భర్తకి స్నేహితురాలిగా, సమాన హక్కులున్న ఇల్లాలిగా ఉండాలి. ఆమె తన భర్తకు బానిసగా మారకూడదు". దళిత మహిళలపై ఈ మాటలు గాఢమైన ప్రభావం వేశాయి. వారి జీవన విధానాన్ని సమూలంగా మార్చివేశాయి.



రాజకీయ హక్కుల స్పృహ :

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించక ముందు, సర్ స్టాఫోర్ట్ క్రిప్స్ నేతృత్వంలోని ప్రతినిధుల కమిటీ వివిధ రాజకీయ పార్టీల నాయకులను కలవడానికి దేశంలో పర్యటించింది. 1942 మార్చి 30న క్రిప్స్ కమిటీ అంబేడ్కర్‌తో చర్చలు జరిపింది. ఆ సమావేశంలో అంబేడ్కర్, అంటరానివారి అనుమతి లేకుండా వారిపై ఏదైనా రాజ్యాంగాన్ని విధించినట్లయితే, అది ద్రోహంగా పరిగణించబడుతుందని స్పష్టంగా ప్రకటించారు. అదే సమావేశంలో, క్రిప్స్ అంబేడ్కర్‌ను తాను అంటరాని వారికి ప్రాతినిధ్యం వహిస్తున్నారా, లేక కార్మికులకా అని అడిగాడు. ఈ ప్రశ్న బాబాసాహెబ్ అంటరానివారికి వారి స్వంత రాజకీయ సంస్థను కలిగి ఉండాలని ఆలోచించేలా చేసింది. ఆయన వెంటనే షెడ్యూల్డ్ కులాల సమాఖ్యను స్థాపించాలని నిర్ణయించుకున్నారు.

తదనుగుణంగా 1942 జూలై 18, 19, 20 తేదీల్లో నాగపూర్‌లోని మోహన్ పార్క్‌లో అఖిల భారత అణగారిన తరగతుల కాంగ్రెస్‌ను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరు కానున్నందున, స్వతంత్ర మహిళా సదస్సును నిర్వహించాలని నిర్ణయించారు. దీనికి సన్నాహకంగా, నాగపూర్లోని అఖిల భారత దళిత మహిళా కాన్ఫరెన్స్ ఎన్నికలు 1942 జూలైలో ఇండిపెండెంట్ లేబర్ పార్టీ కార్యాలయంలో జరిగాయి. కార్యవర్గాన్ని ఎన్నుకుని స్వాగత కమిటీని ఏర్పాటు చేశారు.

అఖిల భారత దళిత మహిళా పరిషత్ 1942 జూలై 20న జరిగింది. విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల నుండి మాత్రమే కాకుండా భారతదేశం నలుమూలల నుండి మహిళా ప్రతినిధులు వచ్చారు. మొత్తం 25,000 మంది మహిళలు మహాసభకు హాజరయ్యారు.

ఈ మహా సభలో కొన్ని కీలక తీర్మానాలను ఆమోదించారు. బాబాసాహెబ్ అంబేడ్కర్, అతని మహిళా అనుచరుల అభిప్రాయాలు ఎంత ప్రగతిశీలంగా ఉన్నాయో ఈ మహాసభలో ఆమోదించిన తీర్మానాలను బట్టి స్పష్టమవుతోంది. భార్యాభర్తలకు విడాకుల హక్కును కల్పించే చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని, బహుభార్యత్వాన్ని చట్టపరంగా నిషేధించాలని ఈ మహాసభ దూరదృష్టితో కూడిన డిమాండ్ చేసింది. కార్మికులకు, శ్రామిక మహిళలకు 21 రోజుల క్యాజువల్ లీవ్, ఒక నెల ప్రివిలేజ్ లీవ్, గాయపడితే నష్టపరిహారం ఇవ్వాలని, 20 ఏళ్ల సర్వీసు తర్వాత నెలకు కనీసం రూ.15 పింఛన్ చెల్లించాలని కార్మిక శాఖ మంత్రి ద్వారా వైస్రాయ్‌కు విజ్ఞప్తి పంపారు. తర్వాత అంబేడ్కర్ కార్మిక మంత్రి అయ్యాక ఈ డిమాండ్లను చట్టబద్ధంగా అమలు చేశారు. మిల్లులలో మహిళా కార్మికులపై సూపర్‌వైజర్లుగా మహిళలను మాత్రమే నియమించాలని మరో తీర్మానంలో డిమాండ్ చేశారు. ఈ మహిళా సదస్సులో ఆమోదం పొందిన ఇతర తీర్మానాలు ఏమిటంటే, మహిళా విద్యను ప్రోత్సహించడానికి ప్రాంతీయ ప్రభుత్వాలు జిల్లా కేంద్రాలలో 100 మహిళా హాస్టళ్లను ప్రభుత్వ ఖర్చుతో నిర్మించాలి, అంటరాని బాలికలకు మాధ్యమిక, ఉన్నత మాధ్యమిక పాఠశాలలకు ఉపకారవేతనాలు ఇవ్వాలి, ప్రాథమిక విద్యను తప్పనిసరి చేయాలి.

మహిళలు ఆమోదించిన తీర్మానాల్లోని ఇటువంటి అపూర్వమైన విషయాలు, వారు పెద్ద సంఖ్యలో హాజరు కావడం బాబాసాహెబ్‌ను చాలా సంతోషపరిచింది. ఈ సమావేశంలో విద్యావంతులు, నిబద్ధత, చైతన్యం ఉన్న మహిళలు తమ అభిప్రాయాలను స్పష్టంగా, ఆత్మ విశ్వాసంతో వ్యక్తం చేయడం చూసి ఆయన చాలా సంతోషించారు. ఈ సందర్భంగా బాబా సాహెబ్ హాజరైన మహిళలందరినీ కొనియాడుతూ వారిని ప్రోత్సహిస్తూ ప్రసంగించారు. "మహిళలు చైతన్యం కలిగి ఉంటే వారు అంటరాని సమాజంలో చాలా గొప్ప పురోగతిని తీసుకు రాగలరని నాకు తెలుసు. స్త్రీలకు ఒక సంఘటిత సంస్థ ఉండాలని నేను నమ్ముతాను. సమాజంలోని దుర్గుణాలను

రేపటి సంచికలో

పేదల గుడిసెలను ధ్వంసం చేయడం అప్రజాస్వామికం

వరంగల్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) : నగరంలో పైడిపల్లి- కొత్తపేట శివారులో గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న 1200 పేదల గుడిసెల మీద నిన్న రాత్రంతా పోలీసులు విధ్వంసం సృష్టించారు. స్టాలిన్ నగర్‌గా పేరుపెట్టుకున్న ఆ ప్రాంతం మొత్తాన్ని ధ్వంసం చేసారు. పేదలకు ఇండ్ల పట్టాలు ఇస్తామని, ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి రు.5లక్షలు సహాయం చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ భూముల్లో ఇండ్లు వేసుకుని జీవిస్తున్న ఈ పేదలకు పట్టాలు ఇవ్వవచ్చు. ఇండ్లు కట్టుకోవడానికి సహాయం చేయవచ్చు. కానీ ప్రభుత్వం అందుకు భిన్నంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నది. ఈ ధోరణిని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

పేదలు గుడిసెలు వేసుకున్నందుకు స్థానిక రైతులకు కూడా కొంత సౌభ్యం ఏర్పడింది. పక్కనున్న వ్యవసాయ మార్కెట్‌లో కూడా కొన్ని సౌకర్యాలు ఏర్పడ్డాయి. ఇలాంటి పరిస్తితుల్లో స్థానిక గ్రామీణ ప్రజలు, ఈ గుడిసె వాసులు పరస్పరం సహకరించుకుంటూ సంతోషంగా వున్న సమయంలో ఉన్నట్టుండి పోలీసులు విరుచుకుపడ్డారు. సీపీఐ(ఎం) నాయకుడు బషీర్‌ను అరెస్టు చేసారు. ఇతర నాయకుల కోసం ఇప్పుడు వెతుకుతున్నారు. ఇంతకంటే అన్యాయం ఏముంటది?

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యం పునరుద్ధరించ బడిందని ప్రకటించారు. కానీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మహబూబాబాద్‌లో గుడిసెలు కూల్చివేశారు. ఆ తర్వాత హన్మకొండలో ఒక కేంద్రంలో, జగిత్యాల, కోరుట్లలో గుడిసెలు ధ్వంసం చేసారు. జగిత్యాల, కోరుట్లలో గుడిసెలు ధ్వంసం చేసేటప్పుడు 307 సెక్షన్ కింద కూడా కేసులు పెట్టి 33 రోజులు జైలులో పెట్టారు. తర్వాత బచ్చన్నపేటలో గుడిసెలు ధ్వంసం చేసి, ఇప్పుడు మళ్ళీ వరంగల్‌లోని స్టాలిన్‌నగర్‌లో గుడిసెలను ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య పునరుద్ధరణ అనిపించుకోదు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి, ఇండ్లు కట్టుకోవడం కోసం ప్రతి కుటుంబానికి రు.5లక్షల రూపాయలు సహాయం చేయాలని, అక్రమంగా అరెస్టు చేసిన బషీర్‌ను తక్షణం విడుదల చేయాలని, గుడిసెవాసులపై కేసులు పెట్టొద్దని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

సర్వేనబర్ 315లో ప్రభుత్వ స్థలములో వెలుస్తున్న అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది

నిర్లక్ష్యానికి మారుపేరు మల్కాజిగిరి

తహసిల్దార్ కార్యాలయం

- ప్రభుత్వ స్థలాలను కాపాడలేని ఎమ్మార్వో
- కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు క్యూ
- ప్రైవేట్ వ్యక్తుల చేతిలో రికార్డు రూమ్

రికార్డు రూమ్‌లో ప్రైవేటు వ్యక్తి

మల్కాజిగిరి, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :

నిర్లక్ష్యానికి మారుపేరుగా మల్కాజిగిరి తహసిల్దార్ కార్యాలయం మారింది. అధికారుల నిర్లక్ష్యానికి అమాయక ప్రజలు కార్యాలయం చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారు.ఇక్కడి అధికారుల వ్యవహార శైలి చూసి స్థానికులు కార్యాలయానికి రావడానికి ఇబ్బంది పడుతున్నారు, ఏదైనా ప్రశ్న అడిగితే సమాధానం చెప్పలేక,ప్రజలకు అందుబాటులో ఉండక ఇక్కడి తహసిల్దార్ ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్నాడు.ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతు న్నాయని పత్రికలలో వార్తలు వచ్చిన,స్థానికులు ఫిర్యాదు చేసిన అటువైపు కన్నెత్తి చూడని అధికారి ఎమ్మార్వో అని ఇటువంటి అధికాని మల్కాజిగిరి లో ఎప్పుడు చూడలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కార్యాలయంలో చిన్న పనికి కూడా లంచం ఆశిస్తూ కొన్ని రోజులలో కావాల్సిన పనిని కావాలనే నెలలు పెండింగ్ పెడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.రికార్డు రూమును సైతం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారు. వేసవిలో భూగర్భ జలాలు అడుగంటి బోరుబావులలో నీళ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుంటే, నిబంధనలకు విరుద్ధంగా ఆరున్నర అంగుళాల బోర్లు తవ్వుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేసిన కిందిస్థాయి సిబ్బంది బోర్ల దగ్గరికి వెళ్లి లంచం తీసుకొని చూసి చూడనట్లు వివరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వినాయక నగర్ లోని 315 సర్వే నెంబర్ ప్రభుత్వ స్థలము లో జరుగుతున్న అక్రమ నిర్మాణంలో తహసిల్దార్ కు భారీగానే ముడుపులు అందాయని స్థానికంగా చర్చనీయాంశమైంది.గతంలో పనిచేసిన అధికారులు సర్వే జరిపించి ఇది ప్రభుత్వ భూమి అని స్కెచ్ గీసి ప్రభుత్వ స్థలమని బోర్డు పాతారు.ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు జరిగితే నిర్దాక్షణంగా కూల్చి వేసేవారు, ఇప్పుడున్న అధికారులు లంచాలకు అలవాటు పడి ప్రభుత్వ స్థలాలను అమ్ముకుంటున్నారని స్థానికులు మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, సంబంధిత అధికారులు స్పందించి 315 సర్వే నంబర్ లోని ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న భవనములో ప్రజలకు ఉపయోగపడే విధంగా బస్తీ దవఖానను ఏర్పాటు చేసి అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

315 సర్వేనెంబర్ ప్రభుత్వ స్థలంలో వెలుస్తున్న నిర్మాణం

గీతాంజలికి చిత్రలయ పురస్కారం

ఖమ్మం, ఏప్రిల్ 6 (జనంసాక్షి) : ఖమ్మం త్రీ టౌన్ శ్రీనివాస్ నగర్‌లోని గీతాంజలి విద్యాసంస్థకు అరుదైన చిత్రలయ పురస్కారం లభించింది.. ఫౌండేషన్ హైద్రా బాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆస్కార అవార్డు గ్రహీత సిని కవి చంద్రబోస్, డిఆర్ డిఏ ఛైర్మన్ జి . సతీష్ రెడ్డి చేతుల మీదుగా గీతాంజలి పాఠశాల కరస్పాండెంట్ టి. అప్పారావు అందుకున్నారు .ఉత్తమ నాణ్యతా ప్రమాణాలతో నడుస్తోన్న గీతాంజలి పాఠశాలకు అవార్డు రావడం పట్ల యాజమాన్యాన్ని పలువురు అభినందించారు.

అవినీతి మాదాపూర్ ఎస్సై పట్టివేత

లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన పోలీస్

హైదరాబాద్: లంచం తీసుకుంటూ మాదాపూర్ ఎస్సై రంజిత్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఈ కేసులో స్టేషన్ రైటర్ విక్రమ్‌ను కూడా అనిశా అధికారులు విచారిస్తున్నారు. మాదాపూర్ సాయినగర్‌లో లక్ష్మణ్ నాయక్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడు. అయితే, తన స్థలంలో ఇల్లు కడుతున్నా డంటూ ఆయనపై సుధ అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ప్రతి ఓటరు తప్పని సరిగా తమ

ఓటు హక్కు వినియోగించుకోవాలి

స్వీప్ నోడల్ అధికారి అరుణకుమారి

హైదరాబాద్ సిటీ,ఏప్రిల్ 6 (జనంసాక్షి) :

ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన ఎన్నికల ప్రక్రియలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని స్వీప్ నోడల్ అధికారి అరుణకుమారి పిలుపు నిచ్చారు.ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ జూబ్లీహిల్స్ సర్కిల్ పరిధిలో గల జీవీకే షాపింగ్ మాల్ లో ఓటు హక్కు వినియోగం, ఓటు ప్రాధాన్యత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 'ఐ ఓట్ ఫర్ షూర్' అని వ్రాసిన ప్ల కార్డులను ప్రదర్శించారు. అదేవిధంగా ఓటర్లను చైతన్య పరిచే విధంగా విద్యార్థుల తో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. షాపింగ్ మాల్ కు వచ్చిన ప్రతి ఒక్కరూ ఓటరు చైతన్య కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి అరుణ కుమారి మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థ

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
07 ఏప్రిల్ 2024
తెలంగాణ

పంట నష్టంపై పెదవి విప్పని ప్రభుత్వం

- కుట్రలు కుతంత్రాలతో కాలాయాపన
- కాళేశ్వరంపై చిల్లర ప్రేలాపనలు
- మండు టెండలను ఖాతరు చేయకుండా రైతుల చెంతకు కేసీఆర్
- జరిగిన నష్టాన్ని పట్టించుకోకుండా క్రికెట్ మ్యాచ్ లతో పాలకుల ఎంజాయ్...
- ప్రభుత్వ ద్రోహంతోనే పంటలు నాశనం
- ఢిల్లీ యాత్రలకే పరిమితమైన సీఎం రేవంత్ రెడ్డి
- రుణమాఫీ, రూ.500 బోనస్ ఎందుకు అమలు చేయడం లేదు
- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
పాలన కంటే కుట్రలు కుతంత్రాలకే సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు.బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు సూర్యాపేటలో శనివారం జరిగిన రైతుదీక్షలో పాల్గొని మాట్లాడారు.కాళేశ్వరంపై చిల్లర ప్రేలాపనలు చేయడమే ఇందుకు అద్దం పడుతుందని అన్నారు.పంట నష్టంపై సీఎం రేవంత్ రెడ్డితో సహా ఏ ఒక్కరూ ఎందుకు పెదవి విప్పడం లేదని నిలదీశారు.జరుగుతున్న ఘోర కలిని చూసి ఆత్మస్థైర్యం దెబ్బ తిన్న రైతాంగాన్ని పరామర్శించేందుకే మండు టెండలను ఖాతరు చేయకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోలంబాట పట్టారన్నారు.ఇవేమీ పట్టని సీఎం రేవంత్ రెడ్డితో సహా అధికార పార్టీ యంత్రాంగం మొత్తం క్రికెట్ మోజులో నిమగ్నమయ్యారని విమర్శించారు.ప్రభుత్వ ద్రోహం తోటే తెలంగాణలో పంటలు నాశనమయ్యాయని ఆరోపించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు మంత్రులు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డికి ఢిల్లీ బాస్ ల చుట్టూ తిరగడమే సరిపోతుందన్నారు.ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన రుణమాఫీ, రూ.500 బోనస్ లు ఏమయ్యాయని ప్రశ్నించారు.ఎన్నికల కోడ్ అడ్డు పెట్టుకొని రుణమాఫీ, రూ.500 బోనస్ లను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.రైతుల మీద రాష్ట్ర ప్రభుత్వానికి నిజమైన ప్రేమ ఉండి ఉంటే ఎన్నికల సంఘం అనుమతితో రుణమాఫీ, రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సంఘం అనుమతి కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సంఘానికి లేఖ రాసేటట్లయితే అందుకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ లేఖ రాస్తుందన్నారు.

అన్ని చెక్ పోస్టుల్లో గట్టి నిఘా

స్ట్రాంగ్ రూములో సీజింగ్ నగదు వస్తువులు

జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లాలో సీజింగ్ ను పకడ్బందీగా చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.బాధితులు ఆధారాలు గ్రీవెన్స్ కమిటీకి అందజేస్తే పరిశీలన తదుపరి 24 గంటల లోపు అందజేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో 32 బృందాలు విధుల్లో ఉన్నాయని,జిల్లా అంతటా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని, ప్రజలు పూర్తిగా సహక రించాలని అన్నారు.జిల్లాలో శనివారం వరకు నగదు రూ.143.85 లక్షలు, మద్యం 11389.75 లీటర్ల విలువ రూ.46.36 లక్షలు, 12 వాహనాల విలువ రూ.3.39 లక్షలు, బంగారం, ఇతర ఆభరణాల విలువ రూ.113.63 లక్షలు, ఇతర వస్తువుల విలువ రూ.72.07 లక్షలు, మొత్తం 379.30 లక్షలు ఉంటుందని తెలిపారు.కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు.

స్వీప్ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 6 (జనంసాక్షి):
ఓటరుగా నమోదు, ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్వీప్ కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటుహక్కు అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటుహక్కు పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలని అన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, స్వచ్ఛతా ఆటోలు, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం చేయాలన్నారు. కళాశాలల్లో అడ్మిషన్లు పొందిన 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చూడాలన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. నియోజకవర్గ ప్రధానకార్యస్థానాల్లో 2కె రన్ లు నిర్వహించి, యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. నేలకొండపల్లి, ఖిల్లా తదితర చారిత్రక స్థలాల్లో స్వీప్ కార్యాచరణ చేయాలన్నారు. పెట్రోల్ బంక్ లు, పోస్టాఫీసులు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్, పెద్ద వాణిజ్య సముదాయాల్లో సి-విజిల్, ఓటర్ హెల్ప్ లైన్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రచార స్టాండీలు, ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రచార సంబంధ బ్యాడ్జీలు, టూ వీలర్ స్టిక్కర్ల రూపొందించి అందజేయాలన్నారు. హైస్కూలు, కళాశాలల్లో మాక్ పోల్ చేపట్టి, అవగాహన కల్పించాలన్నారు. క్విజ్ తదితర కాంపిటీషన్లు నిర్వహించాలని, ప్రతి ఉత్సవాల్లో ఓటు శీర్షికను చేర్చాలన్నారు. సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేయాలన్నారు. సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని, ఇదివరకే డౌన్లోడ్ చేసుకున్న వారి మొబైళ్లలో సి-విజిల్ యాప్ ఉన్నది లేనిది పరిశీలించాలని అన్నారు. ఎల్ఇడి వాహనాలు, మెస్సేజ్ బ్లాకుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పట్టణాల్లో వాల్ పెయింట్స్ చేపట్టటాలన్నారు. విద్యార్థులచే ఇట్టి పెయింటింగ్ వేయించాలన్నారు. గ్రానైట్, రైస్ మిల్లర్లు, వర్కర్లు, ఎస్ హెచ్ జి మహిళలతో ఓటర్ అవగాహన ఫోరమ్ సమావేశాలు చేపట్టాలన్నారు. ఎన్ఎస్ఎస్ లను ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. వచ్చే రెండు వారాలు పూర్తిగా స్వీప్ కార్యాచరణ పై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అర్హతగల ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, ఆర్సీఓ లు ప్రత్యూష, అరుణకుమారి, సిఎంఓ రాజశేఖర్, మునిసిపల్ కమిషనర్లు వేణు, షఫీయుల్లా, రవి బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఐజీపీ ఏవి.రంగనాథ్

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 06 (జనంసాక్షి):
భూకబ్జా గ్యాంగ్ లను ఉపేక్షించవద్దని మల్టీజోన్ -1 ఐజిపి ఏవి రంగనాథ్ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా శనివారం జిల్లాకు చేరుకున్న ఐజిపి రంగనాథ్ గారు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలసి ఖమ్మం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సమస్య పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ లో ఇటీవల ఫిర్యాదు చేసిన బాధిత ఫిర్యాదుదారులతో ఐజిపీ నేరుగా ఫోన్లో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు స్పందించిన తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...భూ అక్రమ దందాలతో బాధితులను బెదిరించి దౌర్జన్యాలు, దాడులు చేసేవారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. క్రిమినల్ చర్యలు వున్నప్పటికి సివిల్ కేసులని వదిలేస్తే కబ్జాలు, దాడులు, దౌర్జన్యాలు పెరిగే అవకాశం వుంటుందనే విషయాన్ని పోలీస్ అధికారులు గ్రహించి అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వుందన్నారు. సామన్యులకు న్యాయం జరిగినప్పుడే సమస్యలున్న ప్రజలు సైతం నిర్భయంగా ఫిర్యాదులు చేస్తారని పెర్కొన్నారు. ప్రధానంగా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలన్నారు.ఏఎస్పీలు అవినాష్ కుమార్, మౌనిక ,టౌన్ ఏసీపీ రమణమూర్తి పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణ చేస్తే

కఠిన చర్యలు..

జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ, ఏప్రిల్ 06 (జనంసాక్షి):
డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో కోర్టు ఉత్తర్వులు ప్రకారం సీజ్ చేసిన 1 కోటి 93 లక్షల విలువ గల 1379 కేజీల అక్రమ గంజాయిని దగ్ధం చేసిన జిల్లా యస్.పి చందనా దీప్తి. అనంతరం మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ గంజాయి రవాణా పైన జిల్లా పోలీసుల ఉక్కుపాదం మోపడం తో పాటు అక్రమ గంజాయి నివారణ పైన నిరంతర నిఘా పెడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో 26 కేసులలో 1379 కేజీల గంజాయిని సీజ్ చేసి కోర్టు ఉత్తర్వుల ప్రకారం జనావసానికి దూరంగా ఉన్నటువంటి నార్కట్ పల్లి మండలం గుమ్మల బావి పోలీస్ ఫైరింగ్ రేంజ్ నందు నేడు జిల్లా యస్.పి, డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నిర్వీర్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యస్.పి గారూ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 26 కేసులలో 1379 కిలోల గంజాయిని సీజ్ చేసి నిర్వీర్యం చేయడం జరిగింది అని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఎవరైనా అక్రమ గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు అని,జిల్లా పోలీసులు నిరంతరం నిఘా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,యస్.బి డి.యస్.పి రమేష్, నల్లగొండ డి.యస్.పి శివరాం రెడ్డి, , డి.సి.ఆర్.బి డి.యస్.పి సైదా, సీఐ రాఘవరావు, బీసన్న,సైదులు, నాగరాజు,ఆర్.ఐ లు సురప్ప నాయుడు,సంతోష్,యస్.ఐ అంతి రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 6 (జనంసాక్షి):
ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, నిఘాతో పరిరక్షణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల గుర్తింపు చేసి, అట్టి వాటిపై భూ రక్షణా బృందాలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖాళీ స్థలాల్లో క్రమబద్ధీకరణ జీవో 59 లో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయిన చోట వెంటనే స్థలాలు స్వాధీనం చేసుకొని, ఫెన్సింగ్, సిసి కెమెరాల ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బృందాలు క్షేత్ర పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలని, ప్రతి ప్రభుత్వ స్థలం పరిరక్షణ చేయాలని అన్నారు. సర్వే నెంబర్ 37 లో స్వాతంత్ర్య సమరయోధులు, ఎక్స్ సర్వీస్ మెన్ లకు కేటాయించిన 439 ప్లాట్లలో ఓపెన్ ప్లాట్లు 267, తాత్కాలిక నిర్మాణాలు 54, శాశ్వత నిర్మాణాలు 11, బేస్ మెంట్ లు 106, పాక్షిక నిర్మాణాలు 1 ఉన్నట్లు, వీటిపై సమగ్ర విచారణ జరిపి, అసైన్డ్ దారులకు చట్టప్రకారం నోటీసులు ఇచ్చి, ఆధారాలతో హాజరుకు తెలుపాలన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్ లో ఖాళీ ప్లాట్ల విషయమై చర్యలు చేపట్టాలన్నారు. టేకులపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో 33 ఇండ్లకు తాళాలు, 20 ఇండ్లు అద్దెకు, ఒక ఇల్లు అమ్మడం జరిగిందని, వీటిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నిర్మాణాలు గుర్తించి తొలగించాలన్నారు. కోర్టు కేసుల్లో ఉన్న స్థలాల విషయమై ఫాలో అప్ చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ భూముల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, అన్యాక్రాంతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.

సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా దీక్షలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

రైతుకు కేసీఆర్ భరోసా : అన్నదాతలను ఆదుకోవాలి

కల్లూరు, ఏప్రిల్ 06 (జనంసాక్షి):
కెసిఆర్ అన్నదాతలకు అన్ని విధాల అండ దండలుగా ఉండి రైతుబంధుగా పేరుగాంచి, రైతులను అన్ని విధాలా ఆదుకున్నారని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఎంపీ నామా నాగేశ్వం రావు పేర్కొన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పిలుపుమేరకు శనివారం కల్లూరు లో జరిగిన రైతు భరోసా దీక్షలో నామ పాల్గొని మాట్లాడారు .బీఆర్ఎస్ పార్టీ మాత్రమే రైతు పక్షాన నిలబడి ఉందని అన్నారు. పార్లమెంట్లో తెలంగాణ వాణి బలంగా ఉండాలంటే బీఆర్ఎస్ ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు. అసమర్థ కాంగ్రెస్ పాలన వల్ల ప్రజలు తాగు ,తాగు నీరు అందక నరక యాతన అనుభవిస్తున్నారని అన్నారు .సరైన సమయంలో సాగునీటిని ఇవ్వ లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయి తీవ్ర నష్టానికి గురయ్యారని చెప్పారు .ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, వారికి ఇస్తానన్న రూ. 500బోనస్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు .పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఎంపీలు రైతులకు అండగా ఉండి తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందని చెప్పారు .వాళ్ళ చట్టాలను కేంద్రం వెనక్కి తీసుకునేంత వరకు కొట్లాడడం జరిగిందని గుర్తు చేశారు .తెలంగాణ రాక ముందు ఉన్న పరిస్థితులు ప్రస్తుతం తెలంగాణలో ఉన్నాయని, ఆనాడు 25 లక్షల మంది దుబాయి, ముంబాయి వంటి సుదూర ప్రాంతాలకు వలస వెళ్లి కూలినాలి చేసుకునే వారని ,కేసీఆర్ సీఎం అయిన తర్వాత ప్రతి ఒక్కరూ వ్యవసాయం చేసి, పెద్ద ఎత్తున పంటలు పండించి సంతోషంగా జీవించారని అన్నారు. కానీ ఇప్పుడు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని, పంటలు ఎండిపోయి, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . సముద్రంలో వృధాగా కలుస్తున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం కోసం గోదావరి నీటిని 600 మీటర్ల పైకి తీసుకొచ్చి వదిలిపెట్టి తద్వారా రైతులకు సాగునీటిని అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని , ఇది ఒక చరిత్ర అన్నారు.కెసిఆర్ రైతు పక్షంగా ఉండడం వల్ల పెద్ద ఎత్తున పంటలు సాగు జరిగినాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు అన్ని ఒట్టి బూటకమని కొట్టి పారేశారు. కాళేశ్వరంపై తన పార్లమెంట్లో అనేక ప్రశ్నలు అడిగిన సందర్భం లో కేంద్రం స్వయంగా అవినీతి లేదని , ఎనభై వేల కోట్ల వరకు ఖర్చు చేశారని,తద్వారా సాగు, తాగునీరు అందిస్తున్నారని వివరించడం జరిగిందని నామ గుర్తు చేశారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామ రైతు బిడ్డని ,రైతు కష్టాలు తెలిసిన మంచి మనిషి అని అన్నారు. పార్లమెంట్లో రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చినప్పుడు నామా ఎంపీలను సమీకరించి కేంద్రంపై పెద్ద ఎత్తున కొట్లాడి ఆ చట్టాలను వెనక్కి తీసుకునేలా చేసిన పోరాట పటిమ గల నాయకుడని కొనియాడారు నామ ను మంచి మెజార్టీతో గెలిపించుకొని పార్లమెంట్ కు పంపించాలని రవిచంద్ర విజ్ఞప్తి చేశారు .ఇంకా ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, నాయకులు పాలెపు రామారావు , వెంకటేశ్వ రరావు దొడ్డ శ్రీనివాసరావు ,వెంకట లాల్ ,కొత్తూరు ఉమామహేశ్వరరావు ,చారి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ,ఎంపీటీసీ లు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి - రేగ కాంతారావు..

- రైతు భరోసా దీక్షలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు..
- సాగు తాగునీరు లేక అవస్థలు పడుతున్నా పట్టించుకోని ప్రభుత్వం..
- ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఇప్పటివరకు చేయలేదు..

మణుగూరు, ఏప్రిల్ 06 (జనంసాక్షి):
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఇవాళ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. శనివారం రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సెంటర్ వద్ద రైతు భరోసా దీక్ష నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాఘవరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వంద రోజుల్లో నెరవేస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. గతంలో హామీల అమలు చేయలేదని ప్రశ్నిస్తే వంద రోజులు కాకముందుకే తొందర ఎందుకు పడుతున్నారని అన్నారు ఈనాడు వంద రోజులు దాటిన హామీలు ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఇస్తామని చెప్పి. మరో రెండు లక్షల రూపాయలు కూడా రుణమాఫీ చేస్తామని చెప్పారు ప్రమాణస్వీకారం అనంతరం రుణమాఫీ చేయకపోగా రైతులు తీసుకున్న అప్పుకు వడ్డీ కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నంతకాలం కరెంటుకు తాగునీటికి ఎలాంటి సమస్య రాలేదు ఏనాడైతే అధికారంలోకి రాలేదు ఆనాటి నుంచి ప్రజలకు కరెంటు, నీటి కష్టాలు మొదలయ్యాయని అన్నారు. వేసవిలో సాగునీరు లేక రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉన్నప్పటికీ అవి రైతులకు అందుబాటులోకి రావడం లేదన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సాగునీరు తాగునీరు కరెంటుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కేసీఆర్ భరోసా కల్పించారు. మార్పు కోసమని మంచి చేసే వారిని వదులుకొని మాయ మాటలు చెప్పిన నాయకులు నమ్మారు. మనిషి మన పక్కన ఉన్నప్పుడు తన విలువ తెలియదు. అతను లేనప్పుడే అతను చేసిన మంచి గుర్తుకొస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండాలని ఆ భద్రాద్రి రాముడుని కోరుకుంటున్నాం వారు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకపోయినా నిలదీసి అడిగే హక్కు ప్రతిపక్షాలకు ఉంటుందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వదిలే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఏ పార్టీ అయినా అధికారంలో ఉన్నప్పుడు భవిష్యత్తు తరాల వారికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. వారిని తాకట్టు పెట్టే పరిస్థితి రాకుండా చూడాలన్నారు.. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోశం నరసింహారావు, అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, యాదగిరి గౌడ్, కృష్ణ, నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్ బజార్..

మీషో, ఫ్లిప్‌కార్ట్‌కు పోటీగా రంగంలోకి!

ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ కొత్త వ్యాపార విభాగాన్ని ప్రారంభించింది. అన్ బ్రాండెడ్, తక్కువ ధర కలిగిన ఫ్యాషన్, లైఫ్ స్టయిల్ ఉత్పత్తుల కోసం 'బజార్'ను తీసుకొచ్చింది. అమెజాన్ ఆండ్రాయిడ్ యాప్‌లో లైవ్‌లోకి వచ్చింది. రూ.600లోపు విలువ కలిగిన దుస్తులు, వాచ్‌లు, ఫుట్‌వేర్‌ను అందించడమే లక్ష్యంగా కొత్త వ్యాపార విభాగాన్ని అమెజాన్ ప్రారంభించింది.తక్కువ ధరకే ఫ్యాషన్, గృహ ఉత్పత్తులను అందించడం ఈ 'బజార్' ముఖ్య ఉద్దేశం. చీరలు, కుర్తాలు, షర్టులు, టీషర్టులు, చిన్నపిల్లల దుస్తులు, బెడ్‌షీట్లు, డోర్ కర్టెన్స్, హ్యాండ్ బ్యాగుల వంటి వివిధ కేటగిరీలకు చెందిన ఉత్పత్తులు ఈ స్టోర్‌లో లభిస్తాయి. దేశం నలుమూలలా ఉన్న మానుఫాక్చరింగ్ హబ్స్ నుంచి సెల్లర్లు తమ ఉత్పత్తులను ఈ బజార్ వేదికగా విక్రయిస్తారు. ఇందుకోసం సెల్లర్ల నుంచి ఎలాంటి ఫీజు వసూలు చేయడం లేదు. వీటి డెలివరీకి మాత్రం అమెజాన్ 4-5 రోజుల సమయం తీసుకుంటోంది. సాధారణంగా అమెజాన్ ప్రైమ్ కస్టమర్లకు ఒకే రోజులో డెలివరీ అందిస్తుంటారు. అన్‌బ్రాండెడ్ ఉత్పత్తుల విషయంలో మాత్రం కాస్త అధిక గడువు తీసకుంటోంది.ప్రీమియం ఉత్పత్తులను సేమ్ డే డెలివరీ చేయడం ద్వారా తనదైన ముద్ర వేసుకున్న అమెజాన్.. తక్కువ ధర కలిగిన ఉత్పత్తుల విక్రయంలో మాత్రం వెనకబడింది. ఈ విషయంలో సాఫ్ట్‌బ్యాంక్ మద్దతు కలిగిన మీషో దూసుకెళ్తోంది. ఫ్లిప్‌కార్ట్ సైతం షాప్సీ పేరిట ఇదేతరహాలో ప్రత్యేక యాప్‌ను నిర్వహిస్తోంది. దీంతో బజార్ రూపంలో ఆ లోటును భర్తీ చేయాలని అమెజాన్ చూస్తోంది. తద్వారా కొత్త కస్టమర్లను, తన వ్యాపారాన్ని పెంచుకోవాలని భావిస్తోంది.

డీమ్యాట్ సరికొత్త రికార్డ్..

మొత్తం ఖాతాలు 15 కోట్లకు పైగానే..

జనంసాక్షి:దేశంలో డీమ్యాట్ ఖాతాలు కొత్త మైలురాయిని చేరుకున్నాయి. మార్కెట్‌లో నేరుగా పెట్టుబడులు పెట్టేందుకు మదుపరులు ఆసక్తి చూపడంతో దేశంలో తొలిసారి ఈ ఖాతాల సంఖ్య 15 కోట్లు దాటింది. గత ఆర్థిక సంవత్సరం (2024)లోనే ఏకంగా 3.70 కోట్ల కొత్త డీమ్యాట్ ఖాతాలు ఓపెన్ అయ్యాయి. ఈక్విటీ మార్కెట్ల నుంచి ఆకర్షణీయ రాబడులు వస్తుండటంతో ప్రతి నెలా సగటున 30లక్షలకు పైగా కొత్త డీమ్యాట్ ఖాతాలు నమోదవుతుండడం విశేషం.2021 ఆర్థిక సంవత్సరంలో 1.4 కోట్ల కొత్త డీమ్యాట్ ఖాతాలు జతయ్యాయి. ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ దేశీయ మార్కెట్‌పై పెంచిన అంచనాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారత్ మార్కెట్‌పై చూపుతున్న ఆసక్తి, మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెరగడం.. ఇలా పలు కారణాలతో డీమ్యాట్ ఖాతాల జోరు పెరిగింది. దీంతో 2024 ఆర్థిక సంవత్సరంలో వీటి సంఖ్య 3.7 కోట్లకు చేరింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2023)తో పోలిస్తే వీటి సంఖ్య 32 శాతం అధికం.2023 మార్చిలో మార్కెట్లు కనిష్టాలకు చేరాయి.

ఊటీ అందాలు చూడతరమా!

వేసవిలో ఊరిస్తున్న ప్యాకేజీలు

జనంసాక్షి:వేసవి సెలవులనగానే చాలామందికి వెంటనే గుర్తొచ్చే ప్రాంతం ఊటీ. పచ్చని ప్రకృతి, అందమైన సరస్సులు, ఎత్తయిన కొండల మధ్య ప్రయాణం ఊహించడానికే ఎంతో అద్భుతంగా ఉంటుంది. అలాంటి ప్రకృతి అందాలకు నెలవైన ఊటీలో ఈ వేసవిలో విడిది చేయాలనుకొనే వారి కోసం ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ఓ ప్యాకేజీని అందిస్తోంది. ప్రయాణం, వసతి ఏర్పాట్లతో అందుబాటులోకి తీసుకొచ్చిన ప్యాకేజీ వివరాలు చూసేయండి.అల్టిమేట్ ఊటీ ఎక్స్ హైదరాబాద్ పేరిట ఐఆర్‌సీటీసీ ఈ టూర్ ప్యాకేజీని అందిస్తోంది. ఏప్రిల్ 9 నుంచి మే 28 వరకు ఈ ప్యాకేజీ అందుబాటులో ఉంటుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఈ రైలు ప్రయాణిస్తుంది. గుంటూరు, నల్గొండ, సికింద్రాబాద్, తెనాలి రైల్వేస్టేషన్లలో యాత్రికులు ఈ రైలు ఎక్కొచ్చు. ఊటీ ప్రయాణం ముగించుకున్నాక మళ్లీ ఆయా రైల్వే స్టేషనలో దిగొచ్చు. ఈ టూర్ మొత్తం ఐదు రాత్రులు ఆరు పగళ్లు కొనసాగుతుంది. ఏప్రిల్ 9కు సంబంధించిన టికెట్లు ఇప్పటికే విక్రయమవ్వగా.. ఏప్రిల్ 16, 23, 30, మే 14, 21, 28 తేదీల్లో ప్రయాణించాలనుకొనే వారికి టికెట్లు అందుబాటులో ఉన్నాయి. మొదటిరోజు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో మధ్యాహ్నం 12.20 గంటలకు శబరి ఎక్స్‌ప్రెస్ (రైలు నం.17230) బయల్దేరుతుంది.రెండో రోజు ఉదయం 8 గంటలకు కోయంబత్తూరు రైల్వే స్టేషన్ చేరుకుంటారు. అక్కడ నుంచి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఊటీకి ఐఆర్‌సీటీసీ సిబ్బంది తీసుకెళ్తారు. ముందుగానే బుక్ చేసిన హోటల్‌లో బస ఉంటుంది. సాయంత్రం బొటానికల్ గార్డెన్స్, ఊటీ లేక్ అందాలు వీక్షించొచ్చు.

రెండో రోజు రాత్రి ఊటీలో హోటల్‌లోనే బస ఉంటుంది. మూడో రోజు ఉదయం హోటల్ లోనే అల్పాహారం తీసుకున్నాక దొడబెట్ట పీక్, టీ మ్యూజియం, పైకారా జలపాతాన్ని వీక్షించడంతో ఆ రోజు పర్యటన పూర్తవుతుంది. రాత్రి మళ్లీ ఊటీలోనే బస చేయాలి. నాలుగో రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం కూనూర్ పర్యటనకు తీసుకెళ్తారు. తిరిగి ఊటీకి చేరుతారు. రాత్రి మళ్లీ హోటల్‌లో బస ఉంటుంది. ఐదో రోజు అదే హోటల్‌లో అల్పాహారం చేశాక ఊటీ నుంచి కోయంబత్తూర్ పయనమవుతారు. సాయంత్రం 4:35 గంటలకు శబరి ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం:17229) ఎక్కాలి. ఆరో రోజు మధ్యాహ్నం 12:20 గంటలకు సికింద్రాబాద్ చేరుకోవడంతో యాత్ర పూర్తవుతుంది. కంఫర్ట్‌లో (థర్డ్ ఏసీ బెర్త్) ఒక్కో ప్రయాణికుడికి రూమ్ సింగిల్ షేరింగ్‌లో అయితే రూ.33,020, ట్విన్ షేరింగ్‌కు రూ.18,480, ట్రిపుల్ షేరింగ్‌కు రూ.14,870 చెల్లించాలి. 5 - 11 ఏళ్ల మధ్య చిన్నారులకు విత్ బెడ్‌కు రూ.9,430, విత్ అవుట్ బెడ్ అయితే రూ.9,180 చెల్లించాలి.స్టాండర్డ్‌లో (స్లీపర్ బెర్త్) రూమ్ సింగిల్ షేరింగ్ అయితే రూ.30,560, ట్విన్ షేరింగ్‌కు రూ.16,020, ట్రిపుల్ షేరింగ్‌కు రూ.12,410. ఇక 5-11 ఏళ్ల మధ్య చిన్నారులకు విత్ బెడ్‌తో రూ.6,970, అదే విత్ అవుట్ బెడ్ అయితే రూ.6,730 చెల్లించాలి. గ్రూప్ బుకింగ్‌పై కొంత మేర తగ్గుతుంది. ఎంచుకున్న ప్యాకేజీని బట్టి రైళ్లో 3 ఏసీ, స్లీపర్ క్లాస్ ప్రయాణం ఉంటుంది. ప్యాకేజీని బట్టి ప్రయాణానికి ఏసీ వాహనం సమకూరుస్తారు.ఊటీలో మూడు రాత్రులు ఉండడానికి ఏసీ గదులు, ఉదయం అల్పాహారం ఉచితంగా లభిస్తుంది. ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉంటుంది.టోల్, పార్కింగ్ ఛార్జీలు వంటివి ప్యాకేజీలో అంతర్భాగంగానే ఉంటాయి. మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం వంటివన్నీ యాత్రికులే చూసుకోవాలి. రైలు ప్రయాణంలోనూ భోజన ఏర్పాట్లు ఉండవు. పర్యాటక ప్రదేశంలో ఎక్కడైనా ప్రవేశ రుసుములు ఉంటే వ్యక్తులే చెల్లించాలి. బోటింగ్, హార్స్ రైడింగ్ వంటివి ప్యాకేజీలో ఉండవు. గైడ్‌ను యాత్రికులే ఏర్పాటు చేసుకోవాలి. ఐఆర్‌సీటీసీ క్యాన్సిలేషన్ పాలసీ ప్రకారం.. యాత్రకు 15 రోజుల ముందు టికెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే ఒక్కో టికెట్‌కు రూ.250 క్యాన్సిలేషన్ ఛార్జీగా నిర్ణయించారు. అదే 8 నుంచి 14 రోజుల్లోపు అయితే టికెట్ మొత్తం ధరలో 25 శాతం, 4 నుంచి 7 రోజుల్లోపు అయితే 50 శాతం డబ్బును మీ టికెట్ ధర నుంచి మినహాయిస్తారు.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 3.95	₹ 3.97

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్	
₹61,250 (22 క్యారెట్లు)	₹66,820 (24 క్యారెట్లు)
చెన్నై	
₹61,850 (22 క్యారెట్లు)	₹67,470 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹80,500

చివరి నిమిషంలో 'రద్దు' రద్దు

విస్తారా సీఈఓ వినోద్ కన్నన్

దిల్లీ: వచ్చే నెలకు సంస్థ కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉందని విస్తారా సీఈఓ వినోద్ కన్నన్ పేర్కొన్నారు.పైలెట్ల సమస్యలను కంపెనీ సమీక్షించడంతో పాటు చర్చిస్తున్నట్లు వివరించారు. పైలెట్ల కొరత కారణంగా ఈ వారం ప్రారంభం నుంచి కంపెనీ విమానాల రద్దు, జాప్యాల సమస్యను ఎదుర్కొంటోంది. ఏప్రిల్ 1 నుంచి మూడు రోజుల్లో కంపెనీ 125కు పైగా విమానాలను రద్దు చేసింది. ఈ వారాంతం తర్వాత స్వల్పకాలంలో విమానాలను రద్దు చేసే పరిస్థితి ఉండదని, పైలెట్ల బఫర్ పరిస్థితి మెరుగవుతోందని వివరించారు.ముఖ్యంగా చివరి నిమిషంలో విమానాల రద్దు సమస్య ఉండదని అన్నారు. కార్యకలాపాల కుదింపులో భాగంగా.. ప్రస్తుతం రోజుకు 20-25 విమాన సర్వీసులను విస్తారా తగ్గించింది. ప్రస్తుత వేసవి షెడ్యూల్‌లో కంపెనీ రోజుకు 300 కంటే ఎక్కువ విమానాలను నడుపుతోంది.శుక్రవారం కూడా కొన్ని విస్తారా విమానాలు రద్దు అయ్యాయి. 'ప్రయాణికులకు జరిగిన అంతరాయాలకు 6500 మంది సిబ్బంది తరఫున క్షమాపణలు చెబుతున్నాం. సాధ్యమైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కృషి చేస్తాం.

మోదీ పర్యటనతో లక్షద్వీప్‌కు పర్యటకులు పెరిగారు

ఇంతియాస్ మహ్మద్

కవరత్తి(జనంసాక్షి):ప్రధాని మోదీ ఈ ఏడాది జనవరిలో లక్షద్వీప్ దీవులను సందర్శించిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యటకుల సంఖ్య పెరిగిందని అక్కడి పర్యటకశాఖ అధికారి ఇంతియాస్ మహ్మద్ టిబి తెలిపారు.అంతర్జాతీయ, విదేశీ పర్యటకులు ఈ ద్వీపాన్ని సందర్శించడానికి ప్యాకేజీల కోసం తమను సంప్రదిస్తున్నారని, ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున శోధిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో లక్షద్వీప్ మరిన్ని క్రూయిజ్ షిప్ కంపెనీలను ప్రోత్సహిం చడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. లక్షద్వీప్‌కు వాయు రవాణాను మెరుగుపరచడం వల్ల పర్యటకు లను ఆకర్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన ఆశించారు. ప్రధానమంత్రి మోదీ జనవరిలో కేంద్ర పాలిత ప్రాంతం లక్షద్వీప్‌ను సందర్శించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. "లక్షదీవుల సౌందర్యం, అక్కడి ప్రజల మమకారం చూసి నేనింకా సంభ్రమాశ్చర్యంలోనే ఉన్నా. ప్రకృతి అందాలు, ప్రశాంతమైన వాతావరణంతో ఈ దీవులు మనల్ని మంత్రముగ్ధులను చేస్తున్నాయి. సాహసాలు చేయాలనుకునేవారు.. మీ లిస్ట్‌లో లక్షద్వీప్‌ను కూడా చేర్చుకోండి" అని మోదీ రాసుకొచ్చారు. లక్షద్వీప్‌లో తాను స్నార్కెలింగ్ కూడా ప్రయత్నించినట్లు మోదీ తెలుపుతూ ఆ చిత్రాలను కూడా షేర్ చేశారు. 'ఇది ఎంతో అద్భుతమైన అనుభవం' అని పేర్కొన్నారు .విదేశాంగ మంత్రి జైశంకర్ దీనిపై స్పందిస్తూ "ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటన ఈ ప్రాంతంలోని పర్యటక రంగాన్ని ప్రభావితం చేస్తుంది. దీనివల్ల పెద్ద మొత్తంలో సందర్శకులు లక్షద్వీప్ అభివృద్ధికి దోహదపడతారు. వారు అక్కడి ప్రజల ప్రత్యేక సంస్కృతీ సంప్రదాయాలను దగ్గరగా చూడగలుగుతారు" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.ఇదిలా ఉండగా ముంబైకి చెందిన ఒక పర్యటకుడు అమన్ సింగ్ మాట్లాడుతూ "మేము చాలా కాలంగా లక్షద్వీప్‌కు రావాలనుకుంటున్నాము. అయితే ఈ ద్వీపానికి సంబంధించి కొన్ని అపోహలు ఉండడంతో రాలేకపోయాము. ప్రధాని పర్యటన అనంతరం ఇక్కడికి రావడం కష్టమేమీ కాదనిపించింది." అని అన్నారు. దిల్లీకి చెందిన మరో యాత్రికుడు సుమిత్ ఆనంద్ మాట్లాడుతూ, తనకు లక్షద్వీప్‌కు రావాలనే కోరిక ఎప్పుడూ ఉండేదని, అయితే ప్రధాని మోదీ ఫొటోలు, వీడియోలను చూసిన తర్వాత కచ్చితంగా ఈ ప్రాంతాన్ని చూడాలని నిశ్చయించుకున్నానని తెలిపారు.

అమెరికాలో భూకంపం

రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 4.8గా నమోదు

న్యూయార్క్: అమెరికాలో పలు రాష్ట్రాల్లో భూకంపం సంభించినట్లు తెలుస్తోంది. న్యూయార్క్ నగరం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10.30 గంటలకు 4.8 తీవ్రతతో భూకంపం సంభించింది.పొరుగున ఉన్న న్యూజెర్సీ సైతం భూకంపం భారీన పడిందని పలు వెలుగులోకి రాగా..భూకంపం ప్రభావం ఏ మేరకు చూపందనే విషయాలు వెలుగులోకి రావాల్సి ఉంది.బ్రూక్లిన్‌లోని భవనాలు కంపించాయని ఏఎఫ్‌పీ మీడియా ప్రతినిధి నివేదించారు. భూకంపం వచ్చిన సమయంలో న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో గాజాలో పరిస్థితిపై భద్రతా మండలి సమావేశం నిర్వహిస్తుంది. ప్రకంపనలతో సమావేశాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది.ఫిలడెల్ఫియా నుండి న్యూయార్క్ వరకు తూర్పు వైపు లాంగ్ ఐలాండ్ వరకు భూకంపం సంభవించినట్లు నెటిజన్లు ట్వీట్‌లు,పోస్ట్‌లు పెడుతున్నారు.

తనను జట్టుకు ఎంపిక చేయమన్న రిషి సునాక్

ఇప్పుడే కుదరదన్న ఈసీబీ!

జనంసాక్షి:యూకే ప్రధాన మంత్రి రిషి సునాక్ మరోసారి ఇంగ్లండ్ క్రికెటర్లతో మమేకమయ్యారు. ఆట పట్ల మరోసారి తన అభిరుచిని చాటుకున్నారు. దిగ్గజ పేసర్ జేమ్స్ ఆండర్సన్ బౌలింగ్‌లో తన బ్యాటింగ్ నైపుణ్యాలు ప్రదర్శించారు.కాగా క్రికెట్‌ను మరింతగా అభివృద్ధి చేసే క్రమంలో ప్రధాని రిషి సునాక్ 35 మిలియన్ బ్రిటిష్ పౌండ్లప్యాకేజీని ప్రకటించారు. పాఠశాల స్థాయి నుంచే క్రికెట్ పట్ల ఆసక్తి కనబరిచే వారికి ప్రోత్సాహం అందించేందుకు ఈ భారీ మొత్తం ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. దాదాపు తొమ్మిది లక్షల మందికి ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రణాళికలు రచించినట్లు రిషి సునాక్ వెల్లడించారు. ఇక ఈ విషయాన్ని ప్రకటించే క్రమంలో లండన్‌లో ఆయన.. ఇంగ్లండ్ క్రికెటర్లతో పాటు వర్ధమాన ఆటగాళ్లను కలిశారు.ఈ సందర్భంగా.. ఆండర్సన్‌తో ఫ్యాన్ బాయ్ మూమెంట్‌ను సునాక్ షేర్ చేసుకోవడం ఆయన హుందాతనానికి నిదర్శనంగా నిలిచింది. అదే విధంగా.. యువ క్రికెటర్లను సైతం ఉత్సాహరుస్తూ వారికి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు సునాక్.కాగా ఆండర్సన్‌ను ఎదుర్కొనేందుకు తాను ముందుగానే నెట్ సెషన్‌లో పాల్గొన్నానంటూ రిషి సునాక్ వెల్లడించడం విశేషం. ఇందుకు బదులిచ్చిన ఆండర్సన్ ఆయన అభిమానా నికి ఫిదా అయ్యాడు.

ఇక ఈ విశేషాలకు సంబంధిం చిన వీడియో షేర్ చేసిన రిషి సునాక్.. "ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు పిలుపునకు సిద్ధంగా ఉన్నా" అని తన సెలక్షన్ గురించి ఈసీబీకి సరదాగా రిక్వెస్ట్ పెట్టారు. ఇందుకు బదులిచ్చిన ఈసీబీ.. "బాగానే ఆడారు. కాకపోతే మీరు ఇంకొన్ని నెట్ సెషన్లు పూర్తి చేయాల్సి ఉంటుంది" అని అంతే సరదాగా స్పందించింది. కాగా 2026లో మహిళా టీ20 ప్రపంచకప్, 2030లో పురుషుల టీ20 వరల్డ్‌కప్‌నకు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈసీబీకి మరిం త బూస్ట్ ఇచ్చేలా ప్రధాని రిషి సునాక్ ఈమేరకు ప్యాకేజీ ప్రకటించడం విశేషం. ఈ నేపథ్యంలో ఆండర్సన్ సహా పలువురు క్రికెటర్లు హర్షం వ్యక్తం చేశారు.

'హిజాబ్' ఉదంతంలో న్యాయం..

బాధితులకు రూ. 146 కోట్ల పరిహారం!

జనంసాక్షి:అమెరికాలోని న్యూయార్క్ నగరంలో 2017లో ఇద్దరు ముస్లిం మహిళలకు అవమానం జరిగింది. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత వారికి న్యాయం లభించింది. ఇందుకు పరిహారంగా బాధితులకు 17.5 మిలియన్ అమెరికన్ డాలర్లు చెల్లించడానికి న్యూయార్క్ పోలీస్ డిపార్ట్ మెంట్ అంగీకరించింది.వివరాల్లోకి వెళితే 2017లో స్థానిక చట్టాలను, నిబంధనలను అతిక్రమించారనే ఆరోపణలతో న్యూయార్క్ పోలీసులు ఇద్దరు ముస్లిం మహిళలను అరెస్టు చేశారు. ఆ తరువాత వారిని జైలుకు పంపే ముందు నిబంధనలలో భాగంగా వారికి ఫొటోలు తీశారు. వీటిని మగ్ షాట్ అంటారు. ఈ ఫొటోల కోసం పోలీసులు ఆ మహిళల హిజాబ్‌ను తొలగించారు. దీనిని బాధిత మహిళలు అవమానంగా భావించారు. ఈ ఉదంతంపై బాధితులు 2018లో కోర్టును ఆశ్రయించారు. కోర్టులో బాధితురాలి తరపు న్యాయవాది మాట్లాడుతూ బాధితుల మత విశ్వాసాలను పరిగణించకుండా పోలీసులు వారి హిజాబ్ తొలగించి తీవ్రంగా అవమానించారని, వారి మనోభావాలను దెబ్బతీశారని పేర్కొన్నారు.ఈ కేసు నేపథ్యంలో మగ్ షాట్ నిబంధనలపై అమెరికా అంతటా చర్చ జరిగింది. దీనిపై ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం కావడంతో 2020లో మగ్ షాట్ నిబంధనలలో పోలీసులు పలు మార్పులు చేశారు. ఈ ఫొటోల కోసం ముస్లిం మహిళలు హిజాబ్ తొలగించనవసరంలేదని, ముఖం కనిపించేలా ఉంటేచాలని పేర్కొన్నారు. ఈ నిబంధన మిగతా మతాల వారికీ వర్తిస్తుందని, సిక్కులు కూడా తమ టర్బన్‌ను తొలగించాల్సిన అవసరం పోలీసులు వివరించారు.ఆదేళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం అనంతరం పోలీసులు బాధిత మహిళలతో పాటు గతంలో ఈ విధంగా ఇబ్బంది పడిన వారికీ కూడా పరిహారం చెల్లించేందుకు అంగీకరించారు. ఈ ఇద్దరు బాధిత మహిళలకు ఒక్కొక్కరికీ 7 వేల నుంచి పది వేల డాలర్ల చొప్పున మొత్తం 17.5 మిలియన్ డాలర్లు చెల్లించేందుకు న్యూయార్క్ పోలీస్ డిపార్ట్ మెంట్ అంగీకరించింది. మన రూపాయల్లో ఇది సుమారు రూ. 146 కోట్లకు సమానం.

అమెరికాలో తెలుగు విద్యార్థి మృతి..

న్యూయార్క్(జనంసాక్షి):

అమెరికాలోని ఓహియో రాష్ట్రం క్లీవ్‌లాండ్‌లో ఉమా సత్యసాయి గద్దె అనే తెలుగు విద్యార్థి చనిపో యాడు. ఈ విషయాన్ని న్యూయార్క్‌లోని భారత దౌత్య కార్యాలయం శుక్రవారం తెలిపింది. ఘటనపై తీవ్రగ్రాంతి వ్యక్తం చేసిన కాన్సు లేట్ కార్యాలయం.. పోలీసులు దర్యాప్తు జరుపుతు న్నట్లు 'ఎక్స్'లో పేర్కొంది.ఉమా సత్యసాయి గద్దె స్వస్థలం,ఇతర నేపథ్యం వివరాలు తెలియాల్సి ఉంది. అయితే భారత విద్యార్థి మృతదేహాన్ని సాధ్యమై నంత త్వరగా స్వస్థలానికి పంపేందుకు అవసరమైన సాయం అందిస్తామని తెలిపింది.ఈ ఏడాదిలో ఇది పదో భారతీయ విద్యార్థి మరణం. ముఖ్యంగా.. ఇండియానాలోని పర్డ్యూ విశ్వవిద్యాలయం విద్యార్థి నీల్ ఆచార్య, జార్జియాలో వివేక్ సైనీ హత్య ఘటనలు యావత్ భారత్‌ను నివ్వెరపోయేలా చేశాయి. మరోవైపు.. భారత సంతతికి చెందిన విద్యార్థులపై దాడులు చోటు చేసుకున్న ఘటనలు కూడా నమోదు కావడం గమనార్హం.

జనంసాక్షి
జాతీయం అంతర్జాతీయం

తెలంగాణలో వ్యవసాయం సంక్షోభం

కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయి. మేడిగడ్డలో పిల్లర్లు కుంగితే రిపేర్ చేయకుండా కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారు.' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. 'అప్పుడు వర్షాలు పడి పంటలు మునిగిపోయాయని మంత్రి శ్రీధర్ బాబు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు వర్షాలు పడలేదని అంటున్నారు. ఎన్నికల ముందు రైతుబంధు కోసం రూ.7 వేల కోట్లు సిద్ధంగా పెట్టాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆ డబ్బులు ఇవ్వొద్దని కాంగ్రెస్ ఆపింది. ఇప్పుడు ఆ డబ్బులు ఏమయ్యాయో చెప్పాలి. తెలంగాణకు నీళ్లు రావాలంటే ఎత్తిపోతలే మార్గం. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలు నిర్మించాం. భారీ మోటార్లు పెట్టి గోదావరి నీళ్లు ఎత్తిపోశాం. ఇవాళ కూడా గోదావరిలో 2 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి. 300 పిల్లర్లు ఉన్న బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగితే ప్రాజెక్ట్ మొత్తం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని అంటూ మండిపడ్డారు. 'డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటికీ ఒక్క మాట ఎందుకు మాట్లాడటం లేదు. ఎన్నికల్లో ఓడిపోయామని రైతుల తరఫున కొట్లాడకుండా ఆగుతామా?. వారికి అండగా నిలబడేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలి. రైతు భరోసా, రూ.4 వేల పెన్షన్, రూ.2 లక్షల రుణమాఫీ వచ్చిన వాళ్లు కాంగ్రెస్ కు ఓటెయ్యండి. రాని వాళ్లు మాకు ఓటెయ్యండి. హామీలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్మల్ని తిరస్కరిస్తారన్న భయం కాంగ్రెస్ పార్టీలో మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా తాగునీటి కొరత ఉంది. మిషన్ భగీరథ నిర్వహణ కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. హామీలపై సర్కారును నిలదీద్దాం. 420 కాంగ్రెస్ హామీలను ప్రతి ఒక్కరికీ గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. 30 వేల ఉద్యోగాలు ఇచ్చా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి.. మీ ప్రభుత్వం వచ్చాక ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చిందో చెప్పాలి. ఈ రోజు రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. నేతన్నల కోసం టీఆర్ఎస్ పార్టీ దీక్షలు చేస్తోంది. ప్రభుత్వం నేతన్నలను ఆదుకునే వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు గూడూరు ప్రవీణ్ పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

2వ బ్యాచ్ పోలింగ్ అధికారులు.. సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం..

సహాయ రిటర్నింగ్ అధికారి వి.హనుమానాయక్

రామగిరి, ఏప్రిల్ 6, (జనంసాక్షి) : పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం మంథని శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ అన్నారు. శనివారం రామగిరి లోని జే.ఎన్.టి.యు.హెచ్, యూనివర్సిటి కళాశాల, మంథని యందు మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గల 2వ బ్యాచి పోలింగ్ మరియు సహాయ పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి వి. హనుమా నాయక్ మాట్లాడుతూ, మే13న జరిగే పోలింగ్‌ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో అనేక మార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా పోలింగ్ నిర్వహణ పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని, సి.ఆర్.సి తప్పినిసరిగ్గా చేయాలని, పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్లో తప్పనిసరిగా క్లోజ్ బటన్ నొక్కాలని తెలిపారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను సెక్టార్ అధికారులకు అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్ గుర్తింపు కార్డు పరిశీలించి, ఓటరు జాబితాలో ఉన్న అతని వివరాలు చూసుకుని, రిజిస్టర్ లో పేరు నమోదు చేయాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో తహశీల్దార్లు ఎం.డి. ఆరీఫోద్దిన్, ఎ. నాగరాజు, బి.రాంచందర్, మాస్టర్ ట్రైనర్లు, పోలింగ్ మరియు సహాయ పోలింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, ఎలక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో అరిగోసపడుతున్న రాష్ట్ర రైతాంగం..

- ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు.. - ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి..

గోదావరిఖని, ఏప్రిల్ 6, (జనంసాక్షి) : రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపెల్లి జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్ కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర రైతాంగం దిక్కుతోచని స్థితిలో అరిగోసపడుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి టిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అదిష్టనం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం ప్రధాన చౌరస్తాలోని కార్యాలయంలో ఏర్పాటుచేసిన రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. టిఆర్ఎస్ పాలనలో రైతు కంటి నిండా నిద్రపోయేవాడని..రాష్ట్రంలో ధాన్య రాసులు, జలసిరులు విలసిల్లాయని అన్నారు. పదేళ్ల కాలంలో రాష్ట్ర రైతాంగానికి ఎటువంటి కష్టాలు ఇబ్బందులు లేకుండా కెసిఆర్ సంక్షేమ పాలన కొనసాగించారని అన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా ఎండిన పంట పొలాలు, ఇంకిన బోరుబావులతో రాష్ట్ర రైతాంగం దిగ్గుతోచని స్థితిలో ఉందని కోరుకంటి చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు లేక, నాణ్యమైనా కరెంటు లేకపోవడంతో రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాలు ఉద్యమ బాటలో పాల్గొంటున్నారని అన్నారు. పచ్చి అబద్దాలతో మోసాలతో గద్దెక్కిన కాంగ్రెస్ ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎండిపోయిన పంట పొలాలను అంచనా వేసి రైతులకు రూ.25వేల నష్టపరిహారం అందజేయాలని, ప్రకటించిన రూ.500 బోనస్సు ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి రైతుల జీవితాల్లో వెలుగులు నింపితే.. కాంగ్రెస్ ప్రభుత్వం చీకటిమయం చేస్తుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతాంగానికి టిఆర్ఎస్ ఎల్లప్పుడు అండ గా ఉంటుందని, వారి సంక్షేమం కోసం ఉద్యమం చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని.. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిటి స్వామి, కౌశిక హరి, గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, కన్నూరి సతీష్ కుమార్, కుమ్మరి శ్రీనివాస్, ముధం శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత సరోజిని, జంగంపల్లి సరోజన, అయిత శివకుమార్, ఎన్వి. రమణ రెడ్డి, బాదే అంజలి, అంతర్గం జడ్పిటిసి ఆముల నారాయణ, మట్ట లక్ష్మి, నాయకులు మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, పిల్లి రమేష్, జేవిరాజు, మెతుకు దేవరాజ్, నారాయణ దాసు మారుతి, చల్లగురుగుల మొగిలి, కాల్వ శ్రీనివాస్, జక్కుల తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌జీ-1 ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో గని మేనేజర్‌కు లేఖ..

గోదావరిఖని, ఏప్రిల్ 6, (జనంసాక్షి) : ఓసిపి-5లో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఐఎన్టీయూసీ ఆర్‌జీ-1 ఆధ్వర్యంలో గని మేనేజర్‌కి మెమోరాండం ఇచ్చారు. అందులో ముఖ్యంగా ఎండ తీవ్రత దృష్ట్యా పని గంటల వేళలు మార్చాలని, రెస్ట్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని, మహిళలకు పనిప్రదేశాలలో సరైన వసతులు కల్పించాలని, క్వారీలో దుమ్ముధూళి లేవకుండా వాటర్ స్ప్రేయింగ్ చేయించాలని, నూతన డంపర్లు, డోజర్లు, శావల్సు ,గ్రేడర్స్, డ్రిల్స్ కొనుగోలు చేయాలని మరియు ఇతర సమస్యలపై సత్వరమే చర్యలకై కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి ఆర్‌జీ-1 వైస్ ప్రెసిడెంట్ కచ్చకాయల సదానందం, పోతరవేన సమ్మయ్య,నీరటి సాగర్, ఆర్.దేవేంద్రచారి, ఎల్.ఆంజనేయులు, సుధాకర్‌రెడ్డి, కందికట్ల సమ్మయ్య, టి.అంజయ్య , మంథని సంపత్, బద్రి శంకర్ ,ఎం కుమార్, తాళ్ల కుమార్, మధు ,నీలం వెంకన్న, జోగులనంబయ్య, పాల్,సిహెచ్.రమేష్, పి.అశోక్, కే.తిరుపతి, రమేష్,రాజేశం, మేడి నాగేష్, పెద్దెల్లి ప్రవీణ్, కే.రాజన్న , శివ, ఆనంద్, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావదినోత్సవ వేడుకలు..

గోదావరిఖని, ఏప్రిల్ 6, (జనంసాక్షి) : స్థానిక శివాజీనగర్ పోలింగ్ బూత్ సెంటర్‌లో బిజెపి నాయకులు సోమవారపు లావణ్య-అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం సందర్భంగా జెండాను వారిచేతులమీదుగా ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎలక్షన్‌లో భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో గెలవాలని, పార్టీ కార్యకర్తలతో వారు సమావేశం నిర్వహించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కోదాటి ప్రవీణ్,ఎయిర్టెల్ సునీల్, సతీష్, శ్రావణ్, రాజేందర్, శిరీష, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విరమణ ఉద్యోగిని సన్మానించిన సంఘం సభ్యులు

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 06 (జనంసాక్షి) : సింగరేణిలో మార్చి 31న ఉద్యోగ విరమణ పొందిన పసునూటీ సాంబశివరావుని కాలని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. శనివారం సింగరేణి కమ్యూనిటీ హాలులో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దేవనపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో సంఘ సభ్యులు కలిసి ఆయనను శాలువాలతో ఘనంగ సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘ సభ్యులు మాట్లాడుతూ సింగరేణిలో సుదీర్ఘ కాలంగా పని సంస్థ అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. విరమణ ఆనంతరం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో ఆనందమైన జీవితాన్ని గడుపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు జీ.రాజేష్, సాంబారి రాజేష్, కురుమ శ్రీనివాస్, దుబ్బ కుమార్, జల్లి శంకర్, బండారి రాయమల్లు, భీమనాథి విజయచంద్రశేఖర్ కనుకుట్ల మల్లేశ్వరి, కమిటీ సభ్యులు, కుల బాంధవులు పాల్గొన్నారు.

'కాషాయమే జెండా-దేశ శ్రేయస్సే ఎజెండా'..

ప్రతి కార్యకర్తకు బీజేపీ ఆవిర్భావ దినోత్సవశుభాకాంక్షలు..

గోదావరిఖని, ఏప్రిల్ 6, (జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో జెండా ఎగురవేశారు. బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ఒక మహోన్నతమైన ఆశయం కోసం పురుడు పోసుకున్న నాటి నుంచి ఇప్పటివరకు అధికారంలో ఉన్నా, లేకపోయినా నిరంతరం బీజేపీ అభివృద్ధికి, ఎదుగుదలకు కృషి చేస్తున్న కార్యకర్తలకు,నాయకులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో 1984లో కేవలం రెండు సీట్లతో మొదలైన ప్రస్థానం ఇప్పుడు పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చిన పార్టీ బీజేపీ అని, దేశంలో అనేక మార్పులను తీసుకొచ్చిన ఘనత బీజేపీ నరేంద్రమోడీ నాయకత్వానిదన్నారు. పటిష్టమైన సిద్ధాంతంతో పాటు భారతదేశ అభివృద్ధి కోసం పాటుపడుతూ బీద, బలహీన వర్గాలను కలుపుకుంటూ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అని బీజేపీ పని చేస్తూ వచ్చిందన్నారు. మారుమూల గ్రామాలలో కూడా బిజెపి విస్తరించిందని,అంత్యోదయం కార్యక్రమం ద్వారా ప్రతి పేదవాడికి మోడీ అభివృద్ధి ఫలాలు అందుతున్నాయన్నారు. 2024లో 400 సీట్ల పైచిలుకు గెలుస్తామని ప్రతి సర్వేలో తేలుతుందన్నారు. సీనియర్ కార్యకర్తలు కోమల పురుషోత్తం, మంతెన రాజయ్య, బూర్ల లక్ష్మీనారాయణ, గోపాల్ రావు, ముప్పిడి సుధాకర్‌ను బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, సీనియర్ నాయకులంతా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెరుగు హన్మంత్‌గౌడ్, బల్మూరి వనిత, గాండ్ల ధర్మపురి, సుల్వ లక్ష్మీనర్సయ్య, పెద్దపల్లి రవీందర్, కోమల మహేష్, క్యాతం వెంకటరమణ, మహావాది రామన్న, కొండపర్తి సంజీవ్, గోపాగోని నవీన్, మచ్చ విశ్వస్, తోట కుమారస్వామి, మిట్టపల్లి సతీష్, పైతరీ రాజు, మీసం హరీష్, బరుపటి నారాయణ, పద్మ, అపర్ణ, మహేందర్, ఆకాష్, రంజిత్, హర్ష,తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి 11వ గని తనిఖీ చేసిన డైరెక్టర్..

గోదావరిఖని, ఏప్రిల్ 6, (జనంసాక్షి) : సింగరేణి ఆర్‌జీ-1పరిధి లోని జీడీకే.11వ గని తనిఖీ చేయటానికి డైరెక్టర్ ఆపరేషన్స్-పా ఎన్.వి.కే.శ్రీనివాస్, ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాస్ జీడీకే 11వ భూగర్భ గనిని సందర్శించారు. గని ఏజెంట్ కార్యాలయంలో వివిధ సీమ్‌ల ప్యానెల్, గని ప్లాన్‌లను పరిశీలించారు. ఉత్పత్తి, ఉత్పాదకతను గనిలో తీసుకుంటున్న రక్షణ చర్యల గురించి వివరించటం జరిగింది. తదనంతరం గనిలోని 3వ సీమ్ కంటిన్యుస్ మైనర్ 2 సెక్షన్ తనకీ చేసి తగు సలహాలు,సూచలు చేశారు. ఈ కార్యక్రమంలో గుప్తా జీఎం సేఫ్టీ రామగుండం రీజియన్, గని ఏజెంట్ శ్రీనివాస్, బైద్య,గని ఇంచార్జి మేనేజర్ మల్లేశం, గ్రూప్ ఇంజనీర్ రాందాస్, గని హనుమండ్లు,పిట్ ఇంజనీర్ రాకేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అపోహలు వీడండి.. అవయవ నేత్ర దేహ దానాలు చేయండి

ఎస్ఎంఎస్ ప్లాంట్ పీఓ నూక రమేష్

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 06(జనంసాక్షి) : అపోహలు వీడండి అవయవ నేత్ర దేహ దానాలు చేయాలని ఎస్ఎంఎస్ ప్లాంటు ప్రాజెక్టు అధికారి నూక రమేష్ అన్నారు. అంధత్వ నివారణ వారోత్సవాల సందర్భంగా శనివారం ఆర్జీ-2 ఏరియా ఎంవీటీసీలో అందత్వ నివారణ, నేత్ర అవయవ దేహ దానాలపై సింగరేణిలో నూతనంగా చేరిన శిక్షణ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. కోట్ల రూపాయలు పెట్టిన దొరకని మానవ సంజీవినులైన నేత్ర, అవయవాలను మరణం తరువాత మట్టిలో కలవకుండ దానం చేసి మరణించి జీవించాలని తెలిపారు. అవయవ దానంకు ముందుకు వచ్చిన 30 సింగరేణి ఉద్యోగులకు డోనార్ కార్డ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వీటీసీ మేనేజర్ శ్రీరంగారెడ్డి నేత్ర, అవయవ దానానికి ముందుకు వచ్చిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటిఓ మురళీకృష్ణ, సూపర్వైజర్లు మహేష్, సతీష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ పెద్దిరాజు కళ్యాణ్ కి హాజరైన కేటీఆర్

ముస్తాబాద్ ఏప్రిల్ 6 (జనంసాక్షి): ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ముదిరాజుల దేవత అయిన పెద్దమ్మ పండుగ సందర్భం గా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణా నికి హాజరైన మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మండలం లో ప్రజ లందరూ సుఖశాంతులతో ఉండాలి పంటలు బాగా పండాలి వర్షాలు కురవాలి. పెద్దమ్మతల్లి ప్రజలందరిని చల్లగా చూడాలని ఆ దేవున్ని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనగామ శరత్ రావు. వైస్ చైర్మన్ అక్క రాజు శ్రీనివాస్. సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి. పోతుగల్ సింగిల్ విండో చైర్మన్ తన్నీరు బాపురావు. మాజీ సర్పంచి తన్నీరు గౌతమ్ రావు. పూర్ణచంద్రరావు. శ్రీనివాసరావు. దావతి పాండరి. వారి పెళ్లి శ్రీనివాస్. ముదిరాజ్ కుల బాంధవులు. గీత శంకర్. నాంపల్లి రమేష్. రేపాక బాలసు విద్యాధర్ మామిండ్ల నరేష్ యమ్మ ప్రసాద్. మామిండ్ల ఆంజనేయులు. పాల్గొన్నారు.

నీళ్లు ఇచ్చేదాక వదిలి పెట్టేది లేదు

- రైతుల బాధ ఆవేదన చూసి హృదయం బరువెక్కిందని ఆవేదన - రైతుదీక్ష లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రైతు దీక్ష

హుజూరాబాద్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) : హుజురాబాద్ నియోజకవర్గంలో రైతాంగం సాగు చేస్తున్న పంటలకు నీళ్లు ఇచ్చేదాక వదిలి పెట్టేది లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. శనివారం బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ పిలుపుమేరకు హుజరాబాద్ పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన ఒక్కరోజు రైతు దీక్షలో భాగంగా ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు 118 నియోజకవర్గాలతో పాటు ఈ నియోజకవర్గంలో కూడా రైతాంగం సాగు చేస్తున్న పంటలకు ప్రభుత్వం వెంటనే సాగునీరు అందించాలనే డిమాండ్ తో దీక్ష చేపట్టామన్నారు. ఈ దీక్ష రాజకీయాల కోసం చేయడం లేదని, రైతుల బాధ ఆవేదన చూసి హృదయం బరువెక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసమే రైతుల పక్షాన నిలబడుతున్నామని, నియోజకవర్గంలోని రైతులందరూ నీళ్ల కోసం పడే గోస చాలా దయనీయంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని కమలాపూర్, ఇల్లంతకుంట, జమ్మికుంట మండలాలలోని చాలా గ్రామాల్లో రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఎకరం కూడా ఎందుకు ఎండ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ దుస్థితి ఎందుకు ఎదురయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి రైతులకు సరిపడా నీళ్లు ఎందుకు అందించడం లేదో చెప్పాలని అని ఆయన డిమాండ్ చేశారు. రైతు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎంత బాగా ఉంటుందో కెసిఆర్ రాష్ట్రం తో పాటు దేశం మొత్తానికి చూపించారన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి పదవి నుండి దిగిపోగానే రైతులకు నీళ్లు, రైతుబంధు నిలిచి పోయాయని, విద్యుత్ కోతలు మొదలయ్యాయని అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన చేయడం చేతకాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. రైతుల కోసం కేసీఆర్ కష్టపడుతూ పొలాల వంటి తిరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం సరదాగా ఐపీఎల్ మ్యాచ్ వీక్షించడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి రైతు కాదని ఒక బ్లాక్ మెయిలర్, బ్రోకర్, చీటర్ అని మండిపడ్డారు. హుజురాబాద్ రైతుల కోసం ఎంత దూరమైనా వెళ్తానని అవసరమైతే వేల మంది రైతులతో గేట్ల వద్దకు వెళ్లి గేట్లు ఎత్తి రైతులకు సాగునీరు ఇస్తానని ఉద్వేగంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల్లో కనీసం ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో నెరవేరలేదని రేపటి నుంచి గ్రామాల్లో వాళ్ళు ఎలా తిరుగుతారో చూస్తా నన్నారు. రైతులకు నీళ్లు ఇచ్చేదాకా వదిలేదే లేదని, నీళ్లు ఇవ్వకుండా ఊర్లలో తిరిగితే నిలదీస్తామని హెచ్చరించారు. నీళ్లు ఇవ్వడం చేతగాక కాలేశ్వరం ప్రాజెక్టు మీద పడి ఏడ్చిన కాంగ్రెస్ నాయకులు.. కెసిఆర్ బయటకి రాగానే కాలేశ్వరం నుంచి నీళ్లు విడుదల చేశారని ఆయన ప్రశ్నించారు. రైతుల పక్షాన దండం పెట్టి అడుగుతున్నానని ఇంకో తడి కి అవసరమైన నీరు వెంటనే అందించాలని అన్నారు. కెసిఆర్ మీద, బిఆర్ఎస్ నాయకుల మీద కోపం ఉంటే తీర్చుకోండి తప్ప రైతుల పొట్ట కొట్టొద్దని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఇప్పుడు పండే పంట మీద కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ కలిపి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ బండ శ్రీనివాస్, టూరిజం డెవలప్మెంట్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, జమ్మికుంట చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపీపీ లు, జడ్పీటీసీలు, సర్పంచులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల చెర్మెన్లు, రైతు బంధు సమితి సభ్యులు, నియోజకవర్గంలోని రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పాక్ క్రికెటర్లకు సైనిక శిక్షణ

టీ20 వరల్డ్ కప్ లక్ష్యంగా పాకిస్థాన్ క్రికెటర్లు కఠోరంగా శ్రమిస్తున్నారు. ఆ దేశ క్రికెట్ బోర్డు ఆదేశాల మేరకు సైనిక శిక్షణతో ఒళ్లు హూనం చేసుకుంటున్నారు. అచ్చం సైనికుల మాదిరిగానే సాహసాలు చేస్తున్నారు. బండరాళ్లు మోయడం, స్నైపర్ షూటింగ్ సాధన చేయడం, నేల మీద పాకడం వంటి కఠినమైన పనులతో బిజీగా గడుపుతున్నారు.

పాక్ ఆటగాళ్లు మిలిటరీ ట్రైనింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఆ వీడియో చూసినవాళ్లంతా ఇంత కఠిన శిక్షణ అవసరమా? అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నిరుడు ఆసియా కప్, వన్డే వరల్డ్ కప్‌లలో పాకిస్థాన్ జట్టు ఘోరంగా విఫలమైంది. ఆ రెండు మెగా టోర్నీల్లో బాబర్ సేన కనీసం సెమీస్ కూడా చేరలేదు. దానికి తోడూ పాక్ ఆటగాళ్లు తరచూ గాయాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో పీసీబీ కొత్త చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఆటగాళ్ల ఫిట్‌నెస్ కోసం కీలక నిర్ణయం తీసుకున్నాడు. త్వరలో జరిగే సిరీస్‌లు, టీ20 వరల్డ్ కప్ సన్నాహకాల్లో భాగంగా సైనిక శిక్షణ తీసుకోవాలని ఆదేశించాడు. దాంతో, పాక్ జట్టు మిలిటరీ ట్రైనింగ్ తీసుకుంటున్నారు. అంతేకాదు వన్డే, టీ20ల్లో పాక్ జట్టుకు పూర్వ వైభవం తేవాలనే ఉద్దేశంతో పీసీబీ బాబర్‌కు మళ్లీ పగ్గాలు అప్పగించిన విషయం తెలిసిందే.

సోమనాథ్ ఆలయంలో హార్దిక్ పాండ్యా పూజలు

ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్-2024లో ముంబై ఇండియన్స్ జట్టు వరుస పరాజయాల పాలవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆడిన మూడు మ్యాచ్‌లు ఓడిపోయి పాయింట్ల పట్టికలో చివరిస్థానంలో నిలిచింది. గత సీజన్లలో మంచి ఆటతీరుతో ఆకట్టుకున్న ముంబై ఇండియన్స్ ఈ సారి ఘోరంగా విఫలమవుతుండటంతో అభిమానులు సైతం నిరాశ చెందుతున్నారు. ఇక ముంబై జట్టు తదుపరి మ్యాచ్ ఏప్రిల్ 7న వాంఖడే వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు జట్టుకు లాంగ్ బ్రేక్ దొరికింది. దీంతో జట్టు సభ్యులంతా కాస్త చిల్ అవుతున్నారు. ఒత్తిడికి గురవ్వకుండా తమ ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

ఇందులో భాగంగానే ముంబై జట్టు మొత్తం గుజరాత్ టూర్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా అక్కడ ప్రసిద్ధ సోమనాథ్ ఆలయాన్ని సందర్శించాడు. సంప్రదాయ దుస్తుల్లో అతడు మహాశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన సోమనాథ్ దేవాలయానికి దేశం నలుమూలల నుంచి రోజూ వేల సంఖ్యలో భక్తులు మహాదేవుడి సందర్శనార్థం వస్తుంటారు. హార్దిక్ పాండ్యా సారథ్యంలో ముంబై ఇండియన్స్ ఈ ఐపీఎల్ సీజన్‌లో తడబాటుకు లోనవుతున్న విషయం తెలిసిందే. గుజరాత్ టీం కెప్టెన్‌గా అద్భుత విజయాలు అందుకున్న

పాండ్యా ముంబై ఇండియన్స్ విషయంలో మాత్రం ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాడు. ఇప్పటివరకూ ఆడిన అన్ని మ్యాచుల్లో ఓడిన ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికి పరిమితమైంది. జట్టు విజయం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఆ నలుగురికి గట్టి పోటీ అతడే!

ఐపీఎల్ 17వ సీజన్‌లో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడుతున్న కుర్రాళ్లు టీ20 వరల్డ్ కప్ జట్టులో స్థానంపై కన్నేశారు. వీళ్లలో ప్రతి మ్యాచ్‌లో సిక్సర్ల మోత మోగిస్తున్న శివం దూబే అందరికంటే ముందువరుసలో ఉన్నాడు. పదిహేడో సీజన్‌లో విధ్వంసక ఇన్నింగ్స్‌లతో చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ విన్నర్‌గా అవతరించిన దూబేపై మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసలు కురిపించాడు. పొట్టి ప్రపంచకప్ జట్టులో దూబే ఉండడం ఖాయమని సెహ్వాగ్ వెల్లడించాడు. దూబే తన సంచలన బ్యాటింగ్‌తో స్టార్ ఆటగాళ్లు రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, కేఎల్ రాహుల్‌లకు గట్టి పోటీగా మారాడని వీరూ అన్నాడు. 'ఐపీఎల్ 17వ సీజన్‌లో శివం దూబే అద్భుతంగా ఆడుతున్నాడు. పొట్టి ప్రపంచ కప్‌లో దూబేకు బెర్తు ఖాయం. గత రెండు సీజన్లుగా సీఎస్కే తరఫున నిలకడగా రాణిస్తున్న ఈ లెఫ్ట్‌హ్యాండర్ సీనియర్లపై ఒత్తిడి పెంచుతున్నాడు. దూబే జోరుతో పంత్, సూర్యకుమార్, రాహుల్, శ్రేయస్‌ల అవకాశాలు దెబ్బతింటున్నాయి అని సెహ్వాగ్ తెలిపాడు.

160.86 స్ట్రయిక్ రేటుతో

క్రీజులోకి రావడమే ఆలస్యం బంతిపై పగబట్టినట్టు బౌండ్రీలు బాదే దూబే 4 మ్యాచుల్లోనే 160.86 స్ట్రయిక్ రేటుతో 148 పరుగులు సాధించాడు. అతడి జోరు చూస్తుంటే ఈ ఏడాది ఆరెంజ్ క్యాప్ అందుకునేలా ఉన్నాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ జూన్‌లో స్క్వాడ్‌ను ప్రకటించనుంది. ఈ ఏడాది జూన్‌లో టీ20 వరల్డ్ కప్ జరుగనుంది. అమెరికా, వెస్టిండీస్‌లు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ జూన్ 1న మొదల్వనుంది. ఈ మెగా టోర్నీలో జూన్ 9వ తేదీన చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్‌లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు న్యూయార్క్ స్టేడియం వేదిక కానుంది.

ఐపీఎల్ మ్యాచ్‌లకు నీళ్లెక్కడివి ?

కేఎస్‌సీఏ నుంచి నివేదిక కోరిన ఎన్జీటీ

బెంగళూరు : కర్నాటక రాజధాని బెంగళూరులో జనం ఒకవైపు తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడుతుండగా నగరంలోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఐపీఎల్ మ్యాచ్‌ల నిర్వహణపై బిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న వేళ నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ (ఎన్జీటీ) స్పందించింది. ఒక్కో మ్యాచ్‌కు వేలా ది లీటర్ల నీరు అవసరమవుతున్న నేపథ్యంలో అంత నీటిని ఎక్కడ్నుంచి తీసుకొస్తున్నారని కర్నాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌తో పాటు బెంగళూరు వాటర్ సైప్లై అండ్ సీవరేజ్ బోర్డు, కర్నాటక స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులను ప్రశ్నించింది. చిన్నస్వామిలో మ్యాచ్‌ల నిర్వహణకు ఎంత నీటిని వాడుతున్నారు..? వాటిని ఎక్కడ్నుంచి తీసుకొస్తున్నారు..? వంటి వివరాలను తమకు మే 2 లోగా నివేదిక అందజేయాలని ఆదేశించింది.

రాజస్థాన్ 'పింక్ ప్రామిస్'

ఒక్కో సిక్సర్‌కు ఆరు ఇండ్లలో సౌర వెలుగులు

ఐపీఎల్ 17వ సీజన్ ఉత్కంఠ పోరాటాలతో రంజుగా సాగుతోంది. ఈ మెగా టోర్నీలో హ్యాట్రిక్ విజయాలు కొట్టిన రాజస్థాన్ రాయల్స్ మరో మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. శనివారం సొంతగడ్డపై సంజూ శాంసన్ సేన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ సందర్భంగా రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్ఆర్, ఆర్సీబీ మ్యాచ్‌లో బ్యాటర్లు కొట్టే ప్రతి సిక్సర్‌కు ఆరు ఇండ్లలో సౌర వెలుగులు నింపనుంది. అవును.. పింక్ ప్రామిస్‌లో భాగంగా ఒక్కో సిక్సర్‌కు ఆరు చొప్పున సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయనుంది. సాంబార్ జిల్లాతో పాటు రాజస్థాన్‌లోని పేద ఇండ్లలో సోలార్ వెలుగులు నింపేందుకు ఫ్రాంచైజీ ఇప్పటికే ఏర్పాట్లు చేసింది. ఈ మ్యాచ్‌ను మహిళలు ఉచితంగా చూసేందుకు పింక్ పాస్‌లను అందజేశారు. దాంతో, పవర్ హిట్టర్లతో నిండిన బెంగళూరు, రాజస్థాన్ జట్లు ఎన్ని సిక్సర్లు కొడుతాయోనని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

పరాగ్ మెరుపులతో..

పదిహేడో సీజన్‌లో రాజస్థాన్ జట్టు వరుస విజయాలతో దూసుకెళ్తోంది. టాపార్డర్ విఫలమైనా రియాన్ పరాగ్ మెరుపులతో మూడింటా మూడు విజయాలతో సంజూ సేన పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది. మరోవైపు ఆర్సీబీ నాలుగు మ్యాచుల్లో ఒకే ఒక విజయంతో సరిపెట్టుకుంది. దాంతో, ఎలాగైనా రాజస్థాన్‌పై గెలిచి ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలనే కసితో డూప్లెసిస్ సేన వ్యూహాలు పన్ననుంది. అయితే.. సొంతగడ్డపై తిరుగులేని రాజస్థాన్‌కు ఆర్సీబీ బౌలర్లు ఎలా చెక్ పెడతారు? అనేది మరికొన్ని గంట్లల్లో తెలిసిపోనుంది.

పాకిస్థాన్ క్రికెటర్లకు యాక్సిడెంట్

తృటిలో తప్పిన ప్రాణాపాయం

స్వదేశంలో వెస్టిండీస్ సిరీస్‌కు సిద్ధమవుతున్న పాకిస్థాన్ జట్టుకు పెద్ద షాక్. కెప్టెన్‌తో పాటు మరొకరు కారు యాక్సిడెంట్‌కు గురయ్యారు. ఈ సంఘటనలో మహిళా జట్టు కెప్టెన్ బిస్మాహ్ మహ్‌రూఫ్, స్టార్ స్పిన్నర్ గులాం ఫాతిమాలకు చిన్నపాటి గాయాలయ్యారు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. కారు యాక్సిడెంట్ తర్వాత బిస్మాహ్, ఫాతిమాలకు ప్రథమ చికిత్స చేశారు. ప్రస్తుతం వీళ్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. బిస్మాహ్, గులాంల గురించి పీసీబీ అప్‌డేట్ ఇచ్చింది. ఈ ఇద్దరూ ఏప్రిల్ 5 సాయంత్రం కారు యాక్సిడెంట్‌లో గాయపడ్డారు. బిస్మాహ్, ఫాతిమాలు వెస్టిండీస్ పర్యటనకు ఎంపికయ్యారు. ఏప్రిల్ 18 నుంచి సిరీస్ ప్రారంభం కానుంది అని పీసీబీ వెల్లడించింది.

పాక్‌గడ్డపై వెస్టిండీస్ మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. ఈ మ్యాచ్‌లకు పాకిస్థాన్‌కు ఎంతో కీలకం. ఈ ఏడాది బంగ్లాదేశ్ వేదికగా జరిగే టీ20 వరల్డ్ కప్ సన్నాహకాలుగా ఈసిరీస్ పాకిస్థాన్‌కు ఉపయోగపడనుంది. ఇలాంటి సమయంలో ఇద్దరు స్టార్ క్రికెటర్లు గాయపడడం పాక్ జట్టును కలవరపెడుతోంది. సిరీస్ ఆరంభాని కల్లా బిస్మాహ్, ఫాతిమాలు కోలుకుంటారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

చంద్రబాబు అంటే అబద్ధాలు.. మోసాలు.. కుట్రలు

- 14 ఏళ్ల కాలంలో ఒక్క మంచి పనయినా చేశారా
- మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే రకం బాబు
- పేదల పక్షాన మంచి చేస్తున్న నాకు..చెడుకు మధ్య పోటీ
- హామీలు నెరవేర్చిన జగన్‌నే ఆశీర్వదించండి
- నెల్లూరు జిల్లాలో మేమంతా సిద్ధం సభలో జగన్ పిలుపు

నెల్లూరు, ఏప్రిల్ 6 (జనంసాక్షి) : అబద్ధాలు, మోసం, కుట్రలన్నీ కలిపితే చంద్రబాబు అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మండిపడ్డారు. ఇది మంచికి, మోసానికి మధ్య జరుగుతున్న యుద్ధమని, మీరంతా సిద్ధామా అని సిఎం జగన్ అన్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 9వ రోజు శనివారం సాయంత్రం నెల్లూరు జిల్లా కావలి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు, ప్రజలకు మధ్య యుద్ధం అని, పెత్తందార్ల పక్షాన చంద్రబాబు ఉంటే, పేదల పక్షాన మీ బిడ్డ జగన్ ఉన్నాడని తెలిపారు. సినిమా విలన్ క్యారెక్టర్లు అన్నీ కలిపితే చంద్రబాబు అని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. మోసం, అబద్ధాలు, వెన్నుపోటు, కుట్రలు కలిపితే చంద్రబాబు అని అన్నారు. కావలిలో జన ప్రభంజనం కనిపిస్తోందని చెప్పారు. మోసగాళ్ల కూటమికి వ్యతిరేకంగా ఈ జిల్లా సిద్ధమంటోందని అన్నారు. విపక్షాల కుట్రలు, కుతంత్రాలు చేధించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు మోసం చేసే చంద్రబాబు, ప్రజలకు మధ్య యుద్ధమని జగన్ అన్నారు. ఈ యుద్ధంలో తాను ఎప్పుడూ ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. మోసగాళ్లంతా చంద్రబాబు పక్షమేనని పేర్కొన్నారు. సినిమా విలన్ క్యారెక్టర్లు అన్నీ కలిపితే చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. మోసం, అబద్ధాలు, వెన్నుపోటు, కుట్రలు కలిపితే చంద్రబాబు అని విమర్శించారు. విశ్వసనీయత, ధర్మాన్ని గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పేదలకు చంద్రబాబు చేసిన ఒక్క మంచి పనిచెప్పాలని జగన్ సవాలు విసిరారు. చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తొస్తుందా? అని నాలుగు నెలలుగా ప్రశ్నిస్తున్నానని జగన్ తెలిపారు. వీటికి చంద్రబాబు సమాధానం చెప్పడం లేదని చెప్పారు.

అందరి ప్రయోజనాలు రక్షించు కునేందుకు, మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా?. ఈ యుద్ధంలో నేను ఎప్పుడూ పేదల పక్షమే. మోసగాళ్లంతా కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. మంచి చేసిన మనకు మద్దతిచ్చేందుకు మీరంతా సిద్ధమా?. మరో 5 వారాల్లోనే ఎన్నికలు జరగబోతున్నాయి. పేదల భవిష్యత్‌ను నిర్ణయించేది ఈ ఎన్నికలే. మీ బిడ్డ హయాంలో ప్రతి ఇంటికి మంచి జరిగింది. జరిగిన మంచి కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా?' అంటూ ప్రజలను ఉద్దేశించి అన్నారు. 14 ఏళ్లు సిఎంగా చేశానని చెప్పుకుంటున్న చంద్రబాబు పేరు చెప్తే ఒక పథకం కూడా గుర్తుకురాదు. బాబు పేరు చెప్తే పేదలకు చేసిన మంచి ఒక్కటి లేదు. మ్యానిఫెస్టో కాపీలు చూపించే దమ్ము, ధైర్యం చంద్ర బాబుకు ఉందా అని ప్రశ్నించారు. 30 ఏళ్ల క్రితమే సీఎంగా చేసిన చంద్రబాబు.. నా గతాన్ని చూసి ఓటేయండి అని అడగలేరు. మ్యానిఫెస్టోలోని 10 శాతం హామీలైనా అమలు చేశానని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అంటూ సీఎం జగన్ ప్రశ్నించారు. ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం కూడా చంద్రబాబుకు లేదు. చంద్రబాబు అభివృద్ధి చేసి ఉంటే పొత్తు ఎందుకు?. ఎన్నికలొస్తే ప్రజలను మభ్యపెడుతూ ముందుకొస్తాడు. బెంజ్ కారు, బంగారం ఇస్తానంటూ మభ్య పెడతాడు. పేదవాడికి మంచిచేసా నని ఏరోజైనా చంద్రబాబు చెప్పగలిగాడా?. నా ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్ప లేదు అంటూ దెప్పిపొడుపులు పొడిచారు. రూ.2 లక్షల 70వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. ఒక్కసారి ఆశీర్వదించినందుకే 58 నెలల పాటు సంక్షేమం అందించా. 99 శాతం హామీలు నెరవేర్చి మళ్లీ ఆశీస్సులు కోరుతున్నా. మీ జగన్ ఇంటింటికి పౌరసేవలు డోర్ డెలివరీ చేయిస్తున్నాడు. చంద్రబాబును నమ్మడమంటే పులినోట్లో తలపెట్టడమే' అని సీఎం జగన్ ధ్వజమెత్తారు. 2014లో ఇదే కూటమి ఇంటింటికీ పంపించిన పాంప్లెట్ గుర్తుందా?. ముఖ్యమైన హామీలు అంటూ మోసపు మాటలు గుర్తున్నాయా?. రైతులకు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానన్నాడు చేశాడా?. ఆడబిడ్డ పుడితే రూ.25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు చేశాడా?. ప్రతి నగరంలో హైటెక్ సిటీ అన్నాడు.. నిర్మించాడా?. ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించాం. 99 శాతం హామీలు నెరవేర్చి మళ్లీ మీ ముందుకు వచ్చా. మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు మీరే తోడుగా నిలబడండి. మరో ఐదేళ్ల పాటు మంచి కొనసాగాలంటే మీరు తోడుగా ఉండాలి. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేస్తేనే ఇంటింటి అభివృద్ధి జరుగుతుంది. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలు చెప్పండి. మళ్లీ మోసం చేసేందుకు బాబు కొత్త మేనిఫెస్టోతో వస్తున్నాడు. సూపర్ సిక్స్, సెవెన్ అంటున్నాడు.. నమ్మొద్దని సీఎం జగన్ చెప్పారు.

హత్యకేసు నిందితుడికి టిక్కెట్ ఎలా ఇస్తారు

- బిజెపి దగా చేస్తున్నా ఎందుకు పట్టుకుని వేలాడుతున్నారు
- ముస్లింలను మోసం చేసిన జగన్, చంద్రబాబు
- కడప ప్రచారంలో పిసిసి చీఫ్ షర్మిల

కడప, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :

వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి సీఎం జగన్ టికెట్ ఎలా ఇస్తారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. కడపలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చిన ఆమె పెద్దదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడారు. వివేకా కేసులో అవినాశ్‌ను సీబీఐ నిందితుడిగా తేల్చిందన్నారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని కోరారు. హత్య రాజకీయాలను ప్రోత్సహిం చే వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. సీబీఐ నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి మళ్లీ ఎలా టిక్కెట్ ఇచ్చారని ప్రశ్నించారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తు న్నారని నిలదీశారు. సీబీఐ విచారణ ఎందుకు వద్దన్నా రో చెప్పాలని డిమాండ్ చేశారు. నేరం చేయకపోతే విచారణకు ఎందుకు అడ్డుపడుతున్నారని ఆక్షేపించారు. హత్యా రాజకీయాలు ప్రోత్సహించే వారికి బుద్ధి చెప్పాలని కోరారు. కడప ప్రజలకు అందుబాటులో ఉంటా.. వైఎస్సార్ లాగా సేవ చేస్తా అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన జగన్.. ఒక్కటైనా నెరవేర్చారా?. ముస్లింల పక్షాన నిలబడేది కాంగ్రెస్ మాత్రమే. స్థానిక ఎంపీ అవినాష్ రెడ్డి ఒక్క రోజు కూడా కడప స్టీల్ ఎలా ంట్‌పై మాట్లాడలేదు. కడప ప్రజలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటా. వైఎస్సార్‌లా సేవ చేస్తానని షర్మిల అన్నారు.జగన్మోహన్ రెడ్డి బీజేపీకి బానిస షర్మిల అన్నారు. గోద్రాలో దాడులు జరిగితే జగన్ నోరు విప్పలేదని మండిపడ్డారు. బీజేపీ అంటేనే గిట్టని వైఎస్సార్ కు బీజేపీకి బానిస అయిన జగన్ వారసుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు చేసిన జగన్ వారిని దారుణంగా మోసం చేశారని ఆక్షేపించారు. ఇమామ్ లకు రూ.15 వేలు వేతనం, ముస్లిం బ్యాంక్, చనిపోతే రూ.5 లక్షల బీమా వంటి ఎన్నో హామీలు ఇచ్చిన జగన్ అధికారం లోకి రాగానే వాటిని విస్మరించారని ఆరోపించారు. చంద్రబాబు, జగన్ ఇద్దరు ముస్లింల పక్షాన లేరన్న షర్మిల.. కాంగ్రెస్ మాత్రమే ముస్లింలకు భరోసా ఇస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్రానికి ఏం చేసిందని వీళ్లు బానిసలు అయ్యారు. విభజన హామీలు ఒక్కటీ బీజేపీ నెరవేర్చలేదు, హోదాపై బీజేపీ మోసం చేసింది. వైఎస్సార్ బతికి ఉంటే కడప స్టీల్ ఎప్పుడో పూర్తి అయ్యేది. కడప స్టీల్ ను శంకుస్థాపన ప్రాజెక్ట్ గా మార్చారు. మూడు సార్లు శంకుస్థాపన చేసి ఎంపీలు నిద్రపోతున్నారు. ప్రస్తుత ఎంపీ అవినాష్ రెడ్డి ఒక్క రోజు కూడా కడప స్టీల్ గురించి మాట్లాడలేదు. కడప - బెంగళూర్ రైల్వే లైన్ వైఎస్సార్ ఆశయం. కానీ ఆ లైన్ ను జగన్ వద్దన్నారు.

తెలంగాణలో వ్యవసాయం సంక్షోభం

- జగనాసురుడిని అంతమొందించడమే లక్ష్యం
- ఇసుకాసురుడిని సంహరించేందుకు కలసి రావాలి
- రావణుడి అంతం కోసమే కలసికట్టుగా పోరాడుతున్నాం
- రాష్ట్ర అభివృద్ధి కోసమే బిజెపితో పొత్తులు
- పల్నాడు జగనళం సభలో చందరబాబు వెల్లడి

పల్నాడు, ఏప్రిల్ 6 (జనంసాక్షి) : రాష్ట్రంలో రావణాసురుడిని అంతం చేసేందుకే బీజేపీతో కలిసి ముందుకెళ్తు న్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీని సీఎం జగన్ భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే అరాచకం.. దోచుకోవడం.. దాచుకోవడమేనని మండిపడ్డారు. 'ప్రజాగళం' యాత్రలో భాగంగా శనివారం గుంటూరు జిల్లాలోని పెదకూరపాడులో భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు నాయుడు కు తెలుగు తమ్ముళ్లు బ్రహ్మరథం పట్టారు. ఈ సభలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు కూడా పాల్గొన్నారు. జగన్ అనాలోచిత చర్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ వస్తుంది కాబట్టే.. ఆ పార్టీతో కలిశానని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసింది తమ కోసం కాదని రాష్ట్రం క్షేమం కోసమని చెప్పారు. రావణాసురుడిని చంపేందుకు వానర సైన్యమంతా కలిసిందని ఆక్షేపించారు. రాముడు దేవుడు అయినప్పటికీ వానరులతో కలిసి పోరాడారని చెప్పారు. వైసీపీ దోపిడీ దొంగలు కృష్ణా నది మీదనే రోడ్డు వేశారని విరుచుకుపడ్డారు. ఇసుకాసురుడిని అంతం చేసి పేదలకు ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తామని తెలిపారు. ఆనాడు తాను చేసిన కృషితో ఇవాళ హైదరాబాద్ నంబర్‌వన్‌గా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరమన్న సదుద్దేశంతో భాజపాతో పొత్తు పెట్టుకున్నామని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఈ ఐదేళ్ల లో రాష్ట్రంలో అనేక అరాచకాలు జరిగాయి. ముస్లింలపై అనేక దాడులు జరిగాయి. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత

ప్రయాణసౌకర్యం కల్పిస్తాం. ప్రతీ ఇంటికీ నల్లా ద్వారా మంచినీరు సరఫరా చేస్తాం. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 తీసుకుంటున్నారు. పింఛన్ల పంపిణీలో జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు. ఇంతమంది సచివాలయ ఉద్యోగులు పింఛన్లు ఇవ్వలేరా?ఎన్డీయే గెలిస్తే.. రూ.4వేల పింఛన్ ఇస్తాం అని చంద్రబాబు అన్నారు. తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ కలిసి కొత్త నాటకం ఆడుతున్నాయి. కుమారుడికి ఏపీ, కుమార్తెకు తెలంగాణ రాసిచ్చానని ఒక తల్లి చెప్పారు. ఆ తల్లి తన ఇద్దరు పిల్లలకే న్యాయం చేయలేదు. రాష్ట్రానికి ఏం చేస్తారు. పిల్ల కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు చీల్చాలని తల్లి కాంగ్రెస్ నాటకం ఆడుతోంది. ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఇంట్లో తేల్చుకోవాలి. ఎన్డీయేకు పడే ఓట్లు చీల్చాలని వాళ్లు నాటకం ఆడుతున్నారని చంద్రబాబు అన్నారు. ఇది గమనించాలని అన్నారు.

హైదరాబాద్ బిజెపి అభ్యర్థి మాధవీలతకు భద్రత

వై ప్లస్ సెక్యూరి కల్పిస్తూ హోంశాఖ ఉత్తర్వులు

న్యూఢిల్లీ,ఏప్రిల్6: బీజేపీ తరపున పోటీచేస్తున్న హైదరాబాద్ అభ్యర్థి మాధవీలతకు భద్రత పెంచారు. హైదరాబాద్ అనేది ఎంత సెన్సిటీవ్ నియోజకవర్గమో అందరికీ తెలిసిన విషయమే. అందుకే అక్కడి నుంచి పోటీ చేస్తున్న కొంపెల్ల మాధవీలతకు హై సెక్యూరిటీ కల్పిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. ఆమెకు వై ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తూ.. కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ లోఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై మాధవీలత పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వైఓ ప్లస్ సెక్యూరిటీలో భాగంగా మాధవీలతకు 11 మంది పోలీసు సిబ్బంది సెక్యూరిటీగా ఉంటారు. ఆరుగురు పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లు ఆమెకు ఎల్లప్పుడూ భద్రతగా ఉంటారు. మరో ఐదుగురు సాయుధులైన గార్డులు మాధవీలత ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉండనున్నారు. పొలిటికల్ లీడర్స్, వ్యాపారవేత్తల భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సెక్యూరిటీ కల్పిస్తోన్న సంగతి తెలిసిందే.

ఆపన్నహస్తం కాదు.. భస్మాసుర హస్తం..

- హామీలు చేయకుండా మళ్లీ కొత్త హామీలతో మోసం
- కేసీఆర్ పాలనలో 11 వేల మంది చనిపోతే ఎందుకు స్పందించలేదు?
- నా ఫోన్‌నూ గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగిన బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 06 (జనం సాక్షి) : కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసాలకు కేరాఫ్ అడ్రస్ అని ఆ పార్టీది ఆపన్న హస్తం కాదని, భస్మాసుర హస్తమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పాంచ్ న్యాయ్ పేరుతో మళ్లీ కొత్త హామీలతో ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందన్నారు. తెలంగాణను 10 ఏళ్లపాటు పాలించిన కేసీఆర్ రాష్ట్రంలో రైతుల దుస్థితికి ప్రధాన కారణమన్నారు. 30 లక్షల ఎకరాల్లో పంట నష్టపోతే ఏనాడూ సాయమందించని కేసీఆర్ సిగ్గు లేకుండా రైతులపట్ల ప్రేమను ఒలకబోస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ మోసపూరిత పార్టీలేనని, రైతులు, నేతన్నల దుస్థితికి రెండు పార్టీలే కారణమని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని నేతన్నల దుస్థితికి నిరసనగా వారిని ఆదుకోవాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 10న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సిరిసిల్లో దీక్ష చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం రోజు మధ్యాహ్నం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. 2 సీట్లతో ఏం సాధిస్తారని వెక్కిరించిన పార్టీలే బీజేపీ దెబ్బకు కాలగర్భంలో కలిశాయని కాంగ్రెస్ సింగిల్ డిజిట్ దిశగా పతనమవుతోందన్నారు.కేసీఆర్ నష్టపోయిన అసలైన రైతులను ఎందుకు పరామర్శించలేదు? అని ప్రశ్నించారు. గతంలో వడగండ్ల వానలతో రామడుగు మండలం లక్ష్మీపూర్ వచ్చి ఎకరాకు రూ.10 వేలు విడుదల చేస్తానని హామీ ఇచ్చి ఎందుకు మాట తప్పినవ్ అని ప్రశ్నించారు. తెలంగాణలో రైతుల చావులకు, నష్టాలకు ముమ్మాటికీ కేసీఆరే కారణమన్నారు. తన ఫోన్ ను కూడా ట్యాపింగ్ చేశారు. అందుకే ఆనాడు నేను ఈ విషయాన్ని పదేపదే చెప్పానని, ఫోన్‌లో మాట్లాడుకునే అంతర్గత విషయాలను ట్యాప్ చేశారని, పార్టీ కోర్ కమిటీలో చర్చించిన విషయాలను కూడా ట్యాప్ చేశారని తెలిపారు. అట్లాంటోళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రాచ మర్యాదలు చేస్తోందన్నారు. మళ్లీ పాంచ్ న్యాయ్ పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసి మరోసారి ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమైందని ఇయాళ జనజాతర సభ నిర్వహిస్తున్న కాంగ్రెస్ కు ప్రధాని అభ్యర్థిని ప్రకటించే దమ్ముందా? ఐఎన్డీఐఏ కూటమి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని నితీష్ కుమార్, మమత బెనర్జీ వంటి వారంతా కూటమిని వీడుతున్నరు. కాంగ్రెస్ పార్టీ నేతలకు నిజంగా సిగ్గు శరముంటే తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లో ఇచ్చిన మేనిఫెస్టోలోని ఎన్ని హామీలను అమలు చేశారో చెప్పే దమ్ముందా? తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయలేకపోయారో సమాధానం చెప్పాలి? వాటిని అమలు చేయలేకపోయినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.

ఫోన్ ట్యాపింగ్‌లో ఇరికించే కుట్ర

- త్వరలో బిఆర్ఎస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీగా మారనుందని వ్యాఖ్యలు
- సంచలన వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి, ఏప్రిల్ 06 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ఫోన్ టాపింగ్ లో తనను కక్షపూరితంగా ఇరికించి జైలుకు పంపేందుకు కుట్ర చేస్తుందని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు, శనివారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ చౌరస్తాలో టిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు దీక్ష కార్యక్ర మంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఈ ప్రాంత రైతుల సాగునీటి కోసం మహారాష్ట్రలో బాబ్లీ ప్రాజెక్టుపై పోరాటం చేసి పోలీసు దెబ్బలు సైతం రుచి చూశానని, జైలుకు కూడా వెళ్లానని గుర్తు చేశారు, ఫోన్ ట్రైపింగ్ లో తనకు సంబంధం లేదని, తనను పక్షపూరితంగా ఇరికించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని ఉన్నారు, ప్రభుత్వం నాపై ఎన్ని కుట్రలు చేసిన న్యాయపరంగా ఎదుర్కొనేం దుకు సిద్ధంగా ఉన్నానన్నారు, బిహారీస్ పార్టీని టిఆర్ఎస్ పార్టీగా మార్చేందుకు పార్టీ అధిష్టానం ప్రయత్నం చేస్తుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు చేతినిండా పని కంటినిండా నిద్ర, ఉండేలా కెసిఆర్ పాలన చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు పంట సాగు చేసుకునే పరిస్థితి లేక రోడ్లెక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్నికల ముందు కెసిఆర్ చెప్పినట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల ఆత్మహత్యలు ఎరువుల బాధలు తప్పవని గుర్తు చేశాడన్నారు, స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ పదవుల కోసం పార్టీలు మారుతు న్నాడని విమర్శించారు.

రైతు సమస్యలపై బీఆర్ఎస్ సమరభేరీ

- అన్నదాతలకు మద్దతుగా పోరుబాట
- కెసిఆర్ పిలుపుతో జిల్లాల్లో దీక్షలు
- సిరిసిల్లలో కెటిఆర్, సంగారెడ్డిలో హరీష్ దీక్ష

హైదరాబాద్, ఏప్రిల్6 (జనంసాక్షి) : రైతుల కోసం బీఆర్ఎస్ పోరుబాటపట్టింది. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీన వైఖరిపై సమరభేరి మోగించింది. అన్నదాతలకు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు దీక్షలు చేపట్టారు. సాగునీరు అందక, కరెంటు లేక లక్షలాది ఎకరాల్లో పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పంట ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని, వరి, మక్కలకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని, రైతులకు వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలన్నారు. ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లాలో జరిగిన దీక్షలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన రైతు దీక్షలో ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. నర్సంపేట పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన దీక్షలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎంపీ మాలోతు కవిత, వర్ధన్నపేట దీక్షలో మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన దీక్షలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన దీక్షకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, రైతులు, బీఆర్ఎస్ నేతలు హాజరయ్యారు. నల్లగొండ, నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యేలు కృష్ణారెడ్డి, చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. జనగామ ఆర్టీసీ జరిగిన దీక్షలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువన్నారు. సాగునీరు అందక వేల ఎకరాల్లో పంట ఎండిపోయి రైతులు అరిగోస పడుతున్నారని చెప్పారు. హామీ ప్రకారం వరికి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, అది ఇప్పటివరకు అమలు నోచుకోలేదని విమర్శించారు. నారాయణపేట మున్సిపల్ పార్క్ వద్ద జరిగిన దీక్షలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చా లన్నారు. జనగామ జిల్లా పాలకుర్తిలో జరిగిన దీక్షలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దీక్షలో పాల్గొన్నారు.

ఖమ్మంలో తేలని అభ్యర్థి

- కాంగ్రెస్ సీటు కోం నేతల్లో పోటీ
- లెఫ్ట్ పార్టీలకు సీటు ఇచ్చే అవకాశం సున్నా



ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 6 (జనంసాక్షి) : ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది తేలలేదు. అలాగే లెఫ్ట్ పార్టీలకు కూడా పొత్తులో ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధంగా లేదు. దీంతో ఇక్కడ పోటీ రసకందాయంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లా ఈ ఎన్నికల్లో పొత్తులు ఉంటాయా? ఉండవా అన్న చర్చ సాగుతోంది. పొత్తులు ఉంటాయిన అనుకుంటున్నా సిపిఎం మాత్రం ఒంటిరి పోరు చేస్తోంది. తెలంగాణలో వామపక్షాల పరిస్థితి ముందుగొయ్యి.. వెనక్కొస్తే నుయ్యి అన్నట్లు తయారైంది. వామపక్షాలకు ఒంటిరిగా పోటీ చేస్తే సీట్లు దక్కవని తేలిపోయింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల వేళ ఏం చేయాలో తెలియక గందరగోళానికి గురవుతున్నాయి వామపక్షాలు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నా.. వామపక్షాల్లో క్లారిటీ కరువైంది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటాయా? లేక విడిగా పోటీ చేస్తాయా అనే దానిపై ఇంతవరకూ స్పష్టత రాలేదు. అయితే ఖమ్మం జిల్లాలో వామపక్ష పార్టీలకు కొంతమేర బలముంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ.. కాంగ్రెస్ పొత్తుపెట్టుకొనన్నాయి. కొత్తగూడెం నుంచి కూనం నేని సాంబశివరావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో.. సీపీఐ కాంగ్రెస్‌తో సంబంధాలు కొనసాగిస్తూనే ఉంది. అటు సీపీఎం మాత్రం ఒంటరిగా పోటీ చేసి డిపాజిట్లు గల్లంతైంది. అప్పటినుంచి తటస్థంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులో పోటీ చేయాలని భావిస్తుంది. ఇప్పటికే ఆపార్టీ నేత సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. అటు ఇండియా కూటమి.. ఇటు రాష్ట్రంలో పొత్తులో భాగం కావడంతో సీపీఐ మాత్రం 5 ఎంపీ సీట్లు ప్రతిపాదన పెట్టింది. సీపీఐ అభ్యర్థనకు కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. ఇప్పటికే 17 లోక్‌సభ స్థానాల్లో 14 స్థానాలకు అభ్యర్థుల ను ప్రకటిం చింది. ఖమ్మం అభ్యర్థి ఎంపికలో తీవ్ర పోటీ ఉండటంతో పక్కనపెట్టింది. అదే ఖమ్మం సీటుపై వామపక్షాలు గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. కాంగ్రెస్ ప్రతిపాదనలు పెట్టి రోజులు గుడుస్తున్నా.. కాంగ్రెస్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. కలిసొచ్చే పార్టీలతో ముందుకెళ్తామని చెబుతున్నప్పటికీ.. వామ పక్షాలకు సీట్లు ఇచ్చే ఆలోచన మాత్రం చేయడం లేదు. గతంలో ఖమ్మం నుంచి సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎంపీగా ఎన్నికయ్యారు. ఆతర్వాత పొత్తులో వివిధ పార్టీలకు మద్దతు తెలుపుతూ వస్తున్నారు. గతంతో పోలిస్తే ఉనికిని కోల్పోతున్నారు. అందుకే ఇతర పార్టీలు వామ పక్షాలకు సీట్లు ఇచ్చే విషయంలో ఆలోచిస్తున్నాయి. అయితే అటు సీపీఐ, ఇటు సీపీఎంకు చెందిన ఇద్దరు కార్యదర్శులు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావడం.. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత, కార్యాచరణపై స్తబ్దుగా ఉండడం కేడర్‌ని అయోమయానికి గురిచేస్తుంది.

సింగరేణీయులకు, కుటుంబ సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

సింగరేణి కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులకు, కుటుంబ సభ్యులకు సింగరేణి సీఎండీ ఎన్.బలరాం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 700 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి 698.6 లక్షల టన్నుల బొగ్గు రవాణాను, 420.32 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించామని తెలిపారు. మన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం కూడా ఈ ఆర్థిక సంవత్సరంలో 8308 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసి రాష్ట్ర అవసరాలకు అందించామని తెలిపారు. బొగ్గు, థర్మల్ విద్యుత్ అమ్మకాల ద్వారా మనం మార్చి 31 నాటికి సుమారుగా 37,500 వేల కోట్ల రూపాయల టర్నోవర్ సాధించామని తెలిపారు. మూడు నెలల కాలంలో కార్మిక సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను చేపట్టామన్నారు.. కార్మికుల తాగునీటి అవసరాలు తీరుస్తూ స్వచ్ఛమైన మంచినీటిని అందించడం కోసం రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ల పనులను శ్రీరాంపూర్, గోదావరిఖని ఏరియాలలో ప్రారంభించామని తెలిపారు. గోదావరిఖనిలోని ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చడం కోసం నిర్ణయించామని తెలిపారు. కారుణ్య ఉద్యోగ నియామక ప్రక్రియలో కొందరు స్వార్థపరులు తలదూర్చి కార్మికులను అన్ఫిట్ చేయిస్తామంటూ డబ్బులు దండుకున్న విషయం దృష్టికి రాగా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం కోసం ఏసీబీని, నేర దర్యాప్తు సంస్థల సహకారంతో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇటీవల రామగుండం మూడు ఏరియాలోని ఆర్జి ఓసి-1 గనిలో ప్రొడక్షన్ డే నిర్వహించి యంత్రాలను పూర్తిస్థాయిలో 20 గంటలు వినియోగించడంతో రికార్డు స్థాయిలో ఉత్పత్తిని సాధించారని, ఇది అందరికీ ఒక స్ఫూర్తిగా నిలవాలని కోరారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం సమర్థంగా పనిచేస్తూ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడమే కాకుండా మన కంపెనీకి ఏడాదికి సుమారు రూ.500 కోట్ల వరకు లాభాలు సాధించిపె డుతోందన్నారు. ఈ కొత్త తెలుగు సంవత్సరం మీకు మరిన్ని ఆనందాలను, ఐశ్వర్యాలను, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

సింగరేణి కబడ్డీ జట్టుకు చైర్మన్ ఎండీ శుభాకాంక్షలు

కోలిండియా స్థాయిలో జరుగుతున్న ఇంటర్ కంపెనీ క్రీడా పోటీలు సింగరేణి జట్టు ఫైనల్స్ కు చేరుకోవడంపై సంస్థ చైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ వీడియో కాల్ ద్వారా సింగరేణి జట్టుకు తన అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి జట్టులోని క్రీడాకారులు అందరికీ పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో, క్రీడా స్ఫూర్తితో ఆడుతూ సింగరేణి పేరును నిలపాలని ఆయన కోరారు. సంస్థ చైర్మన్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడి అభినందించడంపైసింగరేణి క్రీడాకారుల ఆనందంతో పొంగిపోయారు.

బీఆర్ఎస్‌తో విసిగిన ప్రజలు

- అందుకే కాంగ్రెస్‌ను ఎన్నుకున్నారు
- మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) : బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల అహంకార పాలనకు చరమగీతం పాడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్న తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రదర్శించారని తెలిపారు. తుక్కుగూడ కాంగ్రెస్ జన జాతర సభలో మంత్రి సురేఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వందరోజుల పాలనలోనే ఐదు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల తర్వాత మిగతా గ్యారంటీలను అమలు చేసి సంక్షేమ రాజ్యాన్ని స్థాపిస్తుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను కళ్ళారా చూస్తున్న బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వరుస కడుతుంటే బిఆర్ఎస్ ఖాళీ అవుతున్నదన్న భయం, అసహనంతో కేసీఆర్, కెటిఆర్ నోటికిచ్చినట్లు మాట్లాడుతున్నారని మంత్రి సురేఖ విమర్శించారు. మీడియాలో వస్తున్న ఫోన్ ట్యాపింగ్ వార్తలను ప్రస్తావిస్తే కెటిఆర్ భుజాలు తడుముకుంటూ లీగల్ నోటీసులు పంపాడని అన్నారు. నిన్నటి ప్రెస్ మీట్‌లో కుక్కల కొడుకులు అని తిట్టిన కేసీఆర్... మహిళలను తిట్టినట్లే కదా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ అలా తిట్టినందుకు ఆయనకు నోటీసులు ఇవ్వద్దా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అవినీతి, అక్రమాలు, నియంతృత్వ పోకడలతో అధికారాన్ని పోగొట్టుకుంటే, తాము ప్రజల విశ్వాసంతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. చవటలు, దద్దమ్మలు అయిన బిఆర్ఎస్ నాయకులు నోళ్ళు దగ్గర పెట్టుకోవాలని మంత్రి సురేఖ హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల్లో కూడా మీకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడి కాంగ్రెస్ పార్టీకి ఘన విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు.

అటవీ శాఖ అధికారులు ఏనుగును అడవుల్లోకి మళ్లించారు!

నాలుగు రోజులుగా కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రజలను భయాందోళనలకు గురిచేసి, ఇద్దరి మరణానికి కారణమైన ఏనుగును తిరిగి మహారాష్ట్ర అడవుల్లోకి మళ్ళించడంలో తెలంగాణ అటవీ శాఖ చేపట్టిన చర్యలు ఫలించాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. అటవీ శాఖ అధికారులు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, అనుక్షణం అప్రమత్తతో వ్యవహరిస్తూ, జాడను కనిపెట్టుకుంటూ సురక్షితంగా ఏనుగును మళ్ళించడంలో సమన్వయంతో వ్యవహరించారని మంత్రి తెలిపారు. ఏనుగు మహారాష్ట్ర అడవుల్లో నుంచి తెలంగాణలోకి ప్రవేశించడం ఇదే మొదటిసారి కావున భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరిగితే అనుసరించాల్సిన కార్యాచరణ విషయంలో కచ్చితమైన ప్రణాళికలతో సిద్ధంగా వుండాలని మంత్రి అటవీ అధికారులను ఆదేశించారు.

పార్టీ మోసం చేసింది.. నేను మోసం చేయలే..

- మహబూబాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్

కొత్తగూడ, ఏప్రిల్ 6 (జనంసాక్షి) : పార్టీ తనను మోసం చేసిందని, తాను పార్టీని మోసం చేయలేదని మహబూబాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గిరిజనులకు కేటాయించిన పార్లమెంట్ పరిధిలోని 50 మండలాల్లో విస్తరంగా తిరిగి బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఏనాడూ తాను ద్రోహం చేయలేదని, పార్టీ తనకు ద్రోహం చేసిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరికీ సమస్యలు అనేవి లేకుండా చేస్తామని అన్నారు. పార్లమెంట్లో ఎన్నోసార్లు కోయ లంబాడ జాతుల గురించి వారి రిజర్వేషన్, అభివృద్ధికి మాట్లాడిన ఏకైక వ్యక్తిని అని అన్నారు.రామప్ప కు గుర్తింపు రావడానికి ఎంతో కృషి చేశానని అన్నారు. గిరిజన యూనివర్సిటీ కోసం కష్టపడ్డాను అని అన్నారు. గిరిజన యూనివర్సిటీ అంటే ఒక గిరిజనులకే కాదని ఇతర కులం వారికీ అవకాశం ఉంటుందని తెలిపారు. సమ్మక్క సారక్క జాతర పైన పూర్తి అవగాహన ఉందని జాతీయ పండుగ గుర్తింపు తీసుకొస్తామని అన్నారు. అవగాహన లేని వ్యక్తులను గెలిపించి పార్లమెంట్లోకి పంపితే పార్లమెంట్లో కూడా మాట్లాడడం చేతకాదని అన్నారు. మహబూబాబాద్ లో పాస్ పోర్ట్ ఆఫీస్ రావడానికి తానే కారణమన్నారు. గిరిజన ప్రాంతంలో సోలార్ లైట్ రావడానికి ఎంతో కృషి చేశానని అన్నారు. ప్రాంతీయ పార్టీ నుండి గతంలో గెలిచి కేంద్రం అధికార పార్టీ నుండి నిధులు రాబట్టి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే చెత్తకుండీలో వేసినట్టేనని,అదే కాంగ్రెస్ కు ఓటేస్తే వృధాగానే పోతుందని అన్నారు.మరో మారు మోడీ సర్కారే వస్తుందని అన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105